



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## గిన్నిస్ రికార్డుల్లో మెగా పీటీఎం

- ఈ రికార్డు ఉపాధ్యాయులకే అంకితం
- గిన్నిస్ రికార్డ్ సాధనలో భాగమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- విద్యా, ఐటీ శాఖల మంత్రి లోకేష్

8

# రైట్ ఛాయిస్ సేఫ్ ప్లేస్

- ఏపీకి పెట్టుబడులతో రండి.. పేదలకూ సాయం చేయండి
- ఏపీ- సింగపూర్ స్టార్టప్ ఫెస్టివల్ నిర్వహిస్తాం
- విశాఖలో పెట్టుబడుల సదస్సుకు ఇదే మా ఆహ్వానం
- ఏపీ- సింగపూర్ బిజినెస్ ఫోరమ్ రోడ్ షోలో సీఎం చంద్రబాబు
- పారిశ్రామికవేత్తలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

2




## ఎంఓయు కుదిరాక పూర్తి బాధ్యత మాదే

- ప్రాజెక్టును మా సొంతంగా భావించి అనుమతుల మంజూరు, సౌకర్యాల కల్పన
- ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ రోడ్ షోలో మంత్రి లోకేష్

7

# ఇన్వెస్టర్ల ఫ్రెండ్.. ఏపీ



- గ్రీన్ ఎనర్జీ, డేటాసెంటర్ల ఏర్పాటుకు సహకరించండి
- గత ప్రభుత్వ పొరబాట్లను సరిచేసేందుకే సింగపూర్ వచ్చా
- సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్‌కు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి
- విశాఖ పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ మంత్రికి ఆహ్వానం
- హౌసింగ్, సబ్ సీ కేబుల్ సెక్టార్‌లో సహకారానికి సింగపూర్ ఓకే

3

## క్రీడలతో పర్యాటక, వాణిజ్య రంగాల వృద్ధి

3

- అత్యుత్తమ క్రీడాకారుల్ని తయారు చేసేలా ఏపీలో స్పోర్ట్స్ పాలసీ
- సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించిన సీఎం చంద్రబాబు

## టువాస్‌ను స్టడీ చేసిన సీఎం

- సింగపూర్‌లో ప్రతిష్టాత్మక పోర్టు సందర్శన
- ఏపీ పోర్టుల అభివృద్ధికి సింగపూర్ మోడల్
- పోర్టు ఆధారిత పరిశ్రమలపైనా దృష్టి
- పోర్టుల నిర్వహణకు ఏఐని అనుసంధానించిన సింగపూర్
- రెండు గంటలపాటు టువాస్‌ను సందర్శించిన సీఎం టీం

5

# ఆధునిక ఆలోచనే 'అమరావతి'!

- ఉత్తమ విధానాలతో ఏపీ భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తున్నాం
- సింగపూర్ -ఆంధ్రప్రదేశ్ మధ్య సహకారం కొనసాగాలి
- ప్రభుత్వాల మధ్య అంతరం తగ్గించడమే పర్యటన ఉద్దేశం
- రెండో రోజు సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు
- 2 గంటల పాటు కాలినడకన బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు పరిశీలన
- పర్యావరణహితంగా నివాస సముదాయ నిర్మాణంపై ప్రశంసలు

4



## ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫిన్‌టెక్‌పై ప్రత్యేక దృష్టి

- సింగపూర్‌లో 3వ రోజూ సీఎం చంద్రబాబు కీలక సమావేశాలు
- క్యారియర్, విల్మర్, టీవీఎస్, మురాటా ప్రతినిధులతో చర్చలు
- సింగపూర్ అధ్యక్షుడు, మాజీ ప్రధానితో భేటీ కానున్న చంద్రబాబు
- యూట్యూబ్ అకాడమీతో ఒప్పందం చేసుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం

9

## భవిష్యత్ నైపుణ్యాల్లో మెరికలుగా..

- ఏపీ యువతను సిద్ధం చేస్తున్నాం
- శ్రామికశక్తి పరివర్తన సవాళ్లు ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కావు
- వేగవంతమైన ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం సింగపూర్‌తో కలసి పనిచేస్తాం
- బలమైన విద్యా పర్యావరణ వ్యవస్థకు సహకరించాలి
- సింగపూర్ విద్యావేత్తల రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్



7

## తప్పుడురాతలపై చట్టప్రకారం చర్యలు

- కాలేజీలు ఖాళీ అంటూ సాక్షిలో అసత్య కథనాలు
- వాస్తవానికి కళాశాలల్లో పెరిగిన అడ్మిషన్లు: మంత్రి లోకేష్ స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి అవినీతి విష పుత్రిక, రోత పత్రిక సాక్షిలో కాలేజీలు ఖాళీ అంటూ అబద్ధాలను వండి ఓ తప్పుడు కథనాన్ని ప్రచురించారని విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ తప్పుబట్టారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యలో గత ఏడాది కాలంగా తాము తెచ్చిన సంస్కరణల కారణంగా 2025-26లో దాదాపు 18శాతం అడ్మిషన్లు పెరిగాయని తెలిపారు. UDISE డేటా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఈనెల 31వరకు అడ్మిషన్లు కొనసాగుతాయి. ప్రకాశం జిల్లా కనిగిరి వంటి మారుమూల కళాశాలల్లో అడ్మిషన్లు రెట్టింపు కావడం ప్రభుత్వ విద్యావ్యవస్థపై ప్రజల్లో పెరిగిన నమ్మకానికి నిదర్శనం. విద్యార్థులు, అధ్యాపకుల్లో మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే తప్పుడు రాతలపై ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటుందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.




# రైట్ ఛాయిస్ సేఫ్ ప్లేస్

అమరావతి (చైతన్యరథం): పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ఎంపికని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మీ పెట్టుబడులు అత్యంత భద్రంగా ఉంటాయని కూడా పారిశ్రామికవేత్తలకు భరోసానిచ్చారు. ఈ ఏడాది నవంబర్‌లో విశాఖలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సుకు సన్నాహకంగా ఏపీ- సింగపూర్ బిజినెస్ ఫోరమ్ తరపున రోడ్ షో కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యా రు. సమావేశానికి సింగపూర్ కంపెనీల ప్రతినిధులతో పాటు ఏపీనుంచీ పెద్దఎత్తున ప్రతినిధులు హాజరయ్యా రు. రోడ్ షోలో ఏపీలో అమలు చేస్తోన్న పారిశ్రామిక అనుకూల పాలసీలు, ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అవకాశాలతోపాటు ఏపీ అభివృద్ధి కోసం రూపొందించిన 2047 స్వర్ణాంధ్ర ప్రణాళికలపై ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహించనున్న పెట్టుబడుల సదస్సుకు రావాల్సిందిగా సింగపూర్ కంపెనీలను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ. "అమరావతి రాజధాని మాస్టర్ ప్లాన్ కోసం 2014లో సింగపూర్ దేశానికి వచ్చాను. ఉచితంగా మాస్టర్ ప్లాన్ రూపొం దించి ఇచ్చారు.

గత ఐదేళ్లకాలంలో జరిగిన పరిణా మాలతో సింగపూర్ ప్రభుత్వంతో ఏపీ సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుత పర్యటన ద్వారా వాటి పునరుద్దరణకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నాను. సింగపూర్ అవినీతిరహిత దేశం. అందుకే నాకు సింగపూర్ అంటే అభిమానం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ సమీపంలో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించారు. సింగపూర్ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలి. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్టణంలో పెట్టుబడుల సదస్సు ఉంది. సింగపూర్‌నుంచి డెలిగేషన్ ఆ పెట్టుబడుల సదస్సుకు రావాలి. విశాఖ సదస్సులో పెట్టుబడులపై ఎంఓయూలు కుదుర్చుకుందాం. అతి పెద్ద సుదీర్ఘ తీరప్రాంతం ఏపీ సొంతం. భారతదేశం అతివేగంగా అభివృద్ధి చెందుతుంది. గతంలో పీ-3 అమలు చేశాం. ఇప్పుడు పీ-4 ప్రారంభించాం. పేద-ధనిక మధ్య అంతరాలు తగ్గించడమే పీ-4 మిషన్ ఉద్దేశ్యం. పేదలకు చేయూత ఇవ్వడమనేది ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలి. పెట్టుబడులే కాదు.. పేదలకూ సాయం చేయాలని ఇదే వేదికగా కోరుతున్నాను" అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

### ఏపీలో ఆకాశమే హద్దుగా అవకాశాలు

"సింగపూర్ స్ఫూర్తితో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. 2047కు స్వర్ణాంధ్ర సాధించాలనే లక్ష్యంతో ప్రజల సామాజిక, ఆర్థిక పురోగతిపై పని చేస్తున్నాం. ఉద్యోగాల కల్పనలో సింగపూర్ ప్రభుత్వానిది అత్యుత్తమ మోడల్. సమీప భవిష్యత్తులో సంప్రదాయ విద్యుత్ వినియోగం నుంచి గ్రీన్ ఎనర్జీ వినియోగానికి మారుతాం. ఇన్వెస్టర్ ఫ్రెండ్లీగా ఉండటంతోపాటు పెట్టుబడులకు భద్రత ఉంటుంది. అమరావతి, విశాఖ, తిరుపతి లాజిస్టిక్ కారిడార్లు ఏర్పాటు అవుతున్నాయి. పెట్టుబడిదారులకు అవసరమైన నైపుణ్యమున్న వర్క్ ఫోర్స్ అందుబాటులో ఉంచేలా చూస్తున్నాం. పరిశోధనలకు, ఫ్యూచర్ టెక్నాలజీ కోసం అమరావతి క్వాంటం వ్యాలీని ఏర్పాటు



- ఏపీకి పెట్టుబడులతో రండి.. పేదలకూ సాయం చేయండి
- ఏపీ- సింగపూర్ స్టార్టప్ ఫెస్టివల్ నిర్వహిస్తాం
- విశాఖలో పెట్టుబడుల సదస్సుకు ఇదే మా ఆహ్వానం
- ఏపీ- సింగపూర్ బిజినెస్ ఫోరమ్ రోడ్ షోలో సీఎం చంద్రబాబు
- పారిశ్రామికవేత్తలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

చేస్తున్నాం. జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌లో భాగంగా ఏపీనుంచే మూడోవంతు గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. పారిశ్రామికాభివృద్ధి కోసం 24 థీమాటిక్ పాలసీలు రూపొందించాం. తక్కువ వ్యయంతో రవాణా, సర్క్యులర్ ఎకానమీని అమలు చేయడం ద్వారా సుస్థిర భవిష్యత్తు దిశగా అడుగులు వేస్తున్నాం. ఎలక్ట్రానిక్ మొబిలిటీ, వేస్ట్ రీసైకిలింగ్, ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కులు, ఏరోస్పేస్, డిఫెన్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎంఎస్ఎంఈ, మారిటైమ్, మైనర్ మినరల్, స్పోర్ట్స్, టెక్స్‌టైల్ పాలసీలు రూపొందించాం. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చాం. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ కంపోనెంట్స్, డేటా సెంటర్, ఇన్నోవేషన్, స్టార్టప్ పాలసీలను అత్యుత్తమంగా తీర్చిదిద్దాం. ఆరు ఆపరేషనల్ పోర్టులు ప్రస్తుతం ఏపీలో అందుబాటులో ఉన్నాయి. త్వరలోనే మరో 4 పోర్టులు కూడా త్వరలో అందుబాటులోకి వస్తాయి. దేశంలోని మారిటైమ్ కార్గోలో 30శాతం ఏపీనుంచే జరుగుతోంది. మారిటైమ్ కార్గో రంగంలో ఏపీకి ఎంతమేర అవకాశాలు ఉన్నాయో మీరే ఊహించుకోవచ్చు. ఏపీకి అనుబంధంగా ఉన్న రాష్ట్రాలనుంచి పెద్దఎత్తున పోర్టు కార్గో హ్యాండ్లింగ్‌కు అవకాశం ఉంది. ఏపీలో 7 ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు ఉన్నాయి. అలాగే మరో 9 ప్రాంతాల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల నిర్మాణం కూడా చేయాలని భావిస్తున్నాం. ఇన్నోవేషన్ సహా విమానాల మరమ్మత్తులు, నిర్వహణ, ఓవర్ హాలింగ్ రంగాల్లోనూ పెట్టుబడులను ఆకర్షించేలా విధానాలు రూపొందించాం. ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్, రైల్ కార్గోలాంటి సదుపాయాలు కూడా ఏపీలో ఉన్నాయి. తక్కువ వ్యయంతో రవాణా అన్నదే మా లక్ష్యం. తద్వారా ఎగుమతులు, దిగుమతులకు పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయి" అని చంద్రబాబు వివరించారు.

### పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా కారిడార్లు, క్లస్టర్లు, పార్కులు

"ఏపీలో ఉన్న మూడు పారిశ్రామిక కారిడార్ల ద్వారా విస్తృతంగా పారిశ్రామిక అవకాశాలు పెరుగుతాయి. విశాఖ-చెన్నై, బెంగుళూరు-హైదరాబాద్, బెంగుళూరు-చెన్నై పారిశ్రామిక కారిడార్లలో పెట్రో కెమికల్, ఫుడ్ ప్రాసెసింగ్, రెన్యువబుల్ ఎనర్జీ లాంటి పరిశ్రమలకు అవకాశం ఉంది. ఇవి ఏపీకి సానుకూలమైన అంశాలు. ఎలక్ట్రానిక్స్ క్లస్టర్లుగా కొప్పర్తి, శ్రీసిటీలాంటి క్లస్టర్లు ఉన్నాయి. విశాఖలో ప్రభుత్వరంగ స్టీల్ ప్లాంట్ ఉంది. దానికి సమీపంలోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. అదానీ గ్రూప్ కూడా విశాఖలో ఓ డేటాసెంటర్ ఏర్పాటు చేయబోతోంది. గూగుల్ కూడా ఇక్కడే డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. బ్రౌన్ ఫీల్డ్ సిటీగా సైబరాబాద్‌ను నిర్మించిన అనుభవంతో గ్రీన్ ఫీల్డ్ సిటీగా అమరావతిని ఇప్పుడు నిర్మించబోతున్నాం. 33 వేల ఎకరాలు భూసమీకరణ ద్వారా తీసుకుని రాజధానిని నిర్మించటం చరిత్రలో ఎక్కడా లేదు. నగరాలు, ప్రాంతాలు అభివృద్ధి చేసినప్పుడు సంపద సృష్టి జరగాలన్నదే నా లక్ష్యం. హైదరాబాద్-అమరావతి-బెంగుళూరు- చెన్నై నగరాల్లో ఐదుకోట్ల మందిని కలిపేలా త్వరలో బుల్లెట్ ట్రైన్ రానుంది. బెంగుళూరుకు సమీపంలో ఓర్వకల్లును, చెన్నైకి సమీపంలో శ్రీసిటీని అభివృద్ధి చేస్తున్నాం. పరిశ్రమలు వస్తే సంపద వస్తుంది. అభివృద్ధి సాకారం అవుతుంది. సంక్షేమం చేపట్టేందుకు అవకాశం కలుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజెంటేషన్‌లో వివరించారు.

### స్టార్టప్ ఎకో సిస్టం కోసం ప్రత్యేక హబ్‌లు

"రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నాం. తిరుపతి, అనంతపురం, విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖ నగరాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేసి అభివృద్ధి సాధించేలా వివిధ పారిశ్రామికవేత్తలకు అప్పగించాం. రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రతీ కుటుంబం నుంచి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను తయారు చేయాలన్న లక్ష్యంతో వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానం తీసుకువచ్చాం. పర్యాటకంలో పెద్దఎత్తున పెట్టుబడులకు, ఉపాధి కల్పనకు అవకాశం ఉంది. పర్యాటక ప్రాంతాలు, ఆధ్యాత్మిక ప్రాంతాలు, నేషనల్ పార్కులు, బౌద్ధ ఆరామాలు ఇలా వేర్వేరు ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. పెద్దఎత్తున హోటల్ రూములను సిద్ధం చేయటంతోపాటు హోంస్టేకు కూడా అవకాశాలు కల్పిస్తున్నాం. పర్యాటక రంగానికి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. పెట్టుబడుల ద్వారా 8.5 లక్షల ఉద్యోగాలను త్వరలోనే సాధించబోతున్నాం. అమరావతిని అత్యాధునిక నగరంగా తీర్చిదిద్దబోతున్నాం. నగర నిర్మాణంలో భూగర్భంలోనే కేబుళ్లు, డ్రెయినేజీ, విద్యుత్ వ్యవస్థ ఉండేలా తీర్చిదిద్దుతున్నాం. డిస్ట్రిక్ట్ కూలింగ్ వ్యవస్థను కూడా తీసుకురాబోతున్నాం. ఈ స్ఫూర్తిని కూడా సింగపూర్ నుంచే తీసుకున్నాం. సింగపూర్ దేశంలోని హౌసింగ్ ప్రాజెక్టు తరహాలో ఏపీలోనూ వివిధ ప్రాంతాలను తీర్చిదిద్దేందుకు అవకాశాలు ఉన్నాయి. కృష్ణా, గోదావరిలాంటి జీవనదులు, విస్తృతమైన జలవనరులు ఉన్నాయి" అని ముఖ్యమంత్రి వివరించారు.

### ఏపీలో పెట్టుబడులు భద్రం - టెక్నాలజీ అనుసంధానం

"కూటమి ప్రభుత్వం టెక్నాలజీకి పెద్ద పీట వేస్తోంది. ప్రస్తుతం డీప్ టెక్నాలజీ, టెక్ బేస్డ్ విద్యా వ్యవస్థపై ఏపీ ప్రభుత్వం పని చేస్తోంది. అమరావతిలో క్వాంటం వ్యాలీని నిర్మిస్తున్నాం. వివిధ విభాగాల సమాచారాన్ని డేటా లేక్ ద్వారా అనుసంధానిస్తాం. ఏఐ ద్వారా ఈ సమాచారాన్ని విశ్లేషించి పౌరసేవల్ని వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ద్వారా భవిష్యత్తులో క్లీన్ ఎనర్జీని సాధించాలన్నదే మా లక్ష్యం. భారత్ లక్ష్యంలో 160 మెగావాట్లను ఉత్పత్తి చేసే దిశగా ఏపీ ప్రయత్నాలు చేస్తోంది. ఈ రంగంలో సింగపూర్ కంపెనీలకు విస్తృతమైన అవకాశాలున్నాయి. అమరావతి నిర్మాణంతోపాటు ఏరోస్పేస్, డిఫెన్సు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, డీప్ టెక్, ఎలక్ట్రానిక్స్, సెమికండక్టర్ల రంగంలో అపారమైన పెట్టుబడి అవకాశాలున్నాయి. అలాగే లాజిస్టిక్స్, ఫార్మా, బయోటెక్నాలజీ, పర్యాటకరంగంలో విస్తృత అవకాశాలను వినియోగించుకోవాలని కోరుతున్నాను. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు రండి. గ్లోబల్లీ కాంపిటీటివ్, ఇన్నోవేషన్ డ్రివెన్ సొసైటీలో భాగం కావాలని సింగపూర్ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నాను. సింగపూర్ ప్రభుత్వంతో పాటు వివిధ కంపెనీల ప్రతినిధుల్ని కలిశాను. మీ పెట్టుబడులకు బెస్ట్ అండ్ సేఫ్ ప్లేస్‌గా ఆంధ్రప్రదేశ్ ఉంటుంది. భారత తూర్పుతీరానికి ఏపీ పెట్టుబడుల గేట్ వేగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి వివరించారు.

### ఆంధ్రా- సింగపూర్ స్టార్టప్ ఫెస్టివల్

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం తర్వాత జరిగిన ముఖాముఖిలో కొన్ని కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. సింగపూర్-ఏపీ స్టార్టప్ ఫెస్టివల్ నిర్వహిస్తే.. యువ పారిశ్రామికవేత్తలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందనే ప్రతిపాదన వచ్చింది. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.

స్టార్టప్ కంపెనీలకు తాము ఎప్పుడూ అనుకూలంగానే ఉంటామని స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలనుంచి వచ్చిన ప్రతిపాదన మేరకు సింగపూర్-ఏపీ స్టార్టప్ ఫెస్టివల్ నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం స్పష్టం చేశారు. ఈ రోడ్ షోలో మంత్రులు లోకేష్, నారాయణ, టీజీ భరత్, ఏపీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

- గ్రీన్ ఎనర్జీ, డేటాసెంటర్ల ఏర్పాటుకు సహకరించండి
- గత ప్రభుత్వ పొరబాట్లను సరిచేసేందుకే సింగపూర్ వచ్చా
- సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్‌కు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి
- విశాఖ పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ మంత్రికి ఆహ్వానం
- హౌసింగ్, సబ్ సీ కేబుల్ సెక్టార్‌లో సహకారానికి సింగపూర్ ఓకే

# ఇన్వెస్టర్ల ఫ్రెండ్.. ఏపీ



సింగపూర్ (చైతన్య రథం): గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులు చేపట్టిందని.. వీటికి సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్‌లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్‌తో సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు కోరారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగాఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలు అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్‌తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా రికార్డులు సరిచేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్‌పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్‌షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్‌ను చూసే గతంలో హైదరాబాద్‌లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్‌ను సీఎం ఆహ్వానించారు.

### గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగాల్లో
## కలిసి పని చేసేందుకు సింగపూర్ ఆసక్తి

ఆంధ్రప్రదేశ్‌లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్- ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణంలాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఈ సందర్భంగా పీ సీఎం చంద్రబాబాకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన విషయాన్ని సింగపూర్ మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.



# క్రీడలతో పర్యాటక, వాణిజ్య రంగాల వృద్ధి

- అత్యుత్తమ క్రీడాకారుల్ని తయారు చేసేలా ఏపీలో స్పోర్ట్స్ పాలసీ
- సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించిన సీఎం చంద్రబాబు

సింగపూర్ (చైతన్య రథం): క్రీడలతోనూ పర్యాటక- వాణిజ్య రంగాల్లో వృద్ధి సాధ్యమని... అందుకే ఆంధ్రప్రదేశ్‌లో క్రీడలకు అత్యధిక ప్రాధానత్య ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అత్యుత్తమ క్రీడాకారుల్ని తయారు చేయటంతోపాటు క్రీడా సదుపాయాలు, పెట్టుబడులను ఆకర్షించేలా ఏపీ స్పోర్ట్స్ పాలసీ తీసుకువచ్చామని ముఖ్యమంత్రి అన్నారు. సోమవారం సింగపూర్ పర్యటనలో రెండో రోజు ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్, మంత్రులు, అధికారులతో కలిసి సింగపూర్ స్పోర్ట్స్ స్కూలును ముఖ్యమంత్రి సందర్శించారు. అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేయటంతోపాటు వినోదం, పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాలకు కేంద్రాలుగా స్పోర్ట్స్ స్కూళ్లు ఉండాలని సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఓంగ్ కిమ్ సూన్‌తో ముఖ్యమంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలన్న సంకల్పంతో పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు చెప్పారు. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న క్రీడా రిజర్వేషన్లను 2నుంచి 3 శాతానికి పెంచామని, అలాగే ఒలింపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్, నేషనల్ గేమ్స్‌లో పతకాలు సాధించిన వారికిచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచామన్నారు. ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించిన వారికి రూ.7 కోట్లు, రజతం సాధిస్తే రూ.5 కోట్లు, కాంస్య పతకం పొందిన వారికి రూ.3 కోట్లు ఇస్తున్నట్టు చెప్పారు. ఒలింపిక్, ఏషియన్ గేమ్స్‌లో పతకాలు సాధించిన వారికి గ్రూప్-1 ఉద్యోగాలు ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దీంతోపాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పించేలా అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. తిరుపతి, వైజాగ్, అమరావతిలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్సులు నిర్మిస్తామని వివరించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ తరహాలోనే కడప, విజయవాడ, విజయనగరంలో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు.

## 12వ ఏట నుంచే క్రీడల్లో శిక్షణ

ప్రపంచస్థాయి క్రీడా కేంద్రంగా సింగపూర్‌ని తీర్చిదిద్దేందుకు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రయత్నిస్తున్నట్టు ఆ సంస్థ ప్రిన్సిపల్ ఓంగ్ కిమ్ సూన్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్‌లో హై పెర్ఫార్మన్స్ స్పోర్ట్స్ సిస్టంను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఇందుకు ఉన్నత ప్రమాణాలు, అత్యున్నత పనితీరు కలిగిన వ్యవస్థలను రూపొందించుకున్నామని అన్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ ఇచ్చేలా నిబంధనలు రూపొందించామని చెప్పారు. విద్యార్థులకు 12 ఏళ్లు వచ్చిన తర్వాతే అడ్మిషన్లు ఇచ్చి క్రీడల్లో తర్ఫీదు ఇస్తున్నట్టు.. అలాగే జాతీయ క్రీడా అసోసియేషన్లు, అకాడమీలతో స్పోర్ట్స్ స్కూల్‌ని అనుసంధానించామని ఓంగ్ కిమ్ సూన్ సీఎం చంద్రబాబుకు వివరించారు.





# ఆధునిక ఆలోచనే 'అమరావతి'!



- ఉత్తమ విధానాలతో ఏపీ భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తున్నాం
- సింగపూర్ -ఆంధ్రప్రదేశ్ మధ్య సహకారం కొనసాగాలి
- ప్రభుత్వాల మధ్య అంతరం తగ్గించడమే పర్యటన ఉద్దేశం
- రెండో రోజు సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు
- 2 గంటల పాటు కాలినడకన బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు పరిశీలన
- పర్యావరణహితంగా నివాస సముదాయ నిర్మాణంపై ప్రశంసలు




సింగపూర్(చైతన్య రథం): రెండో రోజు సింగపూర్ పర్యటనలో భాగంగా క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. సోమవారం సింగపూర్‌లో 10వేల కుటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్‌ను సీఎం బృందం సందర్శించింది. ఏపీలో భారీఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ దేశంలో అర్బన్ హౌస్‌ప్లానింగ్ ఏవిధంగా ఉందనే అంశాన్ని పరిశీలించేందుకు బిడదారి ఎస్టేటును సీఎం చంద్రబాబు సందర్శించారు. సిటీ ఇన్ ఎ గార్డెన్ పేరిట ఏర్పాటైన హౌసింగ్ ప్రాజెక్ట్ విశిష్టతలను ముఖ్యమంత్రికి సింగపూర్ అధికారులు వివరించారు. మొత్తం 250ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ హౌసింగ్ ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు రెండు గంటల పాటు సీఎం చంద్రబాబు కాలి నడకన సందర్శించారు. ఈక్రమంలో ఏపీకి సింగపూర్ దేశానికి ఉన్న అనుబంధాన్ని ఆ దేశ అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను వారితో పంచుకున్నారు. కొత్త ఆలోచనలతో, ఆధునిక వసతులతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం ఉత్తమ విధానాలు అనుసరిస్తూ భవిష్యత్ నగరాన్ని తీర్చిదిద్దుతున్నట్టు చెప్పారు. అమరావతి కోసం సింగపూర్ ప్రభుత్వం ఇప్పటికే మాస్టర్ ప్లాన్ ఇచ్చిందని, రాజధాని నిర్మాణంలో ప్రపంచ బ్యాంకు కూడా భాగస్వామి అవుతోందని పేర్కొన్నారు. గతంలో జరిగిన కొన్ని ఘటనల కారణంగా సింగపూర్ -ఏపీ ప్రభుత్వాల మధ్య కొంత అంతరం వచ్చిందన్న అంశాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దడంతో పాటు.. ఉన్న గ్యాప్‌ను తగ్గించేందుకు ప్రస్తుతం తాను సింగపూర్ వచ్చానని తెలిపారు. భవిష్యత్‌లోనూ సింగపూర్-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు.

### ప్రకృతితో మమేకమవుతూ...

బిడదారి ఎస్టేటులో గృహ సముదాయాల నిర్మాణం చేపట్టిన విధానాన్ని సింగపూర్ అధికారులు చంద్రబాబుకు వివరించారు. చెట్లు తొలగించకుండా, సహజ నీటి వనరులు దెబ్బతినకుండా... ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ప్రకృతితో మమేకమయ్యేలా చేపట్టిన నిర్మాణాల వల్ల పర్యావరణానికి హాని కలగకుండా చూసుకోవడంతో పాటు.. ఆహ్లాదాన్ని పంచే విధంగా నిర్మాణాలు చేపట్టామని ఆ దేశ అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. గృహ సముదాయాల నిర్మాణం ఖర్చు ఏమేరకు ఉందనే అంశంపైనా చంద్రబాబు వారితో చర్చించారు. పట్టణ, నగర ప్రాంతాల్లో అందుబాటు ధరల్లో ఉండేలా చూడడంతో పాటు.. నాణ్యమైన నివాస గృహాల నిర్మాణాల చేపట్టామని చంద్రబాబుకు సింగపూర్ అధికారులు చెప్పారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును సింగపూర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ బోర్డు తీర్చిదిద్దిన తీరును ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు. సింగపూర్ ప్రభుత్వం చేపట్టిన ఈ హౌసింగ్ ప్రాజెక్టు అన్ని వసతులతో పర్యావరణహితంగా అద్భుతంగా నిర్మించారని చంద్రబాబు కితాబిచ్చారు. స్మశాన ప్రాంతాన్ని సుందరమైన పార్క్‌గా సింగపూర్ అర్బన్ రీ డెవల్పమెంట్ అథారిటీ మార్చడం ఆకట్టుకుందని చంద్రబాబు అన్నారు.

### అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులకు సహకరించండి...

బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు సందర్శన అనంతరం సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు, సింగపూర్ అర్బన్ రీడెవలప్మెంట్ అథారిటీ, సింగపూర్ కార్పోరేషన్ ఎంటర్‌ప్రైజ్ సహా ప్రపంచ బ్యాంకు అధికారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఏపీలో చేపట్టనున్న అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ సహకారంపై భేటీలో చర్చించారు. ఏపీలో, అమరావతిలో చేపట్టబోయే హౌసింగ్ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు అధికారులను ముఖ్యమంత్రి కోరారు. రాజధాని అమరావతి నిర్మాణంలో అనుసరిస్తున్న విధానాలు, ఆలోచనలు, ప్రణాళికలను వారితో పంచుకున్నారు. బిడదారి ప్రాజెక్టును రూపొందించిన విధానం చాలా గొప్పగా ఉందన్నారు.







## మన ఆకాంక్షలకు దగ్గరగా

# బిడదారి ప్రాజెక్టు అద్భుతం

### సిటీ ఇన్ ఎ గార్డెన్ హౌసింగ్‌పై ఎక్స్ పోస్టులో సీఎం

సింగపూర్ (చైతన్య రథం): సింగపూర్‌లో 10 వేల కుటుంబాలు నివసించే బిడదారి ఎస్టేట్‌ను నిశితంగా పరిశీలించేందుకు రెండు గంటలపాటు సుదీర్ఘంగా నడిచానని సీఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'సిటీ ఇన్ ఎ గార్డెన్ హౌసింగ్ విశిష్ఠతలను సింగపూర్ అధికారులు వివరించారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును తీర్చిదిద్దుతున్న సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు అధికారులతో భేటీ అయ్యాను. పట్టణ, నగర ప్రాంతాల్లో నాణ్యమైన నివాసగృహాల నిర్మాణంపై చర్చించాం. చెట్లు తొలగించకుండా,సహజ నీటివనరులు దెబ్బతిన కుండా చేస్తున్న నిర్మాణాలను క్షుణ్ణంగాఅధ్యయనం చేశాను. బిడదారి ప్రాజెక్టును రూపొందించిన విధానం చాలా గొప్పగా ఉంది.పర్యావరణం దెబ్బతినకుండా చేపట్టిన అర్బన్ ప్రాజెక్టు అద్భుతం. ఉత్తమ విధానాలు, అనుభవాలను ఉపయోగించి కొత్తనగరం నిర్మిస్తున్నారు. ఏపీలోని అమరావతిలో చేపట్టే హౌసింగ్ ప్రాజెక్టుల ఆకాంక్షలకు ఇది దగ్గరగా ఉన్నట్టు అనిపించింది'అని చంద్రబాబు పేర్కొన్నారు. సింగపూర్ అర్బన్ రీ డెవలప్మెంట్ అథారిటీ, సింగపూర్ కార్పొరేషన్ ఎంటర్‌ప్రైజెస్ అధికారులతోనూ సీఎం బృందం భేటీ అయింది. ప్రపంచబ్యాంకు అధికారులతోనూ సీఎం టీం సమావేశమైంది. రాజధాని అమరావతి నిర్మాణంలో అనుసరిస్తున్న విధానాలను సీఎం వారికి వివరించారు.ఏపీలో అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ సహకారంపై సమావేశంలో చర్చించారు.

చైతన్యరథం

# టువాస్‌ను స్టడీ చేసిన సీఎం



- సింగపూర్‌లో ప్రతిష్ఠాత్మక పోర్టు సందర్శన
- ఏపీ పోర్టుల అభివృద్ధికి సింగపూర్ మోడల్
- పోర్టు ఆధారిత పరిశ్రమలపైనా దృష్టి
- పోర్టుల నిర్వహణకు ఏఐని అనుసంధానించిన సింగపూర్
- రెండు గంటలపాటు టువాస్‌ను సందర్శించిన సీఎం టీం

సింగపూర్ (చైతన్య రథం): సింగపూర్ పర్యటనలో భాగంగా రెండో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ దేశం నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక టువాస్ పోర్టును సందర్శించారు. ఆసియాలోనే రెండో అతి పెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టుగా టువాస్‌ను సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తోంది. రాష్ట్రంలో పెద్దఎత్తున తీర ప్రాంతం ఉందని.. తీరప్రాంతం ఆధారంగా పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధికి. పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తున్న అతిపెద్ద టువాస్ పోర్టును సీఎం బృందం సందర్శించి అధ్యయనం చేసింది. టువాస్ పోర్టు సందర్శనలో భాగంగా పోర్ట్ ఆఫ్ సింగపూర్ అథార్టీ రీజనల్ సీఈఓ విన్సెంట్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. పోర్టు నిర్మాణం మొదలుకుని పోర్టు నిర్వహణ, కార్యాకలా పాలువంటి అంశాలపై టువాస్ పోర్టు అధికారులతో చంద్రబాబు బృందం చర్చించింది. పోర్టు కార్యకలాపాల నిర్వహాణలో ఏఐలాంటి సాంకేతిక అంశాలను ఏవిధంగా వినియోగిస్తున్నారనే అంశంపై ఆరా తీసిన చంద్రబాబు.. టువాస్ పోర్టు లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సుతో కూడిన ఆటోమేషన్ వ్యవస్థను పరిశీలించారు. అతిపెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టు నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది.. ఎన్ని విడతల్లో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నారనే అంశాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా రూ. 1.7 లక్షల కోట్ల వ్యయంతో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నట్టు పోర్టు అథార్టీ సీఈఓ విన్సెంట్ చెప్పారు. నాలుగు విడతలుగా పోర్టును నిర్మించాలని తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని విన్సెంట్ చెప్పారు.

## ఏపీ పోర్టులకు సింగపూర్ సాంకేతికత

ఏపీలో ప్రతి 50 కిలోమీటర్ల తీరప్రాంతంలో ఓ పోర్టు నిర్మించాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించుకుంటోంది. పోర్టుల నిర్మాణం మొదలుకుని ఆయా పోర్టుల్లో ఆపరేషన్స్, కార్గో హ్యాండ్లింగ్ తదితర అంశాల్లో ఆటోమేషన్, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని ప్రభుత్వం భావిస్తోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, పారిశ్రామిక కారిడార్లతో ఏపీని లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు టువాస్ పోర్టు అనుసరిస్తున్న విధానాలు ఎంతవరకు ఉపకరిస్తాయన్న అంశంపై సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం అధ్యయనం నిర్వహించింది. పోర్టు ఆధారిత పరిశ్రమలు, కార్యకలాపాలు నిర్వహణ వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పోర్టు అథార్టీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు ఏపీ పోర్టులను సింగపూర్ భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దే అవకాశాలపై సింగపూర్ అధికారులతో ముఖ్యమంత్రి బృందం సమాలోచనలు జరిపింది. రియల్ టైమ్ కార్గో ట్రాకింగ్, గ్రీన్ పోర్టు డెవలప్మెంట్, పోర్టుల్లో అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు సమగ్రమైన ప్రణాళికలువంటి విషయాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఏపీలోని పోర్టుల ఆధునీకరణలో సింగపూర్ మోడల్‌ను అనుసరించే అంశాన్ని కూడా సీఎం, మంత్రుల బృందం అధ్యయనం చేసింది. దీంట్లో భాగంగా సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యం, టెక్నాలజీ ట్రాన్సఫర్, జాయింట్ వెంచర్ల ఏర్పాటువంటి విషయాలపై పోర్టు ఆఫ్ సింగపూర్ అథారిటీ అధికారులతో సీఎం బృందం చర్చించింది. ముఖ్యమంత్రితోపాటు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు టువాస్ పోర్టును సందర్శించారు.











## రాష్ట్రాభివృద్ధిలో

# తెలుగువారంతా భాగస్వాములు కావాలి

### - తెలుగు డయాస్పోరా వాలంటీర్లతో మంత్రి నారా లోకేష్





సింగపూర్ (చైతన్యరథం): అయిదేళ్ల వైసీపీ విధ్వంస పాలన చూశాక రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు విదేశాల్లో ఉన్న తెలుగువారంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు, అందుకే ఏ దేశం వెళ్లినా ముఖ్యమంత్రి చంద్రబాబు, నేను తొలుత తెలుగువాళ్లను కలవాలని నిర్ణయించుకున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సింగపూర్‌లో తెలుగు డయాస్పోరా సమావేశాన్ని విజయవంతం చేసిన వాలంటీర్లతో లోకేష్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... సింగపూర్ అభివృద్ధి చెందిన తీరును మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఇక్కడ ఉన్న తెలుగు వారంతా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలి. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి కృషి చేయాలి. డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు కావడం వల్ల రాష్ట్రం ఊపిరి తీసుకుంటోంది. ప్రధాని మోదీ త్వరలోనే సింగపూర్‌లో పర్యటిస్తారు. ఆ పర్యటనలో పెద్ద ఎత్తున తెలుగువారు పాల్గొని విజయవంతం చేయండి. రాష్ట్రానికి సహకరిస్తున్న ప్రధానికి కృతజ్ఞతలు తెలపాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. తెలుగు డయాస్పోరా సమావేశాన్ని విజయవంతం చేసిన వాలంటీర్లను అభినందించిన లోకేష్ వారితో ఫోటోలు దిగారు.

## ఏపీలో సోలార్ సెల్ యూనిట్ ఏర్పాటు చేయండి



- ఎవర్‌వోల్ట్ చైర్మన్ సైమన్ టాన్‌కు మంత్రి లోకేష్ వినతి
- ఐటీఐలో రెన్యువబుల్ ఎనర్జీ నైపుణ్య శిక్షణకు అంగీకారం

సింగపూర్ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో సోలార్ సెల్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఈ రంగంలో ప్రఖ్యాతి చెందిన ఎవర్ వోల్ట్ కంపెనీ చైర్మన్ సైమన్ టాన్‌కు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఎవర్‌వోల్ట్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ సైమన్ టాన్‌తో సింగపూర్‌లో భేటీ అయిన మంత్రి లోకేష్ 2029నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం కలిగి ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇందుకు అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ -2024ను ప్రకటించాం. రెన్యూ, సుజలాన్ వంటి పెద్ద సంస్థలు ఇప్పటికే రాష్ట్రంలో తమ కార్యకలాపాలు ప్రారంభించాయి. ఆంధ్రప్రదేశ్‌లో భారీస్థాయిలో సోలార్ సెల్, మాడ్యూల్, బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటు చేయండి. ఏపీలో అధునాతన సౌరశక్తి నిల్వ ఆవిష్కరణల కోసం ఎవర్‌వోల్ట్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయండి. ఏపీలోని ఐటీఐల్లో రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్‌కు సహకారం అందించాలని మంత్రి లోకేష్ కోరారు.

దీనిపై ఎవర్ వోల్ట్ చైర్మన్ సైమన్ టాన్ స్పందిస్తూ... ఏపీలో ఎంపికచేసిన ఒక ఐటిఐలో రెన్యువబుల్ ఎనర్జీపై ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ ఇస్తామని తెలిపారు. బెంగళూరు ప్రధానకేంద్రంగా పనిచేస్తున్న ఎవర్ వోల్ట్ గ్రీన్ ఎనర్జీ సంస్థ... సోలార్ సెల్స్, మాడ్యూల్స్, రూఫ్‌టాప్ సొల్యూషన్స్, ఎనర్జీ స్టోరేజి ఉత్పత్తుల్లో ప్రత్యేకత కలిగి ఉందని చెప్పారు. ఈఏడాది మార్చి నాటికి 1 గిగా వాట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించిన తమ సంస్థ...2026నాటికి 3గిగావాట్ల చేరుకునే లక్ష్యంతో పని చేస్తోందని చెప్పారు. తమ సంస్థ ఉన్నతస్థాయి బృందంతో మాట్లాడి ఏపీలో యూనిట్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తామని సైమన్ టాన్ చెప్పారు.



# ఏపీలో ఎంఆర్‌ఓ హబ్ అభివృద్ధికి సహకరించండి

### - ఎయిర్‌బస్ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ ఆనంద్ స్టాన్లీతో భేటీలో మంత్రి లోకేష్




సింగపూర్ (చైతన్యరథం): ఏపీలో ఎయిర్‌బస్ మెయింటెనెన్స్, రిపైర్, ఓవర్ హోల్ (ఎంఆర్‌ఓ) హబ్ అభివృద్ధికి సహకరించాలని ఆ సంస్థ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ ఆనంద్ స్టాన్లీకి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌బస్ సంస్థ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ ఆనంద్ స్టాన్లీతో సింగపూర్‌లో భేటీ అయిన మంత్రి లోకేష్ మాట్లాడుతూ... భారతదేశంలో విమానాల సాంద్రత ఎక్కువగా ఉందన్నారు. పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్, ఆగ్నేయాసియా మార్కెట్ల నుండి కూడా డిమాండ్ పెరుగుతోంది. ఇది మెయింటెనెన్స్, రిపైర్, ఓవర్ హోల్ (ఎంఆర్‌ఓ) సేవలకు పెద్ద క్యాప్టివ్ మార్కెట్‌ను సృష్టిస్తుంది. భారతదేశంలో 850 కంటే ఎక్కువ ఎయిర్‌బస్ విమానాలు ఎగురుతున్నాయి. ఎయిర్‌బస్‌కు భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సింగిల్-కంట్రీ మార్కెట్. రాబోయే 20 సంవత్సరాల్లో ఇండియాకు 1,750 విమానాలు అవసరమని అంచనాగా ఉంది. ప్రస్తుతం ఇరుకైన బాడీ కలిగిన ఏ-320 ఫ్యామిలీ విభాగాలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఎయిర్‌బస్ విమానాలు భారతదేశ వాణిజ్య విమానాల్లో దాదాపు 65-70 శాతం వరకు ఉన్నాయి. దక్షిణాసియాలో ఎయిర్‌బస్‌కు డెడికేటెడ్ ఎంఆర్‌ఓ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ మారే అవకాశముంది. విమానయాన భాగస్వాములకు సమర్థవంతమైన సర్వీసింగ్ సేవల కోసం ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పని చేయాల్సిందిగా మంత్రి లోకేష్ కోరారు. సమగ్ర ఎంఆర్‌ఓ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ కోసం సింగపూర్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి సౌకర్యాలను కల్పించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. మేం ప్రతిపాదిస్తున్న ఎంఆర్‌ఓ హబ్ భారతీయ విమానయాన సంస్థలకు ఫెర్రీ సమయం, ఖర్చులను తగ్గించడమేగాక, విమాన లభ్యతను మెరుగుపరుస్తుంది. దీనివల్ల పొరుగు దేశాలలోని విమాన సేవలకు ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ ఎంఆర్‌ఓ హబ్‌గా అభివృద్ధి చెందుతుంది, మా రాష్ట్రంలో ఉన్న సౌకర్యాలను చూసేందుకు ఒకసారి ఏపీని సందర్శించాల్సిందిగా మంత్రి లోకేష్ ఆహ్వానించారు.





# భవిష్యత్ నైపుణ్యాల్లో దిట్టలుగా..




సింగపూర్ (చైతన్యరథం): టెక్నాలజీ శరవేగంతో అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యాభివృద్ధికి ఇకపై సాంప్రదాయ విద్యావిధానం సరిపోదు.. నాల్గవ పారిశ్రామిక విప్లవం సాంకేతిక నైపుణ్యాలను మాత్రమే కాకుండా సామర్థ్యాలను కూడా కోరుతోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సింగపూర్‌లో "నైపుణ్యాల నుంచి సామర్థ్యాలకు శ్రామికశక్తి పరివర్తనను వేగవంతం చేయడం (Skills to Competencies, Accelerating Workforce Transformation)" అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న మంత్రి లోకేష్ మాట్లాడుతూ... డైనమిక్ వాతావరణంలో సంక్లిష్ట సమస్యలను స్వీకరించే, అవి ష్కరించే, పరిష్కరించే సామర్థ్యం కూడా కలిగి ఉండాలన్నారు. ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా మా రాష్ట్రాన్ని ఆవిష్కరణలకు కేంద్రంగా, శ్రామిక శక్తి పరివర్తనలో అగ్రగామిగా ఉంచేందుకు మేం ప్రయత్నిస్తున్నాం. మేము యువతను ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలతో వారిని సిద్ధం చేస్తున్నాం. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఏపీలోని యూనివర్సిటీల్లో నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెడుతున్నాం, సాంప్రదాయ విద్యావిధానానికి స్వస్తిపలుకుతూ కరిక్యులమ్‌లో సమూల మార్పులు తెస్తున్నాం. రీసెర్చి, ఇన్నొవేషన్, స్టూడెంట్ ఎక్స్ఛేంజి, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లపై సింగపూర్ వర్సిటీలతో కలసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ట్రాన్స్‌ఫర్మేషన్‌ను వేగవంతం చేసే సినర్జీలను తయారుచేయడానికి ఆంధ్రప్రదేశ్, ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థలు కలసి పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మంత్రి లోకేష్ అన్నారు.

- ఏపీ యువతను సిద్ధం చేస్తున్నాం
- శ్రామికశక్తి పరివర్తన సవాళ్లు ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కావు
- వేగవంతమైన ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం సింగపూర్‌తో కలసి పనిచేస్తాం
- బలమైన విద్యా పర్యావరణ వ్యవస్థకు సహకరించాలి
- సింగపూర్ విద్యావేత్తల రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్

## సహకరించండి..

నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడం, శ్రామిక శక్తి అభివృద్ధి, ముఖ్యంగా జీవితకాల అభ్యాస రంగంలో సింగపూర్ విద్యా వ్యవస్థ బలాల్లో పరిశ్రమ-విద్యా రంగం సహకారం ముఖ్యమైంది. సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ(ఎస్ఎంయూ),సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ (ఎస్‌యూటీడీ) వంటి సంస్థలు పరిశ్రమ అవసరాలను తమ పాఠ్యాంశాల్లో విజయవంతంగా చేర్చాయి. విద్యార్థులను విద్యాపరంగా నైపుణ్యం కలిగి ఉండటమే కాకుండా పరిశ్రమలకు సిద్ధంగా ఉండేలా తయారుచేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు,పరిశ్రమలు సంయుక్తంగా పాఠ్యాంశాలు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధన ప్రాజెక్టులను రూపొందించేలా ఇండస్ట్రీ-విద్యారంగం కన్సార్టియాను రూపొందించడానికి మేము కృషి చేస్తున్నాం. విద్యారంగం, పరిశ్రమల నడుమ అంతరాన్ని తగ్గించే నమూనాలను అభివృద్ధి చేయడానికి ఎస్ఎంయూ, ఎస్‌యూటీడీలతో కలిసి పనిచేయడానికి తాము ఆసక్తిగా ఉన్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

## ఏఐలో కలిసి పనిచేద్దాం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ద్వారా భవిష్యత్ పని విధానం రూపుదిద్దుకుంటోంది. సింగపూర్ ఏఐ పరిశోధన, అప్లికేషన్‌లో ముందంజలో ఉంది. ఎస్ఎంయూ ఆధ్వర్యంలోని CARE.AI ల్యాబ్ వంటి సంస్థలు ముందంజలో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికత ఆధారిత ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు మేము ఏఐ, బ్లాక్‌చెయిన్, IoT లలో భారీగా పెట్టుబడులు పెడుతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఏఐ పరిశోధన కేంద్రాలు, ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేసే ప్రయత్నంలో ఉన్నాం. ఏఐ-కేంద్రీకృత విద్యా కార్యక్రమాలు, పరిశోధన కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి ఎస్ఎంయూతో కలిసి పనిచేయడానికి మేము ఆసక్తిగా ఉన్నాం, ఇది మన రెండు ప్రాంతాలకు ప్రయోజనం చేకూరుస్తుందని మంత్రి లోకేష్ వివరించారు.

సింగపూర్‌లోని స్కిల్ ఎస్ఎస్‌జీ వెంచర్స్ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించింది. వియత్నాం,ఇతర ప్రాంతాల్లోవారి పని విధానం శ్రామిక శక్తి పరివర్తనలో నిబద్ధతకు నిదర్శనం. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఎమర్జింగ్ టెక్నాలజీస్ వంటి రంగాలలో యువతలో నైపుణ్యాన్ని పెంచేందుకు నైపుణ్యాభివృద్ధి మిషన్‌ను మేము అమలు చేస్తున్నాం. మా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి స్కిల్స్‌ఎస్‌జీ వెంచర్స్ సహకారాన్ని కోరుతున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

## గ్లోబల్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యాల కోసం..

అంతర్జాతీయికరణ అనేది నేటి ఆధునిక విద్యలో కీలకమైన అంశం. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ (ఎన్‌యూఎస్) వంటి సంస్థలు విద్యార్థుల అభివృద్ధి, అంతర్జాతీయ సహకారంలో ప్రపంచ ప్రమాణాలను నిర్దేశించాయి. ఆంధ్రప్రదేశ్‌లో, మా విద్యార్థులు అంతర్జాతీయ అనుభవాన్ని పొందేందుకు వీలు కల్పించే గ్లోబల్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యాల కోసం మేం ఎదురు చూస్తున్నాం. స్టూడెంట్ ఎక్స్ఛేంజి కార్యక్రమాలు, ఉమ్మడి పరిశోధన, సహకార ప్రాజెక్టులను సులభతరం చేయడానికి ఎన్‌యూఎస్, ఇతర సింగపూర్ సంస్థలతో భాగస్వామ్యం వహించే మార్గాలను అన్వేషిస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

## ఇరు దేశాలకు ప్రయోజనకరం

శ్రామికశక్తి పరివర్తనలో మనం ఎదుర్కొంటున్న సవాళ్లు ఏ ఒక్క ప్రాంతానికి మాత్రమే పరిమితమైనవి కావు, అవి ప్రపంచ స్వభావం కలిగి ఉంటాయి. అందుకు తగ్గట్టుగానే మన పరిష్కారాలు కూడా ఉండాలి. కలిసి పనిచేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్, సింగపూర్ ఇరు ప్రాంతాలకు ప్రయోజనం చేకూర్చే సినర్జీలను తయారుచేయవచ్చు, దీనివల్ల శ్రామికశక్తి పరివర్తనకు ప్రపంచ ఉదాహరణగా కూడా ఏపీ-సింగపూర్ నిలుస్తాయి. నైపుణ్యాలను సామర్థ్యాలుగా మార్చే విద్య జీవితాంతం ఉపయోగపడుతుంది. శ్రామికశక్తిని భవిష్యత్తుకు సిద్ధం చేయడమేగాకుండా ఉమ్మడి దార్శనికతకు మనం కట్టుబడి ఉందాం. ఈ దిశగా ఫలవంతమైన చర్చలు, సహకారం కోసం తాను ఎదురుచూస్తానని మంత్రి లోకేష్ చెప్పారు.

ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ రిజిస్ట్రార్ ఆర్.రాజారామ్, నన్యాంగ్ టెక్నాలజీ యూనివర్సిటీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సియా స్యూ, సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రదీప్‌రెడ్డి, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ చైర్ ప్రొఫెసర్ చైర్ ప్రొఫెసర్ రాజేష్ ఎలర మోహన్, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్స్ అసిసోసియేట్ ప్రొఫెసర్ యూప్ మీన్ షెంగ్, స్కిల్ ఎస్ఎస్‌జీ వెంచర్స్ బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్స్ చెన్, హాంగ్ సియాంగ్ పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా సింగపూర్ అగ్రగామిగా ఉంది. నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (ఎన్‌టీయూ), సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ (ఎన్‌యూఎస్ఎస్) వంటి సంస్థలు నిరంతర విద్య, నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలను ప్రారంభించాయి. ఎన్‌టీయూలో అసోసియేట్ ప్రొఫెసర్ సియా సీవ్ కీన్, ఎస్‌యూఎస్ఎస్‌లో డాక్టర్ యాప్ మీన్ షెంగ్ అభివృద్ధి చేసిన నమూనాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో జీవితకాల అభ్యాసంపై దృష్టి సారించే నైపుణ్య విశ్వవిద్యాలయాలను స్థాపించే ప్రక్రియ ప్రారంభించాం. ఏపీలో జీవితకాల అభ్యాసం కోసం బలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి సింగపూర్‌లోని నిరంతర విద్యావ్యవస్థ నుండి ఉత్తమ పద్ధతులను, అనుసరించదగిన సహకారాన్ని తాము కోరుకుంటున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

# ఎంఓయు కుదిరాక పూర్తి బాధ్యత మాదే

- ప్రాజెక్ట్‌ను మా సొంతంగా భావించి సౌకర్యాల కల్పన
- వేగవంతంగా అనుమతులు
- ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో పరిశ్రమదారులకు మద్దతు
- ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ రోడ్ షోలో మంత్రి లోకేష్

సింగపూర్ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి వచ్చే పారిశ్రామికవేత్తలు ఒకసారి ఎంఓయుపై సంతకం చేశాక... ఆ ప్రాజెక్టు పూర్తి బాధ్యత మాదే, ఆ తర్వాత ప్రాజెక్టు తమదిగా భావించి అన్ని అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. సింగపూర్‌లో ఆంధ్రప్రదేశ్ - సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్, సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... అర్బన్ ప్లానింగ్ గవర్నెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో సింగపూర్ సహకారాన్ని ఏపీ ప్రభుత్వం కోరుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో చంద్రబాబునాయుడు విజ్ఞప్తి మేరకు ఒక్క రూపాయి కూడా తీసు కోకుండా సింగపూర్ ప్రభుత్వం అమరావతి మాస్టర్ ప్లాన్ అందించిందని తెలిపారు. 974కి.మీ.ల సువిశాల తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్స్, గ్రీన్ ఎనర్జీ, ఫిన్‌టెక్, బయో టెక్నాలజీ వంటి రంగాల్లో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఆదిత్య మిట్టల్‌తో కేవలం ఒక్క జూమ్ కాల్ సంభాషణతో భారతదేశం లోనే అతిపెద్దదైన ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేయడానికి అంగీకరించారని, తమ ప్రభుత్వంపై నమ్మకానికి ఇదొక నిదర్శనమని చెప్పారు. రెన్యూ పవర్ సంస్థ ఇండియాలోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ పవర్‌ప్లాంట్ ఏర్పాటుకు అనంత పురం జిల్లాలో పనులు ప్రారంభించిందని తెలిపారు. ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో ఇటీవల ప్రకటించిన ఎలక్ట్రానిక్స్ పాలసీ 4.0తో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మారబో తోందని చెప్పారు. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలకు అవసరమైన మ్యాన్ పవర్, వర్క్ ఫోర్స్ తమవద్ద సిద్ధంగా ఉందని చెప్పారు. హైటెక్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లకు అవసరమైన ఆర్ అండ్ డీ, ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలు అందుబాటులో ఉన్నా యని అన్నారు. కొత్తగా వచ్చే పరిశ్రమలకు అవసర మైన అనుమతులు, సౌకర్యాలు, ప్రోత్సాహకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెలవారీ సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో పనిచేస్తున్న శాసనసభ్యుల్లో 50శాతం, మంత్రివర్గంలో 75శాతం కొత్తవారు, సింగపూర్ నుంచి ఏపీలో పరి శ్రమల స్థాపనకు వచ్చే ఇన్వెస్టర్లకు అవసరమైన పూర్తి స్థాయి మద్దతు మా నుంచి మీకు అందుతుంది. ఇన్నొవేషన్, ఇన్వెస్ట్‌మెంట్,ఇంపాక్ట్ సహకారాన్ని తాము సింగపూర్ నుంచి కోరుకుంటున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.



సమ్మిట్ రోడ్ షోలో మంత్రి నారా లోకేష్

# గిన్నిస్ రికార్డుల్లో మెగా పీటీఎం

- ఈ రికార్డు ఉపాధ్యాయులకే అంకితం
- 53.4 లక్షల పేరెంట్స్, టీచర్స్ పాల్గొన్న అతిపెద్ద పీటీఎంగా రికార్డ్
- ప్రత్యక్షంగా పరోక్షంగా 1.5 కోట్ల మంది హాజరు
- గిన్నిస్ రికార్డ్‌సాధనలో భాగమైన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు
- విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచంలోనే అతిపెద్ద పేరెంట్-టీచర్ మీటింగ్ (మెగా పీటీఎం)నిర్వహించి గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పిందని, ఈ గిన్నిస్ రికార్డు ఉపాధ్యాయులకు అంకితం అని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్ ప్రకారం మెగా పీటీఎంలో 5.34మిలియన్ల(53.4 లక్షలు) తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు,పాఠశాల యాజమాన్యం, పాఠశాల నిర్వహణ కమిటీ(ఎస్ఎంసీ) సభ్యులు, ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న వారితో సహా మొత్తం 15.2 మిలియన్ల (1.5కోట్లు) మంది అతిపెద్ద పేరెంట్-టీచర్ మీటింగు లో భాగమయ్యారు. జాతీయ విద్యా విధానం ఐదవ వార్షికోత్సవం జూలై 29కి ఒక రోజు ముందు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ గిన్నిస్ రికార్డు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలను తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ఈ రికార్డు గొప్ప ప్రోత్సాహంగా నిలిచిందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు మెగా పీటీఎంని విజయవంతం చేసేందుకు అవిశ్రాం తంగా కృషిచేశారని కొనియాడారు.ఈ అరుదైన రికార్డు సాధనలో భాగమైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠ శాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష, విద్యార్థుల తల్లిదండ్రు లు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విద్యావికాసానికి, సమ్మి ళిత విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం, విద్యాశాఖ చేస్తున్న కృషిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించడం హర్షనీయమన్నారు.

### రికార్డు నమోదు ఇలా...

మెగా పీటీఎం నుండి సేకరించిన డేటాను నిశితం గా ఆడిట్‌చేసిన తర్వాత ఈ రికార్డును అధికారికంగా గిన్నిస్ రికార్డు బృందం ధ్రువీకరించింది. ఇందులో మూడు ఫోటోగ్రాఫ్‌లు, ఒక వీడియో, తల్లిదండ్రులు.. ఉపాధ్యాయుల సంఖ్య, పాల్గొన్న ప్రతి పాఠశాల నుండి ఇక స్వతంత్ర ప్రత్యక్ష సాక్షి ద్వారా డేటాను లీప్ (ఎల్ఈఏపీ) యాప్ ద్వారా సేకరించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ నియమించిన 40మందికి పైగా ఆడిటర్లు ఈ అవార్డును నిర్ధారించడానికి 61000 పాఠశాలల నుండి సేకరించిన డేటాను విశ్లేషించారు. అధికారిక గిన్నిస్ ప్రపంచ రికార్డు ధృవపత్రం ఆగస్టు రెండవ వారంలో అమరావతిలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అందజేస్తారు.



### ఈ అవార్డు ఎనలేని ప్రోత్సాహం

విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఆలోచనల మేర కు తీసుకొస్తున్న ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా అందరికీ నాణ్యమైన, సమానమైన విద్యను అందించేం దుకు ఒక యజ్ఞంలా పనిచేస్తున్న ప్రభుత్వం, రాష్ట్ర విద్యాశాఖ,సమగ్రశిక్ష,ఉపాధ్యాయులకు మెగా పీటీఎం నిర్వహణ ద్వారా అందిన గిన్నిస్ అవార్డు ఎనలేని ప్రోత్సాహంగా నిలుస్తుందని సమగ్రశిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.





# ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫిన్‌టెక్‌పై ప్రత్యేక దృష్టి

- సింగపూర్‌లో 3వ రోజు సీఎం చంద్రబాబు కీలక సమావేశాలు
- క్యారియర్, విల్మర్, టీవీఎస్, మురాటా ప్రతినిధులతో చర్చలు
- సింగపూర్ అధ్యక్షుడు, మాజీ ప్రధానితో భేటీ కానున్న చంద్రబాబు
- యూట్యూబ్ అకాడమీతో ఒప్పందం చేసుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం



సింగపూర్ (చైతన్య రథం): సింగపూర్ పర్యటనలో మూడో రోజూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీకి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆ దేశ ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫిన్‌టెక్, ఆరోగ్య, పరిశ్రమలు, మౌలికసదుపాయాల రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు వివిధ సంస్థల ప్రతినిధులతో చర్చలు జరపనున్నారు. సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగ రత్నం, మాజీ ప్రధాని లీ హ్సియన్ లూంగ్‌తోనూ భేటీ అవుతారు. అలాగే సింగపూర్‌లోని వివిధ ప్రాంతాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రుల బృందం సందర్శించనుంది. ద

భారత కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 7 గంటలకు యువతకు డిజిటల్ నైపుణ్యాలను అందించేందుకు యూట్యూబ్ అకాడమీతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకోనుంది. యూట్యూబ్ అకాడమీ ప్రతినిధులు గౌతమ్ ఆనంద్, అజయ్ విద్యాసాగర్, శ్రీనివాస్ సూరపనేనితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

## గూగుల్ క్లౌడ్ ప్రతినిధులతో సమావేశం

ఉదయం 7.30 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ ఆధారిత, క్లౌడ్ ఆధారిత సేవలు, డిజిటల్ ఇండియా లక్ష్యాలపై గూగుల్ క్లౌడ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమై వివిధ అంశాలపై చర్చించనున్నారు. ఉదయం 8 గంటలకు మైక్రో ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రపంచశ్రేణి కంపెనీ మురాటా ఎలక్ట్రానిక్స్ సంస్థ ప్రతినిధులతో సమావేశమై తయారీ, రీసెర్చ్ యూనిట్లను ఏపీలో ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరుపుతారు. ఉదయం 8.30 గంటలకు ఎయిర్ కండిషనింగ్, కూలింగ్ టెక్నాలజీలో మేటి సంస్థ అయిన క్యారియర్ ప్రతినిధులతో రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనపై సంప్రదింపులు జరుపుతారు. ఉదయం 9 గంటలకు ప్రపంచంలోని అతిపెద్ద అగ్రిగల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలలో ఒకటైన విల్మర్ ఇంటర్నేషనల్ సీఈఓ క్వాక్ కూన్ హాంగ్‌తో సమావేశం కానున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతుల అవకాశాలపై సీఎం చర్చించనున్నారు.

## బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశం

మరోవైపు ఉదయం 9.30 గంటలకు షాంగ్రీలాలో జరిగే బిజినెస్ రౌండ్‌టేబుల్, నెట్‌వర్కింగ్ లంచ్‌లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, సెమికండక్టర్లు, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, కృత్రిమ మేధస్సు, ఫిన్‌టెక్... థీమ్‌పై చర్చిస్తారు. ఎస్‌టీటీ జీడీసీ, కాంటియర్ సిస్టమ్స్, ఆరియన్‌ప్రో, ఆంకోషాట్, వాటర్‌లీఫ్, జీటీఎఫ్ఎన్, ఫాదమ్ ఎక్స్, ఏస్ డాట్ ఎస్‌జీ తదితర సంస్థలకు చెందిన ప్రముఖులు రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరవుతారు. మధ్యాహ్నం 12 గంటలకు సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. ఏపీకి పెట్టుబడులు, మౌలిక సదుపాయాలపై సింగపూర్ భాగస్వామ్యం అంశంపై ఇరువురు నేతలు చర్చించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు సింగపూర్ మాజీ ప్రధాని లీ హ్సియన్ లూంగ్‌తో సమావేశం అవుతారు. పారదర్శక పాలన, స్మార్ట్ సిటీ అభివృద్ధిలో సింగపూర్ అనుభవాన్ని రాష్ట్రానికి అందించడంపై చర్చిస్తారు. మధ్యాహ్నం 2.45 గంటలకు జురాంగ్ పెట్రో కెమికల్ ఐలాండ్‌ను ముఖ్యమంత్రి, మంత్రుల బృందం సందర్శించనుంది. పారిశ్రామికవాడల్లో నివాస ప్రాంతాలు, లాజిస్టిక్స్ హబ్‌ల ఏర్పాటుపై అధ్యయనం చేయనున్నారు. అనంతరం టీవీఎస్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ వేణుతో సమావేశమై వాహన తయారీ రంగం, ఆటోమొబైల్ పార్కులపై చర్చిస్తారు. అనంతరం బిజినెస్ నెట్‌వర్కింగ్‌పై ఏర్పాటు చేసిన విందు సమావేశానికి సీఎం హాజరుకానున్నారు. సమావేశంలో అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలతో నూతన ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు, గ్లోబల్ పెట్టుబడులపై సీఎం చంద్రబాబు చర్చించనున్నారు.

# మద్యం మారీచులపై ఉక్కుపాదమే!

జగన్‌రెడ్డి మద్యం, గనులువంటి వాటిని తన సొంత ఆదాయ వనరులుగా మార్చుకున్నారు. ప్రతి నెల ఆదాయం తెచ్చిపెట్టే రంగాలలో ఎవరినీ వేలు పెట్టనివ్వలేదు. జగన్‌రెడ్డి ఎంపిక చేసుకున్న ఇసుక, మద్యం, గనులువంటివి మినహాయించి మిగతా వ్యవహారాల్లో ఎమ్మెల్యేలు ఎంత దోచుకున్నా, ఎంత విచ్చలవిడిగా వ్యవహరించినా జగన్‌రెడ్డి పట్టించు కోలేదు. నేను దోచుకుంటాను, మీరూ దోచుకోండి. ప్రభుత్వ సంపదంతా మనదేనన్న ఫార్ములాను అమలు చేశారు.తన వ్యూహాలను అమలు చేసేందుకు ఎంపిక చేసుకున్న అధికారులను కీలక స్థానాల్లో నియమించు కున్నారు. దీంతో జగన్ మాటే శిలా శాసనంగా పాలన సాగింది. కంటిచూపుతో చేయాల్సిన పనులన్నీ చేసుకున్నారు, చేయించుకున్నారు. జగన్‌రెడ్డికి వ్యక్తిగత ఆదాయం సమకూర్చడానికి గనుల శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డిని, ఎక్సైజ్ శాఖలో వాసుదేవరెడ్డిని, రాజకీయ ప్రత్యర్థులను వేధించడం కోసం పీఎస్ఆర్ ఆంజనేయులు, సునీల్‌కుమార్, సంజయ్‌వంటి ఐపీఎస్‌లను నియమించుకున్నారు. రాష్ట్ర ప్రజలు చాలామంది సీఎంలను చూసుండొచ్చు, రాజకీయాలను భ్రష్టుపట్టించిన జగన్‌రెడ్డిలాంటి సీఎంను చూడలేదు, చూడబోము కూడా.

మద్యం కుంభకోణం మొత్తం వ్యవహారంలో ఏంజరిగింది? ఎవరెవరికి ఏ రూపంలో సొమ్ములు చేర్చింది సిట్ పూసగుచ్చినట్టు వివరించినదున.. అతి భారీ మద్య కుంభకోణం నుంచి జగన్ బయటపడటం అసాధ్యం. గతంలో తనపై సీబీఐ, ఈడీ సంస్థలు అవినీతి కేసులు నమోదుచేసి చార్జిషీటు దాఖలు చేసినా.. అవి విచారణకు నోచుకోకుండా టక్కుటమార గజకర్ణ గోకర్ణ విద్యలతో అడ్డుకుంటూ వస్తున్న జగన్ అండ్ కో -ఇప్పుడు తప్పించుకోనే అవకాశం లేదు. ఇన్ని పాపాలకు ఒడిగట్టిన జగన్‌రెడ్డి విచారణను ఎదుర్కోక తప్పదు. జగన్‌రెడ్డిపై చర్య తీసుకోకుండా అందివచ్చిన ఈ మహదావకాశాన్ని కూటమి ప్రభుత్వం వదులుకుంటే ఘోర తప్పిదం చేసినట్టే. సీబీఐ కేసులలో తప్పించుకు తిరుగుతున్న జగన్‌రెడ్డిని.. భారీ మద్యం కేసుతోనైనా నేరుస్తుడిని దండించే కూటమి ప్రభుత్వానికి అందివచ్చింది. ఇంత పెద్ద కుంభకోణం నుంచి తప్పించుకోవడానికి జగన్‌రెడ్డికి దారులు మూసుకుపోయాయి. వేయి గొర్రెలను తిన్న రాబందు ఒక్క గాలివానకు కొట్టుకుపోయినట్టు.. ఇప్పుడు జగన్‌రెడ్డి కూటమి ప్రభుత్వానికి చిక్కింది.

మద్యం ద్వారా దోపిడీ చెయ్యాలన్న ఆలోచన ప్రజలతో ఎన్నుకోబడిన నాయకుడికి వచ్చే ఆలోచన కాదు. ప్రజల ద్వారా ఎన్నుకోబడి, ఆ ప్రజలనే దోపిడీ చెయ్యాలన్నది దోపిడీదారులకు వచ్చే ఆలోచన. అధికారంలోకి రాకముందే మద్యం ద్వారా ఎలా డబ్బు సంపాదించాలో మాస్టర్ ప్లాన్ రెడీ చేసుకుని.. అధికారంలోకి రాగానే అమలు చేశారు. ప్రయివేటు దుకాణాలన్నింటినీ తొలగించి, ప్రభుత్వ దుకాణాల ముసుగులో మొత్తం చేతుల్లోకి తీసుకున్నారు. దుకాణాలన్నీ వైసీపీ నేతల బిల్డింగ్‌లలో పెట్టారు. అందులో పనిచేసిన ఉద్యోగులు వైసీపీ కార్యకర్తలే. పూర్తిగా నగదు లావాదేవీలు తప్ప అసలు ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లే లేవు. వినియోగదారులు అడిగిన మద్యం ఇచ్చేవారు కాదు. తాము తయారు చేసిన బ్రాండ్‌లను మాత్రమే అమ్మేవారు. ఆ బ్రాండ్ల తయారు చేసేది, రవాణా చేసేది వైసీపీ నేతలు. అమ్మేది వైసీపీ కార్యకర్తలు. ఇలా తయారీ దగ్గరనుండి అమ్మకం వరకు వైసీపీలే నడిపించారు. మద్యం విధానం వైసీపీ దోపిడీకి తెచ్చుకున్న పాలసీ అని, దాని ద్వారా ఇష్టానుసారం దోచుకున్నారని స్పష్టమైన ఆధారాలతో సిట్ విచారణ కళ్లకు కట్టింది.

మద్యం స్కామ్‌ను పకడ్బందీగా నిర్వహించిన విధానం చూసి తలపండిన దర్యాప్తు సంస్థల అధికారులే విస్మయం వ్యక్తం చేస్తున్నారు. తామే ఎప్పటికీ అధికారంలో ఉంటామన్న ఉద్దేశంతో పట్టపగలు నగ్నంగా సాగించిన దోపిడీ ఇది. ఈ మద్యం కుంభకోణంలో ఇప్పటికే చాలామంది పాత్రధారుల్ని ఆజ్ఞాతంలోకి పంపించారు. అందరినీ పట్టుకొచ్చే ప్రయత్నాలు చేస్తోంది సిట్. కానీ తాను పత్తిత్తుగా చెప్పుకొంటున్న స్కామ్ సూత్రధారిని కూడా పకడ్బందీగా ప్రజల ముందు దోషిగా నిలబెట్టాల్సిన అవసరం వుంది. అసలు సూత్రధారి తప్పించుకుంటే కష్టపడి సిట్ చేసిన దర్యాప్తునకు అర్థముండదు. ఇక్కడ ఒక్క ఆర్థికపరమైన దోపిడీ మాత్రమే కాదు. ప్రజల ఆరోగ్యాలను, కల్తీ మద్యాన్ని అధికరేట్లకు అమ్మి వారి జీవితాలను గుల్లచేసి కుటుంబాలను చిన్నాభిన్నం చేశారు. 2019-24 మద్య కాలంలో ప్రభుత్వం అమ్మిన కల్తీ మద్యం తాగి ఎంతమంది ఆరోగ్యాలను పాడు చేసుకున్నారో, ఎంతమంది విగత జీవులయ్యారో లెక్కలు కూడా ఉన్నాయి. ఇంత దోపిడీ దేశ చరిత్రలో ఎప్పుడూ జరిగి ఉండదంటున్నారు ప్రజలు. సిట్ దర్యాప్తు బృందం నిందితుల ఫోన్లనుంచి రిట్రీవ్ చేసిన వీడియోలలో, గదులనిండా డబ్బుల కట్టలు ఎలా పేర్చారో చూస్తే కళ్లు బైర్లు కమ్మకమానవు. దోపిడీ తన జన్మహక్కు అనుకునేలా సాగిన జగన్‌రెడ్డి పరిపాలనలో ఇప్పుడు పాపాల పుట్ట పగులుతుంది. ప్రజల ఆస్తులను, ప్రాణాలను, ఆరోగ్యాలను సైతం దోచేసిన లిక్కర్ స్కామ్ విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు బలంగా కోరుకొంటున్నారు తప్ప ఎవరు కక్ష సాధింపు అనడం లేదు. ఘోరమైన క్రిమినల్ నైజం జగన్ రెడ్డి ముఠాది. గతంలో చేసిన ఆర్థిక నేరాలలో, చేయించిన హత్యలలో ఏమి చేశారు? ఇప్పుడు జరిగిన మద్యం కుంభకోణంలో మాత్రం ఏమి చేస్తారు అని మద్యం మారీచుల ధైర్యం. కానీ ఆ కేసులతో పోలిస్తే ఈ లిక్కర్ స్కాం భిన్నమైనది. దీన్ని ఉపేక్షించడం సమాజానికి మంచిది కాదు.

ఐదేళ్లపాటు వివిధ రూపాల్లో ఇష్టానుసారం రాష్ట్రాన్ని, ప్రజలను దోచేసిన దొంగలను ప్రజలముందు దోషులుగా నిలబెట్టాల్సిన సమయమిదే. కానీ రాష్ట్రాన్ని దోచిన ఈ దొంగలేమీ ఆషామాషీ దొంగలు కాదు. మీడియా, సోషల్ మీడియాతో పాటు బలమైన ధనబలం ఉన్న దొంగలు. తాము దోచుకున్నదాంట్లో కొంత పడేసి అయినా బయట పడాలనుకునేవాళ్లు. గతంలోనే వీళ్ల నేరాలు ఖండాంతరాలలో వెలుగుచూశాయి. వాళ్లు ఇప్పటివరకు చేసిన నేరాలు ఇప్పటికీ విచారణ దశకు కూడా రాని ఆర్థిక నేరాలు, హత్యలవంటి కోర్టుల్లోనే మూలాన పడి వున్నాయి. మళ్లీ వారు చేసిన దోపిడీ తాలుకు కొత్త కేసులు తెరపైకి వచ్చాయి. బలమైన ఆధారాలు కళ్లముందు కనిపిస్తున్న సమయంలో.. ఎంతో శ్రమకోర్చి మద్యం కుంభకోణంలో సిట్ సేకరించిన ఆధారాల ఆధారంగా దొంగలను కఠినంగా శిక్షించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

- నీరుకొండ ప్రసాద్

# వైసీపీ సైకోల కుట్రలు ఛేదిద్దాం

- శృతి మించుతున్న విష ప్రచారం
- పెట్టుబడులను అడ్డుకునేందుకు కుట్రలు
- ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పినా మారని తీరు
- నీచ రాజకీయాలు, అబద్ధాలతో వైషమ్యాలు సృష్టికి పన్నాగం
- కోరలు పీకి పాతాళానికి తొక్కితేనే రాష్ట్రానికి పట్టిన పీడ వదులుతుంది
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధ్వజం



అమరావతి (చైతన్యరథం): ఏపీ పునర్నిర్మాణం దిశగా కొత్త పుంతలు తొక్కుతుంటే.. దిగ్విజయంగా జరుగుతున్న అభివృద్ధి యజ్ఞానికి అడుగడుగునా అడ్డుపడేందుకు వైసీపీ సైకో మూకలు కుట్రలు చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న మంచిని చూసి జీర్ణించుకోలేక విష ప్రచారం చేస్తున్నారు. ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పినా వారి తీరు మారడం లేదు. నీచ రాజకీయాలు, అబద్ధాలతో ఏదో రకంగా ప్రజల మధ్య వైషమ్యాలను సృష్టించేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి రాక్షస మనస్తత్వం కలిగిన సైకో దెయ్యాల కోరలు పీకి పాతాళానికి తొక్కాలి.. అప్పుడే రాష్ట్రానికి పట్టిన పీడ వదిలిపోతుందని పల్లా పేర్కొన్నారు.

**కోడిగుడ్డు మంత్రి మతిలేని మాటలు**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రభుత్వం త్రికరణశుద్ధిగా ముందుకు వెళుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు రాబట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్నారు. విజన్ –2047 లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. ఐదేళ్లపాటు గుడ్డులా పొదుగులో దాక్కున నేతలు, అసలు అభివృద్ధి అంటే ఏమిటో కూడా తెలియని వారు కూడా నేడు రాష్ట్ర అభివృద్ధిపై చీకటి రాజకీయం చేస్తున్నారు. ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ కూడా తేకుండా... ఇవాళ ఉత్తరాంధ్ర అభివృద్ధికి అడ్డుపడుతూ పడి పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. నాటి వైసీపీ పాలనలో.. ఇప్పుడే కోడి గుడ్డుపెట్టింది, పొదగడానికి సమయం పడుతుంది.. అంటూ ఒక కోడిగుడ్డు మంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రజలందరూ విన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు మంచి చేయడం మరచి.. నేడు పగిలిన గుడ్డునుండి వచ్చిన కోడి పిల్లలా మతిలేకుండా మాట్లాడుతున్నారని పల్లా మండిపడ్డారు.

**అవాస్తవాలతో తప్పుడు ఆరోపణలు**

నేడు సీఎం చంద్రబాబు కృషితో గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తుంటే.. వాటిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఇది రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేస్తున్న కుట్రలో భాగమే. వాస్తవాలను వక్రీకరించడం ఈ కోడిగుడ్డు నేతకు అలవాటుగా మారింది. 99 పైసలకు భూములు ఇచ్చారన్నది నిజమైతే నేను రాజీనామా చేస్తా అని మంత్రి లోకేష్ సవాల్ చేస్తే దానికి సమాధానం చెప్పే ధైర్యం లేక జగన్ మౌనం వహించాడు. ఇప్పుడూ అదే అంశాన్ని మళ్లీ లాగుతున్నారు. అంటే ప్రజలు అన్నీ మరిచిపోయారని వైసీపీ నేతలు భావిస్తున్నట్లుగా ఉంది. ఇప్పటికే 9 ఎస్ఐపీబీ సమావేశాల్లో దాదాపు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఖరారయ్యాయి. వీటి ద్వారా 5 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు సృష్టించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఒప్పందాల దశ దాటి అవి త్వరలోనే గ్రౌండ్ అయ్యే కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టి ఉంది. ఇవి జరిగితే మీకు మాట్లాడే అవకాశం కూడా ఉండదు. అందుకే ఇప్పుడే అరుస్తున్నారు. ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకాన్ని కలిగించే దిశగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. ఇది వైసీపీ నేతల అసహనానికి అసలైన కారణమని పల్లా వివరించారు.

ప్రతిపక్ష నేతల ఆరోపణల వెనుక ప్రజల మనోభావాలే గాక, పెట్టుబడుదారుల నమ్మకాన్ని దెబ్బతీయాలన్న కుట్ర స్పష్టంగా కనిపిస్తోంది. వైసీపీ హయాంలో "లిక్కర్ స్కాం", "సిలికాన్ స్కాం", "సాండ్స్ స్కాం" రూపాల్లో వేల కోట్ల రూపాయల అవినీతి బయట పడటంతో ప్రజల దృష్టి మళ్లించేందుకు సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనపై అనవసర విమర్శలు చేస్తున్నారు. ఇప్పుడు పిచ్చివాగుడు వాగుతున్న నేత నాడు వైసీపీ హయాంలో ఐటీ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించినవి హాట్ అండ్ ఫాస్ట్ ఫుడ్ షాపులే. అలాంటి నేతలు నేడు పరిశ్రమలపై మాట్లాడటమే శోచనీయం. సీఎం చంద్రబాబు నాయుడు దేశానికే తలమానికంగా నిలుస్తున్న టెక్ సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు కృషి చేస్తున్నారు. వైసీపీ బ్యాచ్ మాత్రం దిగజారుడు విమర్శలతో కేవలం ప్రచారం కోసం పాకులాడుతున్నారని పల్లా ధ్వజమెత్తారు.

**మంత్రి లోకేష్ సవాల్‌కు బదులేది?**

వాస్తవాల్ని వక్రీకరించి రాజకీయ లాభం కోసం వైసీపీ నేతలు దిగజారి మాట్లాడుతున్నారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడేవన్నీ అబద్ధాలే. ఎవరి మీదైనా, ఎక్కడైనా ఇష్టం వచ్చినట్టు తప్పుడు ఆరోపణలు చేయడమే రాజకీయం అనుకుంటున్నాడు. ఉర్సా కంపెనీ విషయం చూస్తే ఇది మరింత స్పష్టంగా అర్థమవుతుంది. ఉర్సాకు భూమి మార్కెట్ రేటుకే ఇచ్చారు. ఈ కంపెనీ అత్యాధునిక డేటా సెంటర్ల ఏర్పాటు లో పేరుపొందిన సంస్థ. ఆ సంస్థ వ్యవస్థాపకులందరూ ఆయా రంగాల్లో దిగ్గజాలే. వాళ్లే మీడియా ముందుకు వచ్చి తమ ప్రణాళిక వివరించారు. ఆ విషయం పై ఐటీ మంత్రి లోకేష్ అనేకసార్లు స్పష్టం చేశారు. 99 పైసలకు భూమి ఇచ్చామనే మీ ఆరోపణ నిజమైతే రాజీనామా చేస్తా అని సవాల్ చేస్తే జగన్ నుంచి సమాధానం రాలేదు. ఎందుకంటే ఆ ఆరోపణే అబద్ధం కాబట్టి. అమర్‌నాథ్ మాత్రం అదే అంశాన్ని మళ్లీమళ్లీ మాట్లాడుతూ ప్రజలే ఛీ కొట్టేలా వ్యవహరిస్తున్నాడని పల్లా దుయ్యబట్టారు.

**పరిశ్రమలను తరిమేసి పిచ్చి ప్రేలాపనలు**

నేడు చంద్రబాబు ఏం చేస్తున్నారో అందరూ కళ్లారా చూస్తున్నారు. రోజులో కనీసం 18 గంటలు ఆయన రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతూ నిరంతరం పనిచేస్తున్నారు. సింగపూర్ వంటి దేశాల్లో పెట్టుబడుల కోసం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో బహుళ జాతి సంస్థలు భయంతో రాష్ట్రం నుంచి వెళ్ళిపోయాయి. వాటాల కోసం బెదిరించి అపోలో టైర్స్ నుంచి హెచ్ఎస్‌బీసీ వరకు, చివరకు లులూ... అందరినీ పారిపోయేలా చేశారు. ఇప్పుడు మళ్లీ అదే కంపెనీలను తిరిగి రప్పించేందుకు చంద్రబాబు, లోకేష్‌లు కృషి చేస్తున్నారు. ఇప్పుడు రాష్ట్రం అభివృద్ధి దిశగా వెళుతోంది. త్వరలోనే పరిశ్రమలు కనిపిస్తాయి. ఉద్యోగాలు వస్తాయి. పెట్టుబడులు రావడం మొదలవుతుంది. చేసిన స్కామ్‌లను కప్పెంట్టేందుకు వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. లిక్కర్ స్కాం రూ. 3500 కోట్లు, సాండ్ స్కాం రూ. 2000 కోట్లు, సిలికాన్ స్కాం రూ.1200 కోట్లు. ఈ డబ్బులన్నీ ఎవరు.. ఏ విధంగా దోచుకున్నారో ఇప్పుడు విచారణలో బయటపడుతోంది. దుబాయ్‌లో వైసీపీ నేతలు డెన్‌ల్లో దాచినట్టు ఆధారాలతో బయటలకు వస్తోంది. వస్తున్నాయి. నిజాలు బయట పడుతుండటంతో.. బొబ్బట్లు, అప్పడాల మంత్రి నిస్సిగ్గుగా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడు. ఎప్పటికైనా నిజమే నిలబడుతుందని వైసీపీ నేతలు తెలుసుకుంటే మంచిది. వాస్తవాలను కప్పెట్టాలనుకోవడం సముద్రాన్ని పిడికిటిలో బిగించాలనుకునే మూర్ఖత్వమే అనే విషయాన్ని వైసీపీ నేతలు అర్థం చేసుకుంటే మంచిది అని పల్లా శ్రీనివాస్ హెచ్చరించారు.

# గవర్నర్‌ను కలిసింది వ్యక్తిగతమా? అధికారికమా?

- కలిసి ఏం మాట్లాడారు..ఎవరి మీద ఫిర్యాదు చేశారు?
- బయటకొచ్చి పాత్రికేయులకు వివరించలేదెందుకు?
- లిక్కర్‌లో బాధ్యులను చట్టానికి పట్టించండని కోరారా?
- బిగ్‌బాస్‌ను..తనను కూడా అరెస్టు చేయమని కోరారా?
- నిజం చెప్పడానికి ఎందుకంతగా భయపడుతున్నారు?
- విషపూరిత మద్యం అని చెన్నై ల్యాబ్ తేల్చింది కదా?
- అయినా కల్తీ మద్యాన్ని అమ్మించి వేలమందిని చంపారు
- తమ వారు శుద్ధపూసలని వెనకేసుకురావటం న్యాయమా?
- మీ దురుద్దేశం కారణంగానే అమాయకులు చనిపోయారు
- జగన్‌రెడ్డి, అవినీతి టీమ్‌పై మరో కేసు నమోదు చేయాలి
- డీజీపీ దర్యాప్తు చేయించి బాధ్యులను కఠినంగా శిక్షించాలి
- జగన్ అవినీతి ఆస్తులు రికవరీ చేసి బాధితులకు ఇవ్వాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి గవర్నర్‌ను కలిసింది వ్యక్తిగతమా? అధికారికంగానా? చెప్పాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు. టీడీపీ కేంద్ర కార్యాలయం లో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిట్ దర్యా ప్తు చేస్తున్న మద్యం కుంభకోణం కేసులో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి బాధ్యులు ఎంతటివారైనా చట్టానికి పట్టించండని గవర్నర్‌ను కోరారా? ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా గవర్నర్‌ను కలిసి మాట్లాడిన విషయం బయటి ప్రపంచానికి ఎందుకు తెలియజేయ లేదు? చెప్పకుండా ఉండడంలో మీ ఆంతర్యమేమిటి? మీడియా కేకలేస్తున్నా ఏమీ చెప్పకుండా తుస్సుమని వెళ్లిపోయారుందుకు? అని ప్రశ్నించారు. మీ హయాంలో సరఫరా చేసిన మద్యంలో విష పూరిత పదార్థాలున్నట్లు చెన్నైలోని ఎస్జీఎస్ ల్యాబ్ నిర్ధారించిన విషయం నిజం కాదా? విషపూరిత పదార్థాలున్నాయని నిర్ధారిస్తే ఆ మద్యాన్ని ఎలా అమ్మారు? ఆ విషపూరిత మద్యం తాగి వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. నీ ఐదేళ్ల పాలనలో నీవు సరఫరా చేసిన మద్యం తాగి 90,385 మంది కిడ్నీ రోగాలతో బాధపడుతు న్నారు. 29,369 మంది కాలేయ సమస్యతో బాధపడుతున్నారు. 12,663 మంది నరాల బలహీనతతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇంత మంది చావుకు కారకులయ్యారు. ఇంతమంది అనారోగ్యాల కు కారకులయ్యారు. కల్తీ మద్యంతో చావులకు కారణమైన జగన్ అండ్ కో అవినీతి టీమ్‌పై డీజీపీ ప్రత్యేక కేసు నమోదు చేసి దర్యా ప్తు చేయాలని కోరారు. కల్తీ మద్యం తాగితే చనిపోతారని జగన్ కు తెలుసు..అయినా దండుకునేందుకే కల్తీ మద్యం పోసి ఇంత మంది ప్రాణాలు తీశారు. అనేకమంది అవయవాలు కోల్పోయి దివ్యాంగులయ్యారు.. అందుకే జగన్‌పై, ఆయన అవినీతి టీమ్‌పై బీఎస్ఎస్ 105 కింద కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంట్ టు మర్డర్ కింద కేసు నమోదు చేయాలని కోరారు. మద్యం కుంభ కోణంలో దర్యాప్తు సిట్ చూసుకుంటుంది.. కల్తీ మద్యంతో చనిపో యిన, అంగవికలాంగులైన అంశంలో ప్రత్యేక కేసును డీజీపీ నమోదు చేయించి సమర్థులైన అధికారులతో దర్యాప్తు చేయించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జగన్ తన పార్టీ నాయకులతో గవర్నర్‌ను కలిశాక ఏం మాట్లాడారో తెల పకపోవడంలో మర్మమేమిటో? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. జగన్ గవర్నర్‌ను కలవడం అఫిషియల్ ట్రిప్పా లేక మాజీ ముఖ్యమంత్రి హోదాతో కలిశారా అని అనుకుంటున్నారు. జగన్ కు నిజాలు బహిర్గతం చేయడానికి ఎందుకంతగా భయపడుతు న్నారో తెలియడం లేదు. జగన్ తన టీంతో రాజ్‌భవన్‌ను చూడ్డా నికి వెళ్లినట్లుగా ఉంది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని క్షుణ్ణంగా దర్యాప్తు చేయమని గవర్నర్‌ను కోరారా? లేక బిగ్‌బాస్ అయిన తనను (జగన్‌ను) కూడా అరెస్టు చేయమని కోరారా? వైసీపీ.. అవినీతిలో పీకలదాక కూరుకుపోయి ఉంది. వంద కోట్ల లిక్కర్ స్కామ్‌కే కేజ్రి వాల్ ప్రభుత్వం కొట్టుకుపోయింది..అంతులేని లిక్కర్ స్కామ్ చేసిన వైసీపీ ఏం కావాలి? జే బ్రాండ్ మద్యంలో విషపూరిత పదార్థాలు న్నట్లు చెన్నైలోని ఎస్‌జీఎస్ ల్యాబ్ నిర్ధారించినప్పటికీ దయా, దాక్షి ణ్యాలు లేకుండా ఆ మద్యాన్ని అమ్మారు. వేలాదిమంది ఈ మద్యం తాగి నరాల వ్యాధి, తదితర వ్యాధులతో చనిపోయినా జగన్ మన సు కరగలేదు. జగన్ ప్రభుత్వం అనేకమంది నరాల బలహీనత, లివర్ చెడిపోవటానికి, కిడ్నీలు దెబ్బతినడానికి కారణమైంది. వేలా దిమంది చనిపోతే మా వారు శు ద్ధపూసలని జగన్ వారిని వెనకేసు కురావటం న్యాయమా? ధర్మమా? ఇంతమంది చావులు, కిడ్నీలు, కాలేయాలు దెబ్బతినడానికి జగన్ అవినీతి, అసమర్థ పరిపాలనే కారణం. అందుకే ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారు. జగన్ దురుద్దేశం కారణంగానే అమాయకులు చనిపోయారని డీజీపీ గుర్తించాలి. సిట్ దర్యాప్తు చేస్తున్నప్పటికీ దాంతో పాటు గవర్నర్ కూడా కల్పించుకుని కల్తీ మద్యం తగితే మనుషులు చస్తారని తెలి సి కూడా కల్తీ మద్యం అమ్మినందుకు జగన్ టీంకు శిక్ష వేయాలి. జగన్, టీమ్ పై విషపూరిత మద్యాన్ని సరఫరా చేసి చావులకు కార ణమైన వారిపై వేరుగా మరో కేసు నమోదు చేయాలి. బాధ్యులం దరినీ చట్టానికి పట్టించి వారిని అరెస్టు చేయాలని కోరారు. జగన్ కు జాలి, దయ లేదనడానికి ఇదే నిదర్శనం. జగన్ అవినీతి ఆస్తు లు రికవరీ చేసి మద్యం తాగి అవయవాలు దెబ్బతిన్న వారికి సహాయం చేయాలని కోరారు.

చైతన్యరథం

## పెట్టుబడుల కోసం..

# సీఎం చంద్రబాబు నిరంతర తపన

- అందుకోసమే సింగపూర్ పర్యటన
- పరిశ్రమలు వస్తుంటే కుళ్లుకుంటున్న వైసీపీ నేతలు
- అడ్డుకునేందుకు విషప్రచారంతో కుట్రలు
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి (చైతన్యరథం): దేశ, విదేశాలనుండి పెట్టుబడులను ఆకర్షించి రాష్ట్ర అభివృద్ధికి, యువతకు ఉద్యోగాల కల్పనకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తుంటే వైసీపీ నేతలు విషప్రచారంతో అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని రాష్ట్ర రవాణా యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో సోమవారం ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకొని పెట్టుబడులు, పరిశ్రమలు అనే మాటలే వినపడకుండా చేసి అధోగతిపాలు చేశారని ధ్వజమెత్తారు. పారిశ్రామికవేత్తల్లో తిరిగి విశ్వాసం, నమ్మకం కల్పించి రాష్ట్రానికి సీఎం చంద్రబాబు పరిశ్రమలు తెస్తుంటే వైసీపీ భవిష్యత్ చీకటిమయం అవుతుందనే భయంతో తాడేపల్లి ప్యాలెస్ నేతలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయి, శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయనే దురుద్దేశంతో పెట్టుబడులు రాకుండా చేసేందుకు జగన్ రెడ్డి కుట్రలు పన్నుతున్నాడు. ఆర్థికంగా దివాళా తీసిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపేలా పెట్టుబడులను ఆకర్షించడానికి ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, పారిశ్రామిక, ఎంఎస్ఎంఈ, ఎలక్ట్రానిక్స్ వంటి పాలసీలను తీసుకువచ్చి భూమి, విద్యుత్ వంటి రాయితీలను ప్రభుత్వం కల్పిస్తోంది. దాంతో ప్రపంచ ప్రఖ్యాత గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, రెన్యూ, మిట్టల్, ఎన్ఎస్ఆర్ వంటి ఎన్నో కంపెనీలు రాష్ట్రంలో రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయని మంత్రి మండిపల్లి తెలిపారు.

### భూ కేటాయింపులపై దుష్ప్రచారం

నాడు వైసీపీ హయాంలో తెచ్చిన పరిశ్రమలు ఏంటయ్యా అంటే బొబ్బట్లు, అప్పడాలు, తదితర చిరుతిళ్ల పరిశ్రమలు తెచ్చామని నిస్సిగ్గుగా చెప్పుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, హెచ్సీఎల్, ఐబిఎం, ఫిన్ టెక్, హెచ్ఎస్బీసి, లులూ గ్రూప్, బిఆర్ షెట్టి గ్రూప్, ఏపీపీ పేపర్ పరిశ్రమ, 17 కియా అనుబంధ సంస్థలు, అశోక్ లేల్యాండ్, అమర్ రాజా బ్యాటరీస్, తదితర కంపెనీలను బెదిరించి రాష్ట్రం నుండి తరిమేశారు. పెట్టుబడులు ఎన్నొచ్చాయి అని అడిగితే అప్పటి మంత్రి.. ఇప్పుడే పెట్ట గుడ్డు పెట్టింది. పొదగడానికి సమయం పడుతుంది.. అంటూ కోడిగుడ్డు కబుర్లు చెప్పారు. ఐదేళ్లపాటు వృథా మాటలతో కాలయాపన చేసిన వైసీపీ నేతలు నేడు అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు. రాష్ట్రానికి వస్తున్న కంపెనీలపైన బురద జల్లుతున్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు మినహా మరే ఇతర సంస్థలకు మేము ఎకరా రూ.99 పైసలకే ఇవ్వలేదు. కంపెనీలకు భూకేటాయింపులపై వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉర్సా డేటా సెంటర్‌కు ఎకరం రూ.55 లక్షలకు, ఐటీ ఆఫీస్‌కు ఎకరం రూ.కోటి చొప్పున కేటాయించామని మంత్రి మండిపల్లి స్పష్టం చేశారు.

### ఐదేళ్లలో ఒక్క కంపెనీకూడా తేలేదు

సీఎం చంద్రబాబు 2014-19 మధ్య కూడా అమెరికా, సింగపూర్, దక్షిణ కొరియా, యూకే, దావోస్, జపాన్ వంటి దేశాల్లో పర్యటించి రూ.65,327 కోట్ల విదేశీ పెట్టుబడులను తీసుకువచ్చి 14.7 శాతం వాటాతో ఎఫ్‌డీఐల్లో దేశంలోనే రెండో స్థానంలో ఏపీని నిలిపారు. ఐదేళ్ల జగన్ రెడ్డి అసమర్థ పాలన కారణంగా ఎఫ్‌డీఐల్లో దేశంలో ముందుండాల్సిన రాష్ట్రం రూ.6,808.20 కోట్లతో అట్టడుగుకు చేరింది. కోర్టు పర్మిషన్ తీసుకొని మరీ సతీసమేతంగా ప్రత్యేక విమానంలో దావోస్ పర్యటనకు పెట్టుబడుల కోసం అని చెప్పి ప్రజా ధనంతో జగన్ రెడ్డి ఫ్యామిలీ టూర్ వేశాడు. దావోస్, జర్మనీ, అమెరికా వంటి దేశాల్లో పర్యటనలు చేసి ఒక్క కంపెనీ, ఒక్క రూపాయి పెట్టుబడి కూడా తీసుకురాకుండా కేవలం ఫొటో షూట్లు, మీడియా ప్రచారాలకు మాత్రమే పరిమితం చేశారని మంత్రి మండిపల్లి ఎద్దేవా చేశారు.

### పెట్టుబడుల కోసమే..

పెట్టుబడుల ఆకర్షణ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ ప్రతిష్టను పెంచడమే ప్రధాన అజెండాగా సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన సాగుతోంది. ఫిన్‌టెక్, డిజిటల్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాల్లో ప్రపంచంలో పేరొందిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకురావాడమే లక్ష్యం. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనువైన వాతావరణాన్ని, వనరుల గురించి పారిశ్రామికవేత్తలకు వివరించటం ముఖ్య ఉద్దేశం. గతంలో దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరై అనేక దిగ్గజ కంపెనీలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆర్సెలార్ మిట్టల్, హెచ్ఎంఈఎల్, రెన్యూ పవర్, గూగుల్ క్లౌడ్, పెట్రోనస్, సిస్కో వంటి కంపెనీలు ఏపీలో పెట్టుబడులకు ముందుకు రావటం సీఎం దావోస్ పర్యటన ఫలితంగానే. జగన్ రెడ్డిలా విదేశాలకు వెళ్ళేది పబ్లిసిటీ కోసమో.. వ్యాపారాలను చక్కదిద్దుకోవడంకోసమో కాదు. పెట్టుబడులు తీసుకొచ్చి రాష్ట్ర ప్రగతిని ప్రపంచానికి మరోసారి చాటి చెప్పడం కోసమే చంద్రబాబు సింగపూర్ పర్యటన ఉద్దేశమని మంత్రి మండిపల్లి స్పష్టం చేశారు.

# ప్రజల అంగీకరిస్తేనే స్మార్ట్ మీటర్లు

- అధికారులకు మంత్రి గొట్టిపాటి స్పష్టీకరణ
- వ్యవసాయ మోటార్లకు బిగించేది లేదు
- పారిశ్రామిక, వ్యాపార అవసరాలకు మాత్రమే వినియోగం
- ప్రతి నియోజకవర్గంలోనూ 10,000 సోలార్ విద్యుత్ కనెక్షన్లు లక్ష్యం



విశాఖపట్నం (చైతన్యరథం): ప్రజల అంగీకారం లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించవద్దని అధికారులకు ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు. విశాఖపట్నంలో సోమవారం నాడు విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి.. ఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ శాఖ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పలు అంశాలకు సంబంధించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను ముందుగా విద్యుత్ శాఖ అధికారులు, రాజకీయ నాయకుల ఇళ్లకు బిగించి వాళ్లను రోల్ మోడల్‌గా చూపించి.. ప్రజలకు స్మార్ట్ మీటర్ల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు ఆమోదం లేని ఏ విషయం మీద అయినా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్లదని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్ల వినియోగానికి సంబంధించి కొందరు సోషల్ మీడియాలో లేనిపోని అపోహలు సృష్టించేలా ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. అధికారులు, రాజకీయ నేతల ఇళ్లకు బిగించిన తరువాత ప్రజలకు అవగాహన కలిగించి వారు కూడా స్మార్ట్ మీటర్లు వినియోగించేలా అధికారులు చొరవ చూపాలన్నారు. పారిశ్రామిక, వ్యాపార వర్గాలు, సంబంధిత అవసరాలకు మాత్రమే ప్రస్తుతం స్మార్ట్ మీటర్లను వినియోగించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించేది లేదని మరోసారి స్పష్టం చేశారు. ప్రజలపై ఎటువంటి భారం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయం సరఫరా చేయాలనే లక్ష్యంతో తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలోనూ సూర్యఘర్ ద్వారా 10,000 సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందించాలన్న లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.

### ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతం

ఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సరఫరాతో పాటు అంతరాయాలు, అవరోధాలు గురించి అధికారులను అడిగి మంత్రి గొట్టిపాటి తెలుసుకున్నారు. ఆర్డీఎస్ఎస్ పనులను వేగవంతం చేయాలని ఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వీతేజను ఆదేశించారు. ఆర్డీఎస్ఎస్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు స్థానిక కాంట్రాక్టర్ల సాయం తీసుకోవాలని సూచించారు. ఆర్డీఎస్ఎస్ పనులు మొదటి దశ పూర్తయితేనే, రెండో దశ నిధులు కోరేందుకు అవకాశం ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో లో ఓల్టేజ్ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డిమాండ్‌కు తగినట్లు విద్యుత్ సరఫరా ఉందని ఈ సందర్భంగా మంత్రికి అధికారులు తెలిపారు. ఈపీడీసీఎల్ పరిధిలోని 11 జిల్లాల్లోనూ వ్యవసాయానికి 9 గంటల నిరంతరాయ విద్యుత్‌ను అందిస్తున్నట్లు అధికారులు మంత్రి గొట్టిపాటికి వివరించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సీజీఎంలు, ఎస్ఈలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి బెయిల్ పిటిషన్ కొట్టివేత

**- లిక్కర్ స్కాంలో పరారీలో ఉన్న నిందితులపై నాన్ బెయిలబుల్ వారెంట్లు**



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి కోర్టులో చుక్కెదురైంది. మద్యం కేసులో ఆయన వేసిన బెయిల్ పిటిషన్‌ను విజయవాడలోని ఏసీబీ కోర్టు సోమవారం కొట్టివేసింది. మరోవైపు మద్యం ముడుపుల కేసులో పరారీలో ఉన్న నిందితులపై నాన్‌బెయిలబుల్ అరెస్టు వారెంట్లు జారీ అయ్యాయి. పరారీలో ఉన్న 12 మంది అరెస్టుకు వారెంట్ జారీ చేయాలని సిట్ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం.. వారి అరెస్టుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో అవినాష్‌రెడ్డి, పురుషోత్తం, అనిరుధ్ రెడ్డి, షేక్ సైఫ్, ఈశ్వర్ కిరణ్‌కుమార్ రెడ్డి, బొల్లారం శివ, రాజీవ్ ప్రతాప్, సహా పలువురు నిందితులుగా ఉన్నారు.

# బీసీ సంక్షేమ హాస్టళ్లలో ప్రవేశాలు పెంచాలి

**- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

తూర్పునాయుడుపాలెం (చైతన్యరథం): ప్రకాశం జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టల్లో అడ్మిషన్లు పెంచాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సూచించారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్.నిర్మల జ్యోతి సోమవారం నాడు జిల్లాలోని తూర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి డా. స్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంక్షేమం, హాస్టళ్లలో ప్రవేశాల పెంపు, తదితర అంశాలపై ఆమెతో మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ... సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. జిల్లాలోని బీసీ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై దృష్టి పెట్టాలని మంత్రి డా.స్వామి సూచించారు.



# అర్హులైన ప్రతి పేదకు పక్కా ఇల్లు

- కైకలూరు గ్రీన్ విలేజ్‌లో నిర్మాణాలు పూర్తి చేస్తాం
- గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
- గత ప్రభుత్వంలో అక్రమార్కులపై చర్యలు: అనిత



ఏలూరు/కైకలూరు(చైతన్యరథం): కైకలూరు సీఎన్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణాలు, ఇళ్ల పట్టాలు, ఇతర సమస్యలపై గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్ సంయుక్తంగా అధికారులతో సమీక్షించా రు. నియోజకవర్గంలో మండలాలు వారీగా ఇళ్ల నిర్మాణాలు, ఇళ్ల స్థలపట్టాలు, ఇతర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. మంత్రి కొలుసు పార్థ సారథి మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే నాలుగేళ్లలో అర్హతగల ప్రతి పేదవానికి పక్కా ఇల్లు నిర్మించాల న్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కైకలూరు గ్రీన్ విలేజ్, కలిదిండి, మండ వల్లి మండలాల్లోని లే అవుట్లలో సమస్యలపై సమీక్ష నిర్వహించారు. తొలుత కైకలూరు గ్రీన్ విలేజీని సందర్శించి అక్కడ అభివృద్ధికి నోచుకోక అస్తవ్య స్థంగా ఉన్న ప్రధాన రహదారులతో పాటు అంత ర్గత రహదారుల సమస్య, తాగునీటి సమస్య, విద్యుత్తు వంటి మౌలిక సమస్యలను స్వయంగా పరిశీలించినట్లు చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో అర్హత కలిగిన మిగిలిన ప్రతి పేదవానికి అర్బన్‌లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు చొప్పున నివేశన స్థలాలు మంజూరు చేసి రూ.2.50 లక్షలు చొప్పున మంజూరు చేస్తుందని తెలిపారు. అద నంగా బీసీలకు, ఎస్సీలకు రూ.50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ.75 వేలు నుంచి రూ.1 లక్ష చొప్పున అదనంగా నిధులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారన్నారని తెలిపారు. స్వంతంగా ఇళ్లు నిర్మించుకునే లబ్దిదారులకు రూ.1 లక్ష వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. కైకలూరు గ్రీన్ విలేజ్లో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లను త్వరితగతిన కొత్త కాంట్రాక్ట రుతో నిర్మాణాలు పూర్తి చేస్తామని, అందుకు కావాల్సిన నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. గ్రీన్ విలేజ్లో రోడ్లు, విద్యుత్తు, తాగునీరు వంటి ప్రధాన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో గృహ నిర్మాణాల్లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిగిందని, దాని ఆధారంగా బాధ్యులపై చర్యలు కూడా ఖచ్చితంగా తీసుకుంటామని తెలిపారు.

**అక్రమార్కులను శిక్షిస్తాం**

హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లే దమ్ము ఒక కూటమి నాయకులకే ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో అక్రమ అరెస్టులు తప్ప సంక్షేమం, అభివృద్ధి కాన రాలేదన్నారు. అలాగే గత ప్రభుత్వంలో దోపిడీలకు, అక్రమాలకు పాల్పడిన ప్రతిఒక్కరినీ శిక్షిస్తామని, సంక్షేమ పథకాల అమలుతో పాటు అక్రమార్కులపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కైకలూరు నియోజకవర్గంలో 'డాగ్ ట్రైనింగ్ సెంటరు' ఏర్పాటుకు కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో రక్షిత తాగునీటి సమస్య పరిష్కారానికి ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, రూ.2.40 కోట్లతో డ్రెయినేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. అలాగే కైకలూరు గ్రామ పంచాయతీ సమస్యను రెండు మూడురోజుల్లో పరిష్కరిస్తామని, తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలకు పరిష్కారం చూపుతామని అన్నారు. నియోజకవర్గంలో పక్కాగృహ నిర్మాణ వ్యవస్థపై పూర్తిగా అసంతృప్తి ఉందని, కైకలూరు గ్రీన్ విలేజీ రూ.200 కోట్లు ఖర్చుపెట్టినా లబ్ది దారులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారన్నారు. లబ్ధిదారుల ఎంపికలోనూ తప్పులు జరిగాయని పేర్కొన్నారు. ఇంకా పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ఏపీ గృహ నిర్మాణ ఎండీ ఎం.శివప్రసాద్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఫెర్టిలిటీ సెంటర్లపై సమగ్ర నివేదిక

*- వైద్య మంత్రి సత్యకుమార్ ఆదేశం*



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో సంతానోత్పత్తి సేవలందిస్తున్న పలు కేంద్రాలు (ఫెర్టిలిటీ సెంటర్స్) పనితీరును క్షుణ్ణంగా పరి శీలించి వివిధ అంశాలకు సంబంధించి ఒక సమగ్ర నివేదికను అందించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధి కారులను ఆదేశించారు. హైదరాబాద్ కేంద్రంగా సంతానోత్పత్తి సేవలందిస్తున్న సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాలకు పాల్పడినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో మంత్రి ఈ ఆదేశాలిచ్చారు. జిల్లాస్థాయిలో ఆసుపత్రుల స్థాపనకు డీఎంహెచ్ఓలు అనుమతులు మంజూరు చేస్తారు. తదనంతరం నిర్వహణ నియమాల మేరకు పనిచేసే విషయాన్ని కూడా వారే పర్యవేక్షించి ఉల్లంఘించే ఆసుపత్రులపై తగు చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. అధికారిక సమాచారం మేరకు రాష్ట్రంలో పనిచేస్తున్న సంతానోత్పత్తి కేంద్రాల సంఖ్య, గూగుల్ ద్వారా వెతికినప్పుడు వచ్చిన ఫెర్టిలిటీ సెంటర్ల సంఖ్యలో వ్యత్యాసమున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో డీఎంహెచ్‌వోలు మొత్తం ఎన్ని కేంద్రాలకు అనుమతులిచ్చారు, అనుమతులు లేకుండా ఎన్ని పనిచేస్తున్నాయి, 2024-25లో ఆయా జిల్లాల్లో ఎన్ని కేంద్రాలను పరిశీలించారు, లైసెన్స్ లేకుండా పనిచేస్తున్న కేంద్రాలు ఎన్ని తేలాయి, ఆయా ఫెర్టిలిటీ సెంటర్ల పని తీరుపై ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, వాటిపై ఏమి చర్యలు తీసుకు న్నారు.ఎన్ని కేంద్రాలకు అనుమతులు నిరాకరించారు, నియమాల మేరకు సెంటర్లు పనిచేసేలా చూడటానికి ఏమి చర్యలు చేపట్టారు అనే అంశంపై సమగ్ర నివేదికను అందించాలని మంత్రి ఆదేశించారు. సోమవారం ఎన్‌టీఆర్ జిల్లా డీఎమ్‌హెచ్ఓ విజయవాడలో పనిచేస్తున్న యూనివర్సల్ హెల్త్ కేర్ సెంటర్‌పై తమ బృందంతో కలసి తనిఖీకి వెళ్లగా ఆ కేంద్రం మూసి ఉన్నట్లు డీఎంహెచ్‌వో సుహాసిని మంత్రి కార్యాలయానికి తెలిపారు. అక్రమాల ఆరోపణలతో అరెస్ట్ అయిన డాక్టర్ నమ్రత పేరిటనే యూనివర్సల్ ఫెర్టిలిటి సెంటర్ మంజూరు అయిందని తెలిపారు. తనిఖీ సమయానికి ఈ సెంటర్ సిబ్బంది ఎవరు లేకుం డా మూసి ఉండటం అనుమానాలకు దారి తీస్తుందని, ఈ అంశా న్ని సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు చేపడతామని వివరించారు.

# సీబీఎన్ బ్రాండ్‌తో రాష్ట్రానికి పెట్టుబడులు



- పరిశ్రమలతో ఉద్యోగాల కల్పనే ధ్యేయం
- జగన్‌రెడ్డి పాలనతో రాష్ట్రం వెనుకబాటు
- కంపెనీలు తేకపోగా ఉన్న వాటిని వెళ్లగొట్టారు
- నేడు పరిశ్రమలను తెస్తుంటే వారికి కడుపు మంట
- నాడు దావోస్ వెళ్లి జగన్‌రెడ్డి చేసింది ఏమిటి?
- ఏం తెచ్చారంటే నాటి మంత్రి నోరు మెదపరే
- భూ కేటాయింపులపై జేగ్యాంగ్ చర్చకు సిద్ధమా?
- బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ ఎన్.విజయ్‌కుమార్

మంగళగిరి (చైతన్యరథం): కోడి గుడ్లు పెట్టిన వెంటనే పొదు గుతుందా అని ప్రశ్నించిన నాటి పరిశ్రమల శాఖ మంత్రి గుడి వాడ అమర్నాథ్‌ను గత ఐదేళ్ల పాలనలో తెచ్చిన కంపెనీలు ఏమిట ని ప్రశ్నిస్తే మాత్రం నోరు మెదపరు.. నాడు పెట్టుబడుల కోసం దావోస్‌కు వెళ్లిన జగన్‌రెడ్డి చేసింది ఏమిటి? అని బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ ప్రశ్నించారు. ఆల్ప్స్ పర్వతాల్లో సేదతీరటం కాదా? రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురాక పోగా.. ఉన్న కంపెనీలను కూడా తరిమికొట్టి.. దేశంలో ముందుండాల్సిన రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిన చరిత్ర వైసీపీది అని మండిప డ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పారి శ్రామిక వేత్తలు నేడు సీబీఎన్ అనే బ్రాండ్ చూసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నారని తెలిపారు.

**భూ కేటాయింపులపై చర్చకు సిద్ధమా?**

గత ఐదేళ్ల జగన్‌రెడ్డి అసమర్థ పాలనతో దేశంలో ముందు ఉండాల్సిన రాష్ట్రం కేవలం రూ.6,800 కోట్ల ఎఫ్‌డీఐతో అట్టడు గు స్థాయికి చేరింది. ఐబీఎమ్, అశోక్ లైల్యాండ్, ఫిన్ టెక్, లూలూ వంటి అనే కంపెనీలు జగన్ పాలనలో రాష్ట్రాన్ని వీడి పారిపోయాయి. భూ కేటాయింపులపై వైసీపీ నేతలు చేస్తున్న అబ ద్ధాలకు సమాధానం చెప్పకుంటే.. ప్రజలు నిజం అనుకుంటా రు. ఏడాదిగా మేము కేటాయించిన ప్రతి భూ కేటాయింపుకు ఒక పాలసీ ఉంది. క్యాబినెట్‌లో చర్చించి అనుమతిం చాకే భూ కేటా యింపు పాలసీని అమలు చేస్తున్నామని వివరించారు. సౌకర్యాలు కల్పించి పరిశ్రమల నెలకొల్పేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే.. వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి మేము స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు వస్తే.. గతంలో మీరు చేసింది ఏమిటి? మేము చేసిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేపర్లను సెంట్రల్ గవర్నమెంట్‌కు చూపించ డం కాదా? ఈ పాలసీలను కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అను గుణంగా మేము ఏర్పాటు చేస్తున్నాం. కంపెనీల ఏర్పాటు కోసం అందుకే తక్కువ ధరలకు భూములు ఇస్తున్నాం. మీ మాదిరి పనికి మాలిన సమ్మిట్‌లు పెట్టి పనికిమాలిన పనులు చేయడం లేదు. ప్రోత్సాహకాలు ఇస్తేనే కంపెనీలు వస్తాయి. మనం ఇవ్వకపోతే మరో రాష్ట్రం ఇస్తుంది. కంపెనీలు అక్కడికి వెళతాయి. గత ఐదేళ్లు 70 నుంచి 80 శాతం గ్రోత్‌తో దేశం ముందుకు వెళు తుంటే.. మీ పాలనలో రాష్ట్రం ఎందుకు వెనుకబడిపోయింది.. ఎందుకు ఎఫ్‌డీఐలు రాలేదు? పచ్చళ్లు, అప్పడాలు, బొబ్బట్ల కంపెనీల కోసం ట్రై చేసిన అమర్నాథ్‌కు ఇలాంటివి అసలు తెలియదు. నేటి యువతకు పెద్దఎత్తున ఉద్యోగాల కల్పన కోసం స్కిల్ డెవలప్‌మెం ట్ సెంటర్ల ద్వారా ట్రైనింగ్ ఇస్తున్నాం. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రొసెసింగ్, క్లీన్ ఎనర్జీ వంటి అనేక పాలసీలను ప్రకటించాం... కావాలంటే వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇన్ని ఇస్తున్నాం కాబట్టే ప్రపంచ ప్రఖ్యాత సంస్థలైన గూగుల్, టీసీఎస్, ఆర్సెల్లార్ మిట్టల్ లాంటి గొప్ప గొప్ప కంపెనీలు ఏపీకి వస్తున్నాయి. రూ. 9 లక్షల 50 వేల కోట్లు ఎంఓయూలు కుదుర్చుకున్నాం. దీంతో పెద్దఎత్తు న ఉద్యోగాలు రానున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఉర్సా డేటా సెంటర్‌కు ఎకరా రూ.50 లక్షలకు ఇచ్చాం. టీసీఎస్‌కు మాత్రమే రూ.99 పైసలకు ఇచ్చాం.

**చంద్రబాబు కంపెనీలు తెస్తున్నారు**

మీ పాలనలలో అశోక్ లేలాండ్ లాంటి ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రాన్ని వీడి వెళ్లిపోయాయి.. ఒక్క రోజైనా మీరు వారి వద్దకు వెళ్లి ఎందుకు వెళ్తున్నారు అని అడిగారా? మేము అధికారంలోకి వచ్చాక అశోక్ లేలాండ్ పక్క రాష్ట్రాల్లో తయారు చేస్తున్న బస్సుల కు ఇక్కడ బాడీలు కడుతున్నారు. ఎముకలు గడ్డ కట్టే చలిలో కూడా వందల మంది పారిశ్రామికవేత్తలతో మీటింగ్‌లు పెట్టి.. 163 కంపెనీలతో ఎంఓయులు కుదుర్చుకున్నారు చంద్రబాబు. రాష్ట్రంలో పెద్ద పెద్ద కంపెనీలు పెట్టాలంటే భూములు ఇవ్వాలి.. భూములు ఇవ్వకుంటే పరిశ్రమలు ఎక్కడ పెడతారు? మీ ఐదేళ్ల పాలనలో మీరు తెచ్చిన ఒక్క పెద్ద కంపెనీ పేరు చెప్పండి.? దొంగ సోలార్ ఒప్పందాలు కాకుండా ఎన్ని ఎంఓయూలు చేసుకున్నా రో చెప్పండి? వైజాగ్‌లో చేసుకున్న సోలార్ ఎంఓయూలలో మీ వాటా కింద డబ్బులు తీసుకుంది వాస్తవం కాదా? లూలూపై గుడివాడ అమర్నాథ్ బుర్రలేకుండా మాట్లాడుతున్నాడు. మాల్స్ ఎవరైనా టౌన్‌లో కడతారా..ఊరు బయటకు కడతారా? అని ప్రశ్నించారు.

**కంపెనీలు కళ్లకు కనిపించడం లేదా?**

ఐదు వేల కోట్లతో ఎల్జీ ఎలక్ట్రానిక్స్‌ను శ్రీ సిటీలో మంత్రి లోకేష్‌బాబు ఓపెన్ చేశారు. ఇది మీ కళ్లకు కనిపించలేదా? నాయుడుపేటలో రూ.3,700 కోట్లతో ఫిలిప్స్ కార్బన్ బ్లాక్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. కోరమాండల్ సిమెంట్ రూ.1,539 కోట్లతో 750 మందికి ఉద్యోగాలతో కంపెనీ స్టార్ట్ చేయబోతున్నా రు. వరుణ్ హాస్పిటాలిటీ వైజాగ్‌లో శంకుస్థాపన చేశారు. ఓర్వక ల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్, మధురవాడలో యూనిటీ మాల్‌ను దేశ ప్రధానిమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బ్లూ స్టార్, రాంకో సిమెంట్స్, రైమాన్స్ వంటి కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయి.. ఇవి మీ కళ్లకు కనిపించడం లేదా? మీ ఐదేళ్ల పాలనలో ఇన్ని కంపెనీల పేర్లయినా చదివారా? మీరు చేయలేరు. పక్కన వారు చేస్తుంటే ఓర్చుకోలేరు. అమరావతి దేశం లోనే క్వాంటం టెక్నాలజీకి కేంద్రంగా మారుతోంది. దీనికోసం ఐబీఎం, టీసీఎస్, ఎల్అండ్‌టీ సంస్థలతో ఒప్పందం కుదు ర్చుకుంది. 2026 జనవరి నుంచి కార్యకలాపాలు ప్రారంభమ వుతాయి. ఇది వైసీపీ నేతలకు కనిపించడంలేదా? ఇకనైనా వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. చేయడం చేతగాక చేసే వారిపై విమర్శలు చేయడం మీ దగుల్బాజీ తనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.

చైతన్యరథం

# వంశధార ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు

- కాలువల్లో సజావుగా పారుదలకు తాత్కాలిక సిబ్బంది
- శివారు ప్రాంతాలకు సైతం సాగునీరు అందించాలి
- ఇరిగేషన్ అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం



నిమ్మాడ(చైతన్యరథం): జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వంశధార ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు అందేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుగారు ఆదేశించారు. ఈ మేరకు నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఇరిగేషన్ అధికారుతో అత్య వసర సమావేశం నిర్వహించారు. వంశధార ఎడమ కాలువా పరిధిలో ఉన్న ఎత్తిపోతల పథకాల ద్వారా నీటి సరఫరాను తాత్కాలికం గా నిలుపుదల చేయలని సూచించారు. శివారు ప్రాంతాలకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధానంగా పలాస, మేఘవరం, టెక్కలి, నందిగాం మండలాల పరిధిలో ఉన్న శివారు ఆయకట్టుకు నీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం గొట్టా బ్యారేజీ నుంచి ఎడమ కాలువ ద్వారా అందిస్తున్న 1600 క్యూసెక్కుల నీరుకు అదనంగా మరో 200 పెంచాలని సూచించారు. ఎడమ కాలువ ఆయకట్టులో పరివాహక ప్రాంతాల్లో ఉన్న మండలాలకు మినహాయించి ముందుగా దిగువ ఆయ కట్టు కు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం నారు మళ్లు సిద్ధంగా ఉన్న ప్రాంతాల్లో రైతులు నాటులు నాటు వేసేందుకు వీలుగా నీరు అందించాలని చెప్పారు. ఆ దిశగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. మరో వైపు కాలువలు గండ్లు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నీటిని సజావుగా వెళ్లేందుకు పర్యవేక్షించేందుకు తాత్కాలిక సిబ్బందిని నియమించుకోవాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని చెప్పారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వంశధార ప్రాజెక్టు చైర్మన్ అరవల రవీంద్ర, ఇరిగేషన్ అధికా రులు స్వర్ణకుమార్, బి.శేఖర్, మన్మథరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలతో తహసీల్దారు, ఎస్సై కుమ్మక్కు

- భూసమస్య పరిష్కరించమని కోరితే దందా
- గ్రీవెన్స్‌లో బాధితురాలి ఫిర్యాదు



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటే శ్వరరావు, బ్రాహ్మణసాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్ అర్జీలు స్వీకరించారు. అనంతపురం టౌన్‌లో ఉండే మాధవరెడ్డి ఆయన కుమారుడు విజయ్‌లు తన వద్ద అప్పుగా రూ.10 లక్షలు డబ్బులు తీసుకుని నకిలీ చెక్కులు ఇచ్చి మోసం చేశారని శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం చెన్నేపల్లి గ్రామానికి చెందిన ఎం.రామిరెడ్డి ఫిర్యాదు చేశారు.

**వైసీపీ నేతలతో తహసీల్దారు, ఎస్సై కుమ్మక్కు**

భూ సమస్యను పరిష్కరించమనిపై అధికారులకు అర్జీ పెడితే స్థానిక వైసీపీ నాయకులతో తహసీల్దారు, ఎస్సై కుమ్మక్కై తమను ఇబ్బంది పెడుతున్నారని అల్లూరి జిల్లా అనంతగిరి మండలం చిలకలగెడ్డ గ్రామానికి చెందిన పి.గౌరి ఫిర్యాదు చేశారు. దయచేసి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన భూ సర్వేలో తన భూమి ని తనకు కాకుండా చేశారని నెల్లూరు జిల్లా కోవూరు మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన వై.పెంచల నర్సయ్య ఫిర్యా దు చేశారు. దయచేసి తన భూమిని తన పేరుతో ఆన్‌లైన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

**రిటైర్డ్ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి**

ఇంటి పన్నులు, కుళాయి పన్నులు వసూలు చేసి పంచా యతీకి కట్టకుండా దుర్వినియోగం చేసి రిటైర్డ్ అయిన పంచా యతీ కార్యదర్శి సుబ్బారాయుడిపై చర్యలు తీసుకోవాలని కర్నూ లు జిల్లా ఓర్వకల్లు కు చెందిన మద్దికుంట రాంభూపాల్‌రెడ్డి గ్రీవెన్స్ ఫిర్యాదు చేశాడు. తమ వద్ద రూ.33,48000 డబ్బులు తీసుకుని ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయకుండా జాగర్లమూడి శ్రీనివాస రావు ఇబ్బంది పెడుతున్నాడని గుంటూరు జిల్లా గుంటూరుకు చెందిన కొలగాని శివరామకృష్ణ ఫిర్యాదు చేశారు. అతనిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని అభ్యర్థించారు.



# సంక్షేమ పాలనపై సైకోల కుట్రలు ఛేదిద్దాం

- కూటమి అభివృద్ధిని ప్రజలకు వివరిద్దాం
- కుంభకోణాల వైసీపీ విషప్రచారం తిప్పికొడదాం
- ప్రభుత్వానికి ప్రజలే బ్రాండ్ అంబాసిడర్లు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర




పలాస(చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు పథకంతో ప్రజలకు మనం చేసిన మంచిని వివరించడానికి సువర్ణ అవకాశమని గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పలాస నియోజకవర్గంలో ఎమ్మెల్యే గౌతు శిరీష ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. గత ఐదేళ్లు శిరీషపై వైసీపీ నేతల అరాచక త్వంపై ప్రతి మహిళ కన్నీరు కార్చారు. తాత, తండ్రి పోరాట స్ఫూర్తి శిరీషలో కనిపిస్తోంది. ఎన్ని రకాలుగా వేధించినా.. తెగించి పోరాడి నిలబడ్డారు. మనం చేసే మంచి, అభివృద్ధిని ప్రతిఒక్కరూ ప్రజల్లోకి వెళ్లి వివరించాలి. పచ్చి అబద్ధాన్ని నిజం అని నమ్మించే కుట్రలకు జగన్‌రెడ్డి తెరలేపాడు. గత ఐదేళ్లు ఎదుర్కొన్న అరాచ కాలను ప్రజలకు గుర్తు చేయడంతో పాటుగా మనం ఏడాది కాలంలో చేసిన మంచిని వివరించాలని పిలుపునిచ్చారు.

**పెట్టుబడులు పెట్టొద్దంటూ జగన్‌రెడ్డి కుట్రలు**

ఏడాది కాలంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల కోసం పర్య టిస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధి కోసం మనం ప్రయత్నిస్తుంటే.. ఏపీలో పెట్టుబడులు పెట్టొద్దు అంటూ జగన్‌రెడ్డి 200కి పైగా లేఖలు రాశారు. జగన్ పాలనలో రాష్ట్రం నుంచి తరిమేసిన కంపెనీలన్నీ ఏపీకి తిరిగి వస్తున్నాయి. గతంలో 50 వేల కోట్ల పెట్టుబడికి ముం దుకు వచ్చిన సింగపూర్ కంపెనీలు..జగన్‌రెడ్డి అరాచకంతో ఏపీకి రావాలంటే భయపడుతున్నారు. ప్రజల్లో కూటమి పాలనపై వస్తు న్న స్పందన చూసి ఓర్వలేక జగన్ అడ్డమైన ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. లిక్కర్ స్కాం, ఇసుక స్కాం లాంటివి బయటకు వస్తుండటంతో తన మీడియాను అడ్డం పెట్టుకొని బురద జల్లెం దుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. మూలపేటలో పోర్టు నిర్మి స్తున్నాం..పలసలో కార్గో విమానాశ్రయం ఏర్పాటు చేయబోతు న్నాం. అభివృద్ధి కారణంగా వచ్చే ఉద్యోగాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రతి ఇంట్లో ఒక ఉద్యోగి ఉండటం కాదు.. పారిశ్రామిక వేత్త ఉండేలా ఎంఎస్ఎంఈ పథకాన్ని విని యోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# స్వచ్ఛంద కార్యక్రమంగా పీ4 పథకం

- ఎవరూ ఎవరినీ బలవంతం చేయడం లేదు
- ఏపీ పునర్నిర్మాణం దిశగా పెద్ద అడుగు
- స్వర్ణాంధ్ర పీ-4 ఫౌండేషన్ వైస్‌చైర్మన్ కుటుంబరావు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర పునర్నిర్మాణానికి దిశానిర్దేశ కుడిగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఉగాది పర్వదినాన పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్ పార్టనర్‌షిప్ ప్రోగ్రాం)ను ఘనంగా ప్రారంభించారు. ఈ పథకం ద్వారా సమాజంలో ఆర్థికంగా బలంగా ఉన్న వారు స్వచ్ఛందంగా అట్టడుగునున్న కుటుంబాలు, వ్యక్తులు, గ్రామాల అభివృద్ధిలో తోడ్పడే అవకాశం కల్పిస్తుంది. ఎవరూ ఎవరినీ బలవంతం చేయడం లేదని స్వర్ణాంధ్ర పీ-4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ కుటుంబరావు తెలిపారు. పీ4 పథకం స్వచ్ఛంద కార్యక్రమని చెప్పారు.

**పీ4 పథకం లక్ష్యం**

సమాజంలో ఎవరైతే బాగా ఆర్థికంగా బలంగా ఎదిగారో, వారు అట్టడుగున ఉన్న బడుగు వర్గాలకు సహాయం అందిస్తే అసమానతలు తొలగి సమాజంలో సమానత్వం నెలకొంటుంది. ప్రతిఒక్కరూ వెల్తీ, హెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ పౌరులుగా జీవిం చగలుగుతారు. ఈ ఉద్దేశంతో ప్రభుత్వం ఒక సర్వే నిర్వహించి ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాల్సిన కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించింది. సహాయం చేయగల సామర్థ్యం ఉన్నవారిని మార్గదర్శకులుగా గుర్తించి నమోదు చేసింది. ఈ పథకం పూర్తిగా వాలంటరీ, అంటే స్వచ్ఛందమే. ఎవరూ ఎవరినీ బలవంతంగా ఇందులో చేర్చడం లేదు.

**పీ4పై ఆరోపణలు అవాస్తవం**

ఇటీవల కొన్ని విపక్షాలు, కొంతమంది వ్యక్తులు పీ4 పథ కంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. డీఈవో (డిస్ట్రిక్ట్ ఎడ్యుకేష న్ ఆఫీసర్), హెడ్ మాస్టర్లు, టీచర్లను మార్గదర్శకులుగా ఎన్‌రో ల్ కావాలని ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలు అవాస్తవం. ఎటు వంటి అధికార ఆదేశాలు విడుదల కాలేదు. ఎవరికి ఇష్టమైతే వారు మాత్రమే ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవచ్చు. ఇలాం టి మంచి కార్యక్రమంలో అవాస్తవాలకు తావు ఇవ్వొద్దు. ఎవరై నా బలవంతం చేస్తే దయచేసి సంబంధిత అధికారులకు లేదా ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

**మార్గదర్శకులకు ఆదర్శం సీఎం చంద్రబాబు**

ఇప్పటికే 50,000 మందికి పైగా మార్గదర్శకులు స్వచ్ఛం దంగా నమోదు అయ్యారు. 6 లక్షల బంగారు కుటుంబాలు గుర్తించబడ్డాయి. మార్గదర్శకులు కూడా వారిని దత్తత తీసుకుం టున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు 250 కుటుం బాలను దత్తత తీసుకుని పీ4 పథకానికే ఆదర్శంగా నిలిచారు. భారతదేశం ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా, ప్రపంచ స్థాయిలో బిలియనర్లు ఎదుగుతున్న దేశంగా గుర్తింపు పొందుతోంది. అధిక శాతం బిలియనర్లు మన దేశస్థు లే. అయితే వారితో పాటు అట్టడుగున ఉన్నవారిని ఆర్థికంగా, సామాజికంగా మెరుగుపరచాల్సిన బాధ్యత ఆ బిలియనర్ల బాధ్య త. ఇందుకే ప్రభుత్వం వారిని స్వచ్ఛందంగా ఈ పథకంలో భాగం కావాలని కోరుతోంది. అలాగే పీ4 పథకంలో పాల్గొంటున్న అన్ని ప్రభుత్వాధికారులు కూడా దీన్ని వాలంటరీ ప్రోగ్రా మ్‌గా మాత్రమే చూడాలని, ఎటువంటి బలవంతం లేకుండా పని చేయాలని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

# బీసీ హాస్టళ్లలో 'ఫ్రెషర్స్ డే' వేడుకలు



## వచ్చే నెల 6 నుంచి మూడు రోజులపాటు - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడి

అమరావతి (చైతన్యరథం): బీసీ హాస్టళ్లలో విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేయడంతో పాటు వారి మధ్య స్నేహ పూర్వక వాతావరణం కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. వచ్చే ఆగస్ట్ 6, 7, 8 తేదీల్లో మూడ్రోజుల పాటు బీసీ హాస్టళ్లలో ఫ్రెషర్స్ డే నిర్వహించనున్నట్లు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇప్పటికే బీసీ హాస్టళ్లలో అడ్మిషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకుందన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు ముగించాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను ఆదేశించామన్నారు. అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే 6,7,8 తేదీల్లో ఫ్రెషర్స్ డే నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఈ వేడుకలు నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. అన్ని తరగతుల విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, విద్యా కమిటీల సభ్యులు, ప్రజాప్రతినిధులు ఈ ఫ్రెషర్స్ డే వేడుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారితో పాటు జిల్లాల కలెక్టర్లు, జేసీలు, సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎమ్డీవోలు...ఇలా అన్ని స్థాయి అధికారులు కూడా ఈ వేడుకల్లో పాల్గొనబోతున్నారన్నారు. కొత్త ప్రాంతం, కొత్త మనుషుల కావడం వల్ల సహజంగానే విద్యార్థులు బిడియం, భయానికి లోనవుతారన్నారు. ఫ్రెషర్స్ డే నిర్వహణ వల్ల విద్యార్థుల మధ్య సుహృద్భావ, స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. కొత్త స్నేహితులతో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని దూరం చేసి, నూతనోత్సాహం కలిగించడమే ఫ్రెషర్స్ డే లక్ష్యమని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

## దివ్య దేశ్‌ముఖ్‌కు శాప్ చైర్మన్ అభినందనలు



అమరావతి (చైతన్యరథం): ఫిడే మహిళల చెస్ ప్రపంచ కప్ విజేత దివ్య దేశ్‌ముఖ్, రన్నరప్ కోనేరు హంపికి శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు అభినందనలు తెలిపారు. మహిళల చెస్ వరల్డ్ కప్ ఫైనల్స్‌లో ఇద్దరు భారతీయ మహిళల మధ్య పోటీ జరగడం చారిత్రాత్మకం అన్నారు. ఫైనల్స్‌లో ఓటమి పాలయినప్పటికీ టోర్నమెంట్‌లో కోనేరు హంపి స్ఫూర్తిదాయక ప్రతిభ చూపించిందన్నారు.

## పారదర్శకంగానే ఈఏపీ సెట్ సీట్లు

**- నిబంధనలకు అనుగుణంగానే భర్తీ**

**- కన్వీనర్ గణేష్‌కుమార్ వివరణ**

అమరావతి(చైతన్యరథం): ఏపీ ఈఏపీ సెట్ సీట్లను పారదర్శ కంగానే కేటాయించినట్లు ఈఏపీ సెట్ కన్వీనర్ గణేష్‌కుమార్ ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. ఓ పత్రికలో రిజర్వేషన్ గల్లంతు అన్న శీర్షికతో వచ్చిన కథనానికి ఆయన వివరణ ఇచ్చారు. సీట్ల కేటాయింపులో బాలికలు అవకాశాలు కోల్పోతున్నారని ఆరోపించ బడిన ఆ కథనంపై వివరణ ఇచ్చారు. జీవో 74 ప్రకారం ప్రతి కోర్సు, ప్రతి కేటగిరిలో మహిళలకు(ఓసీ,ఎస్సీ,ఎస్టీ,బీసీ, పీహెచ్, సీఏపీ, ఎన్‌సీసీ, ఎస్‌పీ) 33 1/3 శాతం సీట్లు మహిళలకు రిజర్వు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఒకవేళ ఆ శాతం కన్నా ఎక్కువ గా ఎంపికైతే ఆ ఎక్కువ శాతం చెల్లదని చెప్పారు. ఆ కేటగిరీలలో తగినంత మంది మహిళా అభ్యర్థులు లేకపోతే అదే కేటగిరికి చెం దిన పురుష అభ్యర్థులకు మళ్లించాల్సి ఉంటుందని వివరించారు.

ఈఏపీ సెట్‌లో మొత్తం అభ్యర్థులకు కేటాయించిన సీట్లు 1,18, 525 కాగా అందులో మహిళా అభ్యర్థులకు 56,247 సీట్లు కేటా యించినట్లు చెప్పారు. అయితే మహిళా కోటాలో సీట్లు పొందిన వారు 41943 మంది కాగా..సాధారణ కోటాలో మహిళలకు మహిళలకు కేటాయించిన సీట్లు 14304 మంది అని తెలిపారు. మొత్తం సీట్లలో మహిళలకు కేటాయించిన శాతం 47.45 శాతం. ఇది రిజర్వేషన్ కన్నా ఎక్కువగా కేటాయించబడి నట్లు చూపుతుం దని తెలిపారు. ఇక వీవీఐటీయూలో ఒక అభ్యర్థిని ఓసీ కోటాలో కాకుండా రిజర్వేషన్ కోటాలో పంపించారని వచ్చిన ఆరోపణలపై వివరణ ఇచ్చారు.

కొందరు అభ్యర్థులు స్థానికేతరులు కావడం వల్ల ఓసీ యూఆర్‌లో ఖాళీ లేకపోవడంతో ఆయా కోటాల లోని యూ ఆర్ సీట్లకు కేటాయించబడ్డారు.

ఇది కౌన్సెలింగ్ విధానానికి అనుగుణంగానే జరిగింది. మొత్తం ఓసీ అభ్యర్థులకు కేటాయించిన సీట్లు 33,590 కాగా మొత్తం సీట్లలో ఇది 48.56 శాతం. ఇతర కేటగిరికి కేటాయించిన ఓసీ సీట్లు 51.44 శాతం. ఈ గణాంకా ల్లో ఓసీ సీట్లను రిజర్వేషన్ కేటగిరిలో మెరిట్ అభ్యర్థులకు కూడా కేటాయించడం జరిగిందని చెప్పారు. నిబంధనలకు అనుగుణం గానే సీట్ల కేటాయింపులు జరిగాయని వివరించారు.

## వక్ఫ్‌బోర్డులో పదవులు బాధ్యతగా తీసుకోవాలి

**- వచ్చే విద్యాసంవత్సరంలో 500 మందికి ఉచిత ఇంటర్ విద్య**

**- సివిల్స్ పరీక్షలకు ఉచితంగా కోచింగ్**

**- మహిళలకు శిక్షణ ఇప్పించి కుట్టుమిషన్లు పంపిణీ**

**- ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్**



విజయవాడ (చైతన్యరథం): పదవులను బాధ్యతగా తీసుకోవాలని ముతవల్లీలు, మేనేజ్‌మెంట్ కమిటీల ప్రతినిధులకు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సూచించారు. విజయవాడలోని కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ఇందాద్ ఘర్ కాంప్లెక్స్‌లోని వక్ఫ్ బోర్డు కార్యాలయంలో అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 5వ వక్ఫ్ బోర్డు సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో ప్రవేశపెట్టిన అజెండాలోని అంశాలపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. బోర్డు సమావేశం అనంతరం గత బోర్డు సమావేశంలో నియమించిన ముతవల్లీలు, మేనేజింగ్ కమిటీల ప్రతినిధులతో ఆయన సమావేశమై వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ మీకు ఇచ్చేది పదవులు కాదని బాధ్యతలు అప్పగిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో వక్ఫ్ బోర్డు ద్వారా ముస్లిం సమాజానికి ఎటువంటి సంక్షేమం జరగలేదన్నారు. గతంలో ఎంతో మంది దాతలు వేల ఎకరాలు దానం చేసి వెళ్లారు. దాదాపు 70 వేల ఎకరాల భూమిలో 30 వేల ఎకరాలు ఆక్రమణకు గురై మన చేతుల్లో లేకుండా పోయింది. మిగిలిన భూముల్లో దాదాపు 15 వేల ఎకరాలు ప్రభుత్వం అక్వైర్ చేసుకుందన్నారు. ముస్లిం విద్యార్థుల కోసం నూతన ఉచిత విద్యా పథకాన్ని ప్రారంభించబోతున్నామని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో 500 మంది ప్రతిభావంతమైన విద్యార్థులకు ఉచిత రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్యను అందించబోతున్నామని తెలిపారు. వక్ఫ్ బోర్డ్‌కు చెందిన ప్రతిసంస్థ ఆదాయానికి అనుగుణంగా విద్యార్థులను దత్తత తీసుకోవాలన్నారు. ఆయా సంస్థల ఆదాయాన్ని పెంచి విద్యార్థుల చదువుకు ఉపయోగపడాలన్నారు. ఒక విద్యార్థిని ఉన్నత చదువు చదివిస్తే సమాజానికి తిరిగి మేలు చేస్తాడన్నారు. ఇంటర్మీడియట్ విద్యతోపాటు ఉచితంగా సివిల్స్ పరీక్షలకు కోచింగ్‌ను కూడా అందిస్తామని తెలిపారు. త్వరలో రాష్ట్రంలోని పలుచోట్ల స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటుచేసి ముస్లిం మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించి ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తామని తెలిపారు. సమావేశంలో బోర్డ్ సభ్యులు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్, ఖాజా, అక్రమ్, ఇస్మాయిల్ బేగ్, ఆఫియా, ముక్రం హుస్సేన్, బేపారి జాకీర్ అహమద్ సీఈఓ మొహమ్మద్ అలీ, వక్ఫ్ అధికారులు పాల్గొన్నారు.

## సాక్షి పత్రికకు

# ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఘాటు కౌంటర్

**- ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలపై తప్పుడు వార్తలు**

ADMISSIONS IN GOVERNMENT JUNIOR COLLEGES

| YEAR | I YEAR | II YEAR | TOTAL |
|---|---|---|---|
| 2023-24 | 67148 | 57670 | 124818 |
| 2025-26 | 74838 | 71494 | 146332 |

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ జూనియర్ కాలేజీ (జీజేసీ)ల్లో ప్రవేశాలు తగ్గిపోయాయని సాక్షి పత్రికలో వచ్చిన "కాలేజీలు ఖాళీ" అనే వార్త పూర్తిగా అవాస్తవం అని ఇంటర్మీడియట్ విద్యాశాఖ స్పష్టం చేసింది. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరిగిందని తీవ్రంగా ఖండించింది.

ప్రవేశాలు పెరిగాయి: సాక్షి వార్తకు భిన్నంగా, అధికారిక యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) రికార్డుల ప్రకారం, 2025-26 విద్యా సంవత్సరంలో జీజేసీల్లో ప్రవేశాలు 21,514 పెరిగాయి. 2023-24లో మొత్తం 1,24,818 మంది విద్యార్థులు ఉండగా, 2025-26లో ఇది 1,46,332కి చేరింది.

ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోంది: జూలై 31, 2025 వరకు ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతుందని, ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని విద్యాశాఖ తెలిపింది.

తక్కువ విద్యార్థులున్న కాలేజీలు తక్కువే: 200కు పైగా జీజేసీల్లో విద్యార్థులు 100 కంటే తక్కువ ఉన్నారని సాక్షి పేర్కొనగా, యూడైస్ డేటా ప్రకారం 47 కంటే తక్కువ కాలేజీలు మాత్రమే ఈ కోవలోకి వస్తాయి.

సాక్షి తప్పుడు డేటా: సాక్షి పత్రిక కొన్ని కాలేజీల ప్రవేశాల సంఖ్యను తప్పుగా చూపింది. ఉదాహరణకు, కర్నూలు జిల్లా దేవరకొండ జీజేసీలో 82 మంది మాత్రమే చేరారని రాస్తే, వాస్తవానికి 155 మంది చేరారు. ఎమ్మిగనూరు జీజేసీలో 182 మంది అని రాస్తే, నిజానికి 450 మంది ప్రవేశాలు పొందారు. ఇది గత సంవత్సరం కంటే ఎక్కువ.

**ప్రభుత్వ సంకల్పం, సంస్కరణల ఫలితం**

జీజేసీల్లో గత పదేళ్లలో ఎన్నడూ లేనంతగా పాస్ పర్సంటేజ్ పెరిగింది. ఏపీ షైనింగ్ స్టార్ అవార్డులు, మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ వంటి అనేక విద్యా, పరిపాలనా సంస్కరణలు అమలు చేస్తున్నాం. ఈ చర్యలన్నీ ప్రభుత్వ జూనియర్ కాలేజీల ఆకర్షణను, విశ్వసనీయతను పెంచి, విద్యార్థుల ప్రవేశాలు పెరగడానికి దోహదపడ్డాయి. విద్యా సంస్కరణలు అన్ని వర్గాల వారితో చర్చించిన తర్వాతే అమలు చేశామని విద్యాశాఖ స్పష్టం చేసింది.

**పత్రికలకు విజ్ఞప్తి:**

నిజానిజాలు నిర్ధారించుకోకుండా, అధికారిక డేటాను పరిశీలించకుండా తప్పుడు వార్తలు ప్రచురించడం ప్రజల్లో అనవసర ఆందోళనను సృష్టిస్తుందని, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల విశ్వసనీయతను దెబ్బతీస్తుందని విద్యాశాఖ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ వివరణను సాక్షి పత్రిక మంగళవారం నాటి సంచికలో మొదటి పేజీలో, అసలు కథనం ప్రచురించిన విధంగానే ప్రముఖంగా ప్రచురించాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ కోరింది. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని సూచించింది.

# రాష్ట్రవ్యాప్తంగా తొలి అడుగు సందడి


కోడుమూరులో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న బొగ్గుల దస్తగిరి


కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తొలిఅడుగు


మడకశిరలో తొలి అడుగు కార్యక్రమం చేపడుతున్న ఎమ్మెల్యే ఎం.ఎస్‌రాజు


ధర్మవరంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న యువనేత పరిటా శ్రీరాం


పలాసలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష తదితరులు


నందిగామ తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పయ్యావుల


విజయవాడ పశ్చిమలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు


మైలవరం నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వసంత


కురుపాం నియోజకవర్గంలో పర్యటిస్తున్న టీడీపీ శ్రేణులు


చీరాలలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న పార్టీ శ్రేణులు


పొన్నూరులో స్థానిక గురుకుల విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి


జమ్మలమడుగులో టీడీపీ నేతల ఇంటింటి ప్రచారం


గుంటూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నసీర్


అనంతపురం సాయినగర్‌లో పర్యటిస్తున్న టీడీపీ కార్యకర్తలు, నాయకులు


రాప్తాడులో ఇంటింటి ప్రచారం చేపడుతున్న కార్యకర్తలు


పెదకూరపాడులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కుమార్


కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ కార్యకర్తలు, నాయకులు


కోసిగి తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

# వ్యవసాయానికి 'ప్రభుత్వ డ్రోన్' సాయం

- 80 శాతం సబ్సిడీతో రైతు బృందాలకు డ్రోన్స్‌ను అందిస్తున్న ప్రభుత్వం
- సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలని
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



నిమ్మాడ (చైతన్యరథం): ఆరుగాలం శ్రమించే రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేయాలని దేశంలోనే తొలిసారిగా కూటమి ప్రభుత్వం 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం వ్యవసాయానికి ఉపయోగించే డ్రోన్‌ను ప్రారంభించి, డ్రోన్ పనితీరును పరిశీలించి, నందిగాం మండలం నరేంద్రపురం రైతులకు డ్రోన్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సాగుకు సాంకేతికతను జోడిస్తే కూలీ ఖర్చులు, సమయం ఆదా అవుతుందన్నారు. ఒక ఎకరంలో పురుగుమందు పిచికారీ చేయడానికి డ్రోన్ కు ఏడు నిమిషాలు సమయం తీసుకుంటుందని చెప్పారు. అదే రైతు భుజాన వేసుకుని స్ప్రే చేయాలంటే రెండు గంటల సమయం తీసుకుంటుందని అన్నారు. ప్రతిఒక్క రైతు కాలానుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. డ్రోన్ వాడకంతో సాగు ఖర్చు తగ్గి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. పంటల పెరుగుదల, తెగుళ్ల నియంత్రణను పర్యవేక్షించడంతోపాటు దిగుబడి పెంచడానికి డ్రోన్‌లు సహాయపడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నమో డ్రోన్ దీదీ పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బ్రౌచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు త్రినాథ స్వామి, జగన్మోహనరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# మౌలిక సదుపాయాల కల్పన కోసం కట్టుదిట్టంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం

- సాలూరులో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పర్యటన



సాలూరు (చైతన్యరథం) : విద్య, వైద్యం, తాగునీరు, రవాణా, మౌలిక సదుపాయాల కల్పన కోసం కూటమి ప్రభుత్వం కట్టుదిట్టంగా పని చేస్తుందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. ప్రతి కుటుంబాన్ని సాధికారత వైపు నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గంలోని పాచిపెంట మండల కేంద్రంలో "ఇంటింటికి తెలుగుదేశం - సుపరిపాలనలో తొలిఅడుగు 4.1" కార్యక్రమాన్ని భారీ ప్రజాస్వామిక ఉత్సాహంతో నిర్వహించారు. ఈ సందర్భంగా పాచిపెంట మండలంలోని మోదుగ పంచాయతీ నుండి సుమారు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారికి తెలుగుదేశం కండువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు తమ విశ్వాసంతో చంద్రబాబునాయుడుపై ఉన్న నమ్మకంతోనే పార్టీలో చేరుతున్నారని అన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించిన ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సరాయివలస ఆశ్రమ పాఠశాలల అభివృద్ధికి రూ.4.76 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. అలాగే, ఇళ్ల స్థలాలను త్వరలో పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం : గౌతు శిరీష

పలాస (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఒక్కో రంగం అభివృద్ధి పథం వైపు వెళ్తున్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఇప్పటికే ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. అధే విధంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయనున్నారు. అయితే ఈ ఉచిత బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్లు నష్టపోనున్నారు. ఈ క్రమంలో వారి కోసం కూడా కూటమి ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. వారు నష్టపోకుండా రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్లు అందరికీ రూ.10,000 ఇచ్చి వారిని ఆదుకోనుంది. రాష్ట్రంలో ప్రతీ ఆటో డ్రైవర్‌కు త్వరలోనే 10,000 రూపాయలు ఇవ్వనున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 3 విడతల్లో రైతులకు డబ్బులు ఇస్తామని అన్నారు. తొలి విడత కింద త్వరలోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. అనంతరం శ్రీకాకుళం జిల్లాలోని పలాసలో టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి స్థానిక నేతలు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# రజక వృత్తి చేసుకునే ప్రతి ఒక్కరికి బ్యాంకు రుణాలిస్తాం

**●శిధిలావస్తలో ఉన్న ధోబికానాలన్నీ తక్షణమే శుభ్రం చేయిస్తాం : ఎమ్మెల్యే బొండా ఉమా**



విజయవాడ (చైతన్యరథం): రజక వృత్తి చేసుకునే ప్రతి ఒక్కరికి బ్యాంకు రుణాలిస్తామని, శిధిలావస్తులో ఉన్న ధోబికానాలన్నీ తక్షణమే శుభ్రం చేయిస్తామని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. సోమవారం స్థానిక 27వ డివిజన్ పరిధిలోని సాంబమూర్తి రోడ్డు దుర్గాపురంలోని రజక కళ్యాణ మండపంలో రజక చైతన్య సంస్థ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... రజకులు మొదటి నుండి తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఓటేసిన చైతన్యపూరితమైన కులస్తులు.. 2014లో తాను ఎమ్మెల్యేగా గెలుపొందడానికి నేడు మరోకమారు ఎమ్మెల్యేగా గెలుపొందడానికి రజకులు విశేషంగా కృషి చేశారని వారిని అభినందించారు. ఈ రజక చైతన్య సంస్థ నాకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజానీకానికి నేను ఎమ్మెల్యేగా చేస్తున్నటువంటి మంచి పనులు అన్ని ప్రజలకు చేరువ చేసే విధంగా పనిచేస్తున్నారని మా సెంట్రల్ నియోజకవర్గంలోని 21 డివిజన్లో పెద్ద ఎత్తున బీసీలు ఉంటే, బీసీలలో మొదటి స్థానం రజకులు ఉన్నటువంటి అంశాన్ని ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు 7% జనాభా కలిగిన రజకులు వారు అడిగే న్యాయమైన కోరికలను చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు, వారు అనేక ఏళ్ల నుండి రజకులు అందరినీ ఎస్సీలలో చేర్చాలి అని కోరిక సమ్మతమేనని, కొన్ని న్యాయపరమైనటువంటి చిక్కులు ఉన్నందున రేపు జరగబోయేటువంటి అసెంబ్లీ సమావేశాలలో దీనిపై మాట్లాడి సమస్యను అసెంబ్లీ దృష్టికి తీసుకొని వస్తానని తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని పాడైపోయిన ధోబి కానాలను తక్షణమే, మరమ్మత్తులు చేసి వృత్తిదారులు అందరిని ప్రోత్సహించడంతోపాటు వారికి అవసరమైన, ఇస్త్రీ బల్లను, ఇస్త్రీ పెట్టెలను ఏర్పాటు చేయిస్తామని వారికి ఆర్థికంగా చేయూతను ఇచ్చేందుకు ఆదరణ పథకం, బీసీ లోన్లు, రజకులకు వృత్తిపరమైనట్టు పరికరాలను అందిస్తామని తెలిపారు.

# రైతుసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమే : ఎమ్మెల్యే యార్లగడ్డ



హనుమాన్ జంక్షన్ (చైతన్యరథం): రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బాపులపాడు మండలం కోడూరుపాడు గ్రామంలో సోమవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుని వారి నుండి అర్జీలు స్వీకరించిన ఆయన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఇతోదికంగా నిధులు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటల్లో రైతులు ఖాతాలో డబ్బు జమ చేసిన సంగతి గుర్తు చేశారు. బుడమేరు వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారం విడుదల చేసి రైతులను ఆదుకున్నామన్నారు. ఏడాది ముందుగానే సాగునీటిని విడుదల చేసినట్లు చెప్పారు. రైతులకు ఇచ్చే వ్యవసాయ రుణాలను పెంచినట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో రసాయన ఎరువుల కొరత నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. రాబోయే రెండేళ్లలో గన్నవరం నియోజకవర్గ ముఖచిత్రం మారనుందని జోశ్యం చెప్పారు. గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలుపుతానని ప్రజలందరూ తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విజయవాడలో సమర్థవంతంగా తాగునీటి సరఫరా నిర్వహణ

**●ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించటమే అందుకు నిదర్శనం : ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ (చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో విజయవాడ నగరాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించడం, ముఖ్యంగా స్వచ్ఛ్ భారత్ మిషన్ ద్వారా విజయవాడలో తాగునీటి నీటి సరఫరా నిర్వహణలో తీసుకుంటున్న ప్రయోగాత్మక చర్యలను గుర్తించి ప్రశంసించటం మనందరికీ గర్వకారణం అని ఎంపీ కేశినేని శివనాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడకు చెందిన పౌరుడిగా, అలాగే విజయవాడ పార్లమెంట్ సభ్యుడిగా విజయవాడ నగరానికి ఇచ్చిన గుర్తింపునకు ప్రధాని నరేంద్ర మోదీకి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కృతజ్ఞతలు తెలిపారు. శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలే లక్ష్యంగా పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీఏ ప్రభుత్వాల నిబద్ధతకు ఇది అద్దం పడుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. విజయవాడ నగరంలో మంచినీటి సరఫరా నిర్వహణ సాక్షాత్తు దేశ ప్రధాని మోదీ మనస్సు గెలుచుకోవడం గర్వకరణంగా ఉందని, 16 లక్షల మంది జనాభా కలిగిన నగరానికి మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు సురక్షితమైన మంచినీటిని అందిస్తున్నారని, నీరు వృథా కాకుండా సమర్థవంతమైన 'స్కాడా' వంటి అత్యాధునిక సాంకేతిక విధానాన్ని కూడా కార్పొరేషన్ అనుసరిస్తుందని ఎంపీ స్పష్టం చేశారు. వాటర్ ఆడిటింగ్ జరపుతూ ముఖ్య నిర్ణయాలను తీసుకుంటున్నారని, నాణ్యమైన నీటి కోసం అధునాతన ల్యాబ్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తూ స్వచ్ఛమైన నీటిని నగరవాసులతో పాటు 30 శాతం నివాసం ఉంటున్న కొండ ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా అందిస్తున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. విజయవాడ నగరవాసుల అవసరాల మేరకు సమర్థవంతంగా తాగునీటి సరఫరా చేస్తున్న వి.ఎం.సి కమిషనర్ ధ్యానచంద్ర తోపాటు నీటి సరఫరా విభాగం అధికారులు సిబ్బందికి ఎంపీ కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు.

# దీర్ఘకాలిక ప్రయోజనాలతో అభివృద్ధి పనులు

**●50 ఏళ్ళ తర్వాత కూడా నిలిచేలా మా పనులు ఉంటాయి**
**: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రయోజనాలతో అభివృద్ధి పనులు చేపడుతోందని, గత వైసీపీ పాలనలో చేసినట్లుగా హడావిడిగా పనులు చేసి చేతులు దులుపు కోవడం తమ విధానం కాదని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) స్పష్టం చేశారు. సోమవారం టీడీపీ నాయకులతో కలిసి ఆయన రూ. 32 లక్షలతో శీలం నూకరాజు కల్యాణ మండపం వద్ద రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ... ముగ్గపేట నుంచి గోరక్షణపేట, గేదెల నూకరాజు లే అవుట్, షెల్టాన్ వరకు అభివృద్ధి పనులుచేపట్టారని, ఈ మార్గంలో నిత్యం భారీ వాహనాలు తిరగడం వల్ల ఎన్నిసార్లు వేసినా కల్వర్టు, రోడ్డు కుంగిపోతోందని సీనియర్ నాయకులు చెబుతున్నారని, దీనిని పక్కాగా నిర్మించేందుకు రూ. కోటి 50 లక్షలతో నిర్మాణం చేపట్టామని తెలిపారు. గోరక్షణపేట పైపులైన్ పనులు పక్కాగా చేపట్టామని, దురదృష్టవశాత్తు ఈ పనులు జరిగేచోట ప్రమాదంలో సోదర సమానుడైన ఒకరిని కోల్పోయామని, ఆ కుటుంబాన్ని ఆదుకున్నామని ఆయన చెప్పారు. ఐదు నెలలుగా ఈ పనులు జరుగుతున్నాయని ఎందుకింత జాప్యం అని అధికారులను అడిగితే పైపులైన్ పనులు పూర్తయినా లోపల సర్దుకుందా లేదా అనేది పరిశీలించడానికి కనీసం 45 రోజులు వేచి చూడాలని అందుకే పూడ్చి వేయకుండా ఆగామని అధికారులు చెప్పారని ఆయన వివరించారు. రోడ్లు కుంగిపోకుండా అన్ని పనులు పక్కాగా చేస్తున్నారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏపని చేసినా 50 ఏళ్ళు నిలిచేలా చేస్తుందని త్వరలో ఈ పైపులైన్ పనులు పూర్తి చేసి రోడ్డు కూడా వేస్తారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఈ రోడ్డులో హెవీ ట్రాఫిక్ ఉంటుందని, ఇప్పుడు ఇక్కడ మాట్లాడుతుండగానే మూడు ఆర్టీసీ బస్సులు వెళ్ళాయని ఇలాంటి రోడ్డులో కలకాలం నిలిచే విధంగా పనులు ఉండాలని ఆయన అన్నారు. ప్రజలు ఈ అసౌకర్యానికి సహకరించాలని ఆయన కోరారు. అలాగే రూ.32 లక్షలతో రోడ్డు నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాస్, మజ్జి రాంబాబు, కిలపర్తి శ్రీను, ఉప్పులూరి విశ్వనాధ్, కోకొనట్ వాసు, చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

# వేమూరులో తొలి అడుగు కార్యక్రమం

**● పాల్గొన్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**



వేమూరు (చైతన్యరథం): భట్టిప్రోలు మండలం సురేపల్లి (వేమవరం), కోనేటిపురం గ్రామాలలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. భట్టిప్రోలు మండలం సురేపల్లి (వేమవరం), కోనేటిపురం గ్రామాలలో ఇంటి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేసి అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకొని ఆ సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మై టీడీపీ యాప్ ద్వారా అప్డేట్ చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు నాయకులు మీద ఉందన్నారు. ప్రతిరోజు 25 నుంచి 30 గృహాలను సందర్శించి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను అలాగేమీ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వారికి తెలియజేసి, ఇంకా వారి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నోట్ చేసుకొని నా దృష్టికి తీసుకురావాలన్నారు. మీరు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసినప్పుడు వెంటనే అక్కడే మై టిడిపి యాప్‌లో ప్రోగ్రాంను అప్డేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీతోనే ఉత్తరాంధ్ర నేతలకు గౌరవం : ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



శ్రీకాకుళం (చైతన్యరథం): టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోనే ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం లభించిందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజుకు గోవా గవర్నర్‌గా పదవి వరించడం ఉత్తరాంధ్రకే గర్వకారణమన్నారు. అలాగే ఉత్తరాంధ్ర నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడికి కేంద్రమంత్రి పదవి దక్కడం, సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పలనాయుడును ఎంపీగా చేయడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమన్నారు. ఉత్తరాంధ్రలో విద్యా సంస్థల స్థాపనకు, ఆలయాలకు వేల ఎకరాల భూమిని ధారాదత్తం చేసిన అశోక్‌గజపతి రాజుకు గత వైసీపీ ప్రభుత్వం మానసిక క్షోభకు గురిచేసిందని ఆరోపించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పదేపదే తనపై చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే ఖండించారు. ఇది ఆమె దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు సైలాడ సతీష్, శివాల చిన్నయ్య, నందిగామ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి మేలు : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రముఖ పర్యాటక కేంద్రం కొండవీడుకు ఈ నాలుగేళ్లలో పూర్వవైభవం తీసుకురావాలన్న కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉందని, గత పాలకులు షో చేశారు తప్ప.. ప్రజలకు, రాష్ట్రానికి చేసిందేమీ లేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. ప్రజల గురించి పట్టించుకోని వారిని నమ్మి గతంలో ఎంత నష్టపోయారో, భూముల ధరలు ఎంత కోల్పోయారో ప్రజలు ఇప్పటికైనా తెలుసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా యడ్లపాడు మండలంలోని మైదవోలు, కొండవీడు, కొత్తపాలెం గ్రామాల్లో పర్యటించారు. కొండవీడు, మైదవోలులో రూ.24లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, డ్రైన్లు ప్రారంభించిన ప్రత్తిపాటి, కొత్తపాలెంలో మంచినీటి ప్లాంట్‌ను ప్రారంభించారు.

**చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే వైసీపీ వారికి మేలు జరుగుతుంది**

సుదీర్ఘకాలం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే టీడీపీవారితో పాటు వైసీపీ వారికి కూడా మేలు జరుగుతుందన్న ప్రత్తిపాటి, రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చి భూములధరలు పెరిగి అందరికీ మంచి ఆదాయం వస్తుందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దూరదృష్టితో ఆలోచించే చంద్రబాబు నాయకత్వాన్ని సమర్థిస్తున్నారన్నారు. కొండవీడు సహా మండలంలోని పంచాయతీలన్నీ టీడీపీ, మిత్రపక్షాలు గెలవాలంటే అందరూ ఐకమత్యంతో పనిచేయాలన్నారు.

**మారిన రాజకీయాలకు అనుగుణంగా అందరూ మారాలి**

15 ఏళ్లు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే, ప్రజ జీవితాలే మారిపోతాయని, మన బిడ్డల భవిష్యత్ బాగుపడుతుందని ప్రత్తిపాటి తెలిపారు. గతంలో టీడీపీ రాష్ట్రానికి, ప్రజలకు ఎంతో మేలుచేసిందని, చేసింది చెప్పుకోలేకనే ఓడిపోయామన్నారు. దుర్మార్గపు పార్టీ మరలా అధికారంలోకి రాకుండా ఉండాలంటే నాయకులు వ్యక్తిగత ప్రయోజనాలు పక్కనపెట్టి, రాష్ట్రభవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు.

# ఏపీ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి

- పెట్టుబడులు.. పరిశ్రమలు తెచ్చేందుకే సీఎం సింగపూర్ పర్యటన :వీరంకి



తోట్లవల్లూరు (చైతన్యరథం): పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు మంచి భవిష్యత్తు అందించేందుకే కంపెనీలకు భూకేటాయింపులు జరుపుతున్నామని, రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు, పెట్టుబడులు సాధించేందుకు, పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఏపీ సీఎం చంద్రబాబు సింగపూర్ లో పర్యటిస్తున్నారని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ... రోజుకి 20 గంటలు పని చేస్తూ చంద్రబాబు సింగపూర్లో పర్యటిస్తున్నారన్నారు. పరిశ్రమలకు భూముల ధారదత్తం చేస్తున్నామని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో గత ప్రభుత్వం ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేదని, కంపెనీల సమర్థత ఆధారంగా పరిశ్రమలకు భూ కేటాయింపులు చేస్తోందని, పరిశ్రమలకు భూ కేటాయింపులపై మంత్రి లోకేష్ చర్చకు సవాల్ చేస్తే.. వైసీపీ నేతలు పారిపోయారని, రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, యువత భవిష్యత్ కోసమే మేము భూ కేటాయింపులు చేస్తున్నామన్నారు. 2019 నుంచి 2024 రాష్ట్రంలోని అన్ని వనరులను దోచుకుని, దాచుకుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసిపిని ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా సిగ్గులేకుండా ప్రస్తుతం ప్రణాళికాబద్ధం చేస్తున్న రాష్ట్రాభివృద్ధిని కుట్రలు, కుతంత్రాలతో అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు.

# గుంటూరు పశ్చిమనియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు

**రూ.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం 23వ డివిజన్ మస్తాన్ బాబా దర్గా వెనుక క్రాస్ నుండి చక్కల బజార్ వరకు రూ.50 లక్షలతో 100 మీటర్ల సిసి రోడ్డుకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే కంకరగుంట బ్రిడ్జి నుండి 3 బొమ్మల సెంటర్ వరకు బీటీ రోడ్డును నిర్మించామని, అదే విధముగా గత వైసిపి నేతలు పోకడలతో చేతులెత్తేసిన కాంట్రాక్టర్లతో మాట్లాడి దర్గా వెనుక రోడ్డు కొంత మేర పూర్తి చేయించామని, మిగిలిన రోడ్డుకు ఈ రోజు శంకుస్థాపన చేసి, త్వరలోనే ప్రజలకు అందుబాటులో తీసుకోస్తామని, ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా కోట్లాది రూపాయలతో అభివృద్ధికి బాటలు వేస్తున్నామని, గుంటూరు పశ్చిమను అభివృద్ధి దిశగా నడిపించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,



ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరికి మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తామని గళ్ళా మాధవి తెలిపారు.

# కళ్ళుండి చూడలేని కబోది.. గుడివాడ అమర్నాథ్



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి చంద్రబాబు, లోకేష్ పలు విదేశీ కంపెనీలతో మాట్లాడి, రాష్ట్రానికి పెట్టుబడులు, కంపెనీలు తెచ్చే విధంగా కృషి చేస్తున్న సంగతి వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కి తెలియకపోవడం విచారకరమన్నారు. 2014 నుండి 2019 వరకు చంద్రబాబు తెచ్చిన కంపెనీలను, 2019లో జగన్‌రెడ్డి గద్దెనెక్కిన తర్వాత జగన్‌రెడ్డి, వైసీపీ నాయకుల కమిషన్ల కక్కుర్తికి కంపెనీలు రాష్ట్రం నుండి పారిపోయిన సంగతి మరిచిపోయావా అని ప్రశ్నించారు. పెట్టుబడిదారులకు కూడా జగన్‌రెడ్డి కులాన్ని ఆపాదించి, రాష్ట్రంలో కుల రాజకీయాలు చేసిన నీచ సంస్కృతి మీది కాదా అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి పుణ్యమా అంటూ గత ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో ఒక కంపెనీ కూడా లేకుండా పోయిందని, నిరుద్యోగ యువత పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోయారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు చేసుకున్న పుణ్యమంటూ, 2024లో కూటమి ప్రభుత్వం రావడం, చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం, తద్వారా పెట్టుబడులు, కంపెనీలు పెట్టేవారు ముందుకు రావడం చూసి ఓర్వలేక జగన్, పేటీఎం బ్యాచ్ రాష్ట్రంపై విషం చిమ్ముతున్నారని అన్నారు.

# కూటమి ప్రభుత్వంపై వైసీపీ గుడ్డు బ్యాచ్ విమర్శలు సిగ్గుచేటు

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మండిపాటు



వినుకొండ (చైతన్యరథం): ఐదేళ్లు పాలించి రాష్ట్రానికి ఒక్క కంపెనీ తేక పోగా ఉన్నవాటినీ వెళ్లగొట్టిన వైకాపా గుడ్డుబ్యాచ్ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రాష్ట్రంలో ఏడాదిలోనే 9.30 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరి 10లక్షల ఉద్యోగాలకు బాటలు పడుతుంటే అది గుర్తించకుండా అసత్య ఆరోపణలతో ప్రభుత్వంపై బురద జల్లాలని చూడడం దారుణమని మండిపడ్డారు. కోడిగుడ్డు మీద ఈకలు పీకే వారికి పారిశ్రామిక ప్రగతి గురించి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ ప్రతిష్ఠత పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సింగపూర్ వెళ్తే దానిపై వైసీపీ నేతలు విషం చిమ్ముతుండడం దుర్మార్గమన్నారు. వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం సహకార సంఘం అధ్యక్షుడిగా పోట్లూరుకు చెందిన గడిపూడి విశ్వనాథం సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ హాజరయ్యారు. సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనరిక్ మందుల దుకాణాన్ని ప్రారంభించారు. సొసైటీ కార్యాలయం వద్ద ఇంకుడు గుంత తవ్వకం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఇక్కడ పరిశ్రమలను వెళ్ల గొట్టడమే కాదు.. రాష్ట్రంలో దోచుకున్న సంపదతో ఆఫ్రికా, దుబాయ్‌లో పరిశ్రమలు పెట్టి అక్కడ ఉద్యోగాలు ఇచ్చిన ఘనులు వైకాపా పెద్దలని మండిపడ్డారు. అదే దిక్కుమాలిన బ్యాచ్ కూటమి ప్రభుత్వం నిబంధనల ప్రకారం పరిశ్రమలకు భూకేటాయింపులపైనా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఉర్సా డేటా సెంటర్‌కు ఎకరా రూ.50 లక్షల చొప్పున, ఐటీ కార్యాలయానికి ఎకరా రూ.1 లక్ష చొప్పున భూకేటాయింపులు జరిగాయన్న జీవీ ఆ విషయంలో ఎకరా రూ.99 పైసలకే కేటాయించినట్లు గుడివాడ అమర్నాథ్ నిరూపించాలని, దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. 5ఏళ్లలో 20లక్షలమందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పరిశ్రమలకు రాయితీలు ఇస్తోందన్నారు. అదే సంకల్పంతో 75 ఏళ్ల వయసులో సీఎం చంద్రబాబు సింగపూర్ వెళ్లి పెట్టుబడులు, కంపెనీలు తీసుకొస్తుంటే అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడం వైకాపా నేతలకే చెల్లిందని తూర్పార బట్టారు. కూటమి ప్రభుత్వం కృషి కారణంగానే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ 19వ స్థానం నుంచి 4వ స్థానానికి వచ్చిందని, అమర్నాథ్ లాంటి వైకాపా గుడ్డ గ్యాంగ్‌కు ఇదే సమాధానమని చురకలు వేశారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలందరూ క్షేమంగా ఉండాలన్నదే తమ ప్రాధాన్యమన్నారు. పార్టీ అధికారంలోకి ఉంటే ఆ గొడుగు కింద అంతా క్షేమంగా, ధైర్యంగా ఉండగలుగుతామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు ఎంతో మేలు చేయవచ్చో ఇక్కడే ప్రత్యక్షంగా తాను చూశానని, 43 రకాల సేవలు అందించవచ్చని గుర్తుంచుకోవాలన్నారు.

# కార్యకర్తలు, అభిమానులే టీడీపీ బలం

- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): కార్యకర్తలు, అభిమానులే తెలుగుదేశం పార్టీకి బలమని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త నా కుటుంబంతో సమానమన్నారు. రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించిన గుడివాడ 27వ వార్డు టిడిపి బూత్ ఏజెంట్ పామర్తి సత్తిబాబు కుటుంబ సభ్యులను.... పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము సోమవారం సాయంత్రం పరామర్శించారు. బేతవోలు కొత్త వంతెన సమీపంలో గల సత్తిబాబు ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే రాము... కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారికి మనోధైర్యం కలిపించారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందంటూ భరోసా ఇచ్చారు. నిబద్ధత గల కార్యకర్తగా వార్డులో మంచి గుర్తింపు తెచ్చుకున్న సత్తిబాబు మృతి బాధాకరమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యాలు, ప్రమాదాలు మరియు ఇతర కారణాలతో మరణించిన కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని, వారికి తాను వ్యక్తిగతంగా అన్ని విధాలుగా భరోసాగా ఉంటానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, సాంబయ్య, 27 వార్డ్ టిడిపి నాయకులు పులవర్తి దేవిడ్, రెడ్డి అప్పారావు, పరామర్శించిన వారిలో ఉన్నారు.

# పథకాల అమలుపై ప్రజల్లో సంతృప్తి

## ఇంటింటికీ టీడీపీలో ఎమ్మెల్యే కురుగొండ్ల

వెంకటగిరి, (చైతన్యరథం): తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా బాలాయపల్లి మండలంలోని కోటంబేడు పంచాయతీలో శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పర్యటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి



ప్రజలకు కురుగొండ్ల రామకృష్ణ వివరించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలను ఆరా తీశారు. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు సారథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, నియోజకవర్గం అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గం, మండల కమిటీ సభ్యులు, యువత, టీఎన్ఎస్ఎఫ్ కమిటీ సభ్యులు, ఐటీడీపి నాయకులు, స్థానిక గ్రామ నాయకులు, కార్యకర్తలు, బూత్, కుటుంబ సాధికార సారథి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



# బీదా రవిచంద్రకు టీడీపీ నేతల అభినందనలు

## మర్యాదపూర్వకంగా కలిసిన ధర్మవరం తదితరులు

నెల్లూరు, (చైతన్యరథం): వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ ఛైర్మన్ శాసనమండలి సభా నియమాల కమిటీ సభ్యుడిగా బీద రవిచంద్ర నియమితులైన నేపథ్యంలో ఆయన నివాసంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు 47 డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, పొలిటికల్ టీం మర్యాదపూర్వకంగా కలిశారు. బీద రవిచంద్రకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 47 డివిజన్ అధ్యక్షులు కలవకుంట భాస్కర్ , బూత్ ఇంచార్జ్ లు వీరమల్లు చంద్ర ,కలవకుంట సుధా, కంచి కృష్ణ, రంగన్న లోకేష్, సునీల్ సింగ్ గౌడ్, సాయి కృష్ణ, జమీర్, ఎస్.కె ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు సీఎం చంద్రబాబు

## టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

చిత్తూరు, (చైతన్యరథం): ఆపదలో, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునే తీరులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎవరూ సాటిరారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ పేర్కొన్నారు. జూన్ 11వ తేదీన చిత్తూరు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో, చిత్తూరు జిల్లా ఐరాల మండలం మామిడికుంటపల్లికి చెందినటువంటి రాజేష్ పూర్ణిమలు రోడ్డు ప్రమాదంలో మృతి





చెందారు. వీరికి 4, 2 సంవత్సరాల ఒక బాబు ఉన్నారు. తల్లిదండ్రులు చనిపోవడంతో పిల్లలు ఇద్దరు అనాథలయ్యారు. వీరి ఆలనా పాలనా బాధ్యత వారి పెదనాన్న, పెద్దమ్మ తీసుకున్నారు. వీరి పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ దృష్టికి తీసుకురావడంతో స్పందించి తక్షణ సాయం కింద, చిత్తూరు జిల్లా కలెక్టర్ ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయము, ఇద్దరు పిల్లలకు నెలకి 4000/- రూపాయలు పెన్షన్ ఇవ్వడానికి ఉత్తర్వులు జారీ చేశారు. ఒక లక్ష రూపాయలు చెక్కు కూడా మంజూరు చేశారు. అదేవిధంగా ఇద్దరు పిల్లల చదువు కోసం అమర్ రాజా స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి వాళ్లకి ఉచిత విద్యను కూడా అందించడానికి కలెక్టర్ చొరవ చూపారు. తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లల్ని ఆదుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, నారా చంద్రబాబునాయుడు, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్కుమార్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం

## కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి

## గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

గిద్దలూరు, (చైతన్యరథం): రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాల అమలుతో అన్నీ వర్గాల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం గిద్దలూరు మండలం, ముండ్లపాడు గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఏడాది పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని మహిళలకు, ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నవ రత్నాల పేరుతో ప్రజల నడ్డి విరిచాడని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తుంటే, కళ్ళు ఉండి చూడలేని వైసీపీ పాలకులు విమర్శించటం సిగ్గు చేటు అన్నారు. గత ఐదేళ్ళ పాలనా కాలమంతా బటన్ నొక్కటం తప్ప రాష్ట్రానికి చేసిందేమి లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, దీపం పథకాలను అమలు చేశామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడియం శేషగిరి గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, ఏఎంసీ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, డైరెక్టర్లు వినుకొండ చిన్న, బాదుల్ల, కో ఆప్షన్ మెంబర్ పఠాన్ సయ్యద్ ఖాన్, శీలం కృష్ణమూర్తి, సయ్యద్ బాషా, మండ్ల రంగనాయకులు, ఆరిగేల వీరనారాయణ, సూరె మహేష్, అశోక్ నాయక్, రెక్కల లక్ష్మి నారాయణ రెడ్డి, బత్తుల శ్రీను, కొమ్మునూరు సర్పంచ్ కర్ణాటి రామసుబ్బారెడ్డి, పసుపుల మల్లీశ్వరయ్య, మండల నాయకులు నంది శ్రీను, చెన్నబోయిన రామకృష్ణ, దప్పిలి శ్రీనివాసరెడ్డి, నారాయణ రెడ్డి, మంద రంగస్వామి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబు

## - అల్లూరు మండలం ఇందూపూరు, పురిణి లో ఇంటింటి ప్రచారం, హాజరైన ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన నేతలు



కావలి, (చైతన్యరథం): నిత్యం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం కావలి నియోజకవర్గంలోని అల్లూరు మండలం ఇందూపూరు, పురిణి గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తో కలిసి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఇందూపూరు గ్రామంలో రూ.25.90 లక్షల నిధులతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్లు, రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. పురిణి గ్రామంలో రూ.14.50 లక్షలతో నిర్మించినఅంతర్గత సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ తల్లికి వందనం, పింఛన్లు వంటి పథకాల అమలుపై ప్రజలను అడిగి వారి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కావలి నియోజకవర్గం నుండి ముఖ్యంగా అల్లూరు మండలంతో అనుబంధంగా లోక్ సభలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ లో బీద మస్తాన్ రావు, శాసనసభ లో ఎమ్మెల్యేగా తాను, శాసనమండలిలో బీద రవిచంద్ర ఉన్నారని, అందరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్య ఉన్నా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్సీ రవిచంద్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే తో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే తొలి అడుగు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వెంకట సుబ్బారెడ్డి, అల్లూరు మండల టీడీపీ అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంబటి రాజేంద్ర, నాయకులు రేబాల శంకర్ రెడ్డి, బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, దేవిరెడ్డి దశరథరామిరెడ్డి, హరికృష్ణ, సామంతుల కిరణ్ రెడ్డి, ఇందూపూరు గ్రామ సర్పంచ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# నెల్లూరు నగరంలో స్వచ్ఛంద పారిశుద్ధ్య సేవ

నెల్లూరు, (చైతన్యరథం): పారిశుధ్య కార్మికుల సమ్మె వల్ల ప్రజలు ఇబ్బంది పడ్తున్న దృష్ట్యా మంత్రి పొంగూరు నారాయణ సూచనలతో సోమవారం నెల్లూరు నగరంలోని 43వ డివిజన్లోని ఇండ్లు, వీధుల్లోని చెత్తను డివిజన్లోని తెలుగుదేశం పార్టీ కుటుంభ సభ్యులు మరియు పర్మనెంట్ పారిశుధ్య కార్మికుల ద్వారా సచివాలయ కార్యదర్శులతో కలిసి తొలగించారు. ఈ కార్యక్రమంలోసచివాలయ కార్యదర్శిలు రూబీనా, అక్మల్ డివిజన్ అధ్యక్షులు జమీర్, యూనిట్ ఇంచార్జి శ్రీదేవి, మహిళా క్లస్టర్ ఇంచార్జి గౌసునిసా, కన్వీనర్లు హాఫీజ్,జాఫర్ అమీన్, దస్తగిరి, ఖాజా రహ్మతుల్లా,రుక్సానా, అమినా మల్లికా, షబానా, అర్షియా సాబీరా, నూరునిసా, క్లస్టర్ ఇంచార్జి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై దృష్టి సారించండి

**సమీక్షా సమావేశంలో ప్రణాళికలు రూపొందిస్తే నిధులు సాధిస్తా, ఇరిగేషన్ అధికారులకు మంత్రి దిశానిర్దేశం**



పెనుకొండ, (చైతన్యరథం): ఇరిగేషన్ శాఖ నుండి రైతులకు, ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా చూసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు మంత్రి సవిత ఆదేశించారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులకు, సామాన్యులకు అవసరమైన నిత్యావసరాలకు నీరు, తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందించే పలు అంశాలపై పెనుకొండ నియోజకవర్గంలో అన్ని చెరువులకు నీరు అందించడానికి తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించారు. హంద్రీనీవా కెనాల్ నుంచి నిర్మించాల్సిన ఫీడర్ ఛానల్ గుర్తించి వాటికి అవసరమైన నిధులను ఏ విధంగా సమకూర్చాలి, వాటికీ ఎంత నిధులు అవసరమవుతాయి అన్ని వివరాలు అందించాలన్నారు. అతి త్వరలో వాటికి అవసరమైనటువంటి పక్కా ప్రణాళికను తయారు చేయవలసిందిగా హంద్రీనీవా అధికారులను, మైనర్ ఇరిగేషన్ అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈలు మురళి, గురుమూర్తి శ్రీనివాసులు, రామసుబ్బయ్య, రేణుకా, లక్ష్మీనారాయణ లక్ష్మీపతి భరత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిపై మంత్రి సవిత సమీక్ష

**పాల్గొన్న టీడీపీ ముఖ్య నాయకులు**

పరిగి, (చైతన్యరథం): పెనుకొండలోని క్యాంప్ కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం కు చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రి సవితసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. రోడ్లు, మంచినీటి వ్యవస్థ ,విద్యుత్ మొదలైన మౌలిక సదుపాయాల గురించి ప్రజలకు వివరించాలని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. స్థానికంగా సమస్యలు ఏవైనా ఉంటే అక్కడికక్కడే పరిష్కరించుకోవాలన్నారు. ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

# మీ సమస్యలు విన్నాం.. పరిష్కారం చూపిస్తాం

**మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్**

ధర్మవరం, (చైతన్యరథం): ప్రజలు తమ వద్దకు వచ్చి చెప్పిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలో మూడవ రోజు మీ సమస్య–మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. 37వ వార్డులోని మారుతీనగర్ పార్క్, 38వ వార్డు కొత్తపేట రైల్వే స్కూల్ వద్ద, 39వ వార్డు రాంనగర్ సచివాలయం వద్ద, 40వ వార్డు తారకరామాపురం డిగ్రీ కళాశాల వద్ద గ్రీవెన్స్ నిర్వహించారు. 39వ వార్డు మినహా మిగిలిన మూడు చోట్ల పరిటాల శ్రీరామ్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. రెవెన్యూ, మున్సిపల్, సచివాలయం సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు ఈ



కార్యక్రమంలో పాల్గొన్నారు. వికలాంగులు తమ సమస్య చెప్పుకునేందుకు రాగా.. శ్రీరామ్ స్వయంగా వారి వద్దకు వెళ్లి అర్జీలు తీసుకున్నారు. వారి సమస్య ఏంటన్నది తెలుసుకుని.. దీనిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఇళ్లు, ఇళ్ల పట్టాలు, హౌస్ మ్యాపింగ్, విద్యుత్ సమస్యలు, సంక్షేమ పథకాలు సాంకేతిక కారణాలతో అందని అర్జీలు ఎక్కువగా వచ్చాయి. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని.. అందులో సాధ్యమైనవి వీలైనంత త్వరగా పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ప్రతి సచివాలయం పరిధిలో అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని.. అయితే ఇందులో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలు కూడా ఉన్నాయమన్నారు. వీటిని సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, మంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సాంకేతిక కారణాలతో పథకాలు అందని వాటికి పరిష్కారం చూపుతున్నామన్నారు. కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు కావాలని చాలా మంది అడుగుతున్నారని.. ఇప్పటికే వీటికి సంబంధించిన కసరత్తు కూడా పూర్తైందన్నారు. త్వరలోనే వారికి పింఛన్లు, రేషన్ కార్డులు వస్తాయన్నారు. వీటికి అనుబంధంగా ఉన్న పథకాలు కూడా వస్తాయన్నారు. మరోవైపు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు ఇస్తాయని, ఇళ్ల నిర్మాణం కూడా జరుగుతుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యనాస్థలం పరిశీలన

**పాల్గొన్న ఎమ్మెల్యే, టీడీపీ నేతలు, అధికారులు**

జమ్మలమడుగు, (చైతన్యరథం): మండలం పాలిటెక్నికల్ కళాశాల దగ్గర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా హెలిపాడ్ స్థలాన్ని శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి పరిశీలించారు. సందర్భంగా అధికారులు చేపడుతున్న ఏర్పాట్ల గురించి వివరించారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భూపేష్ అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి సమస్యలు తలెత్తకూడదని సూచించారు. ముఖ్యంగా ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆర్డీవో, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కదిరిలో అభివృద్ధి పనులకు భూమిపూజ

**పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

కదిరి, (చైతన్యరథం): గత సం వినాయకచవితి పీస్ మీటింగ్ లో వచ్చే వినాయకచవితి పండుగ వరకు విద్యుత్ అంతరాయం కలగకుండా చేస్తామని ఇచ్చిన హామీ మేరకు 4కోట్ల రూపాయల వ్యయంతో కదిరి పట్టణ వ్యాప్తంగా విద్యుత్ టవర్స్, హైమాస్ విద్యుత్ దీపాలు ఏర్పాటుకు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ శ్రీకారం చుట్టారు. ఈ ఆర్డీవో వీవీఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, డిఎస్పీ శివనారాయణ స్వామి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, జనసేన ఇంచార్జీ భైరవ ప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వాణ కార్యదర్శి పీపీ వన్ కుమార్ రెడ్డి, విద్యుత్ శాఖ, అన్ని శాఖలకు సంధించిన అధికారులు, పట్టణ కౌన్సిలర్లు,వార్డు ఇంచార్జీలు, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# పండుగలా సింగిల్ విండో అధ్యక్షుల ప్రమాణ స్వీకారాలు

**పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి**

మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గంలో సింగిల్ విండో అధ్యక్షుల ప్రమాణ స్వీకారోత్సవాలు పండుగ వాతావరణంలో కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం గుడిబండ, అమరాపురం మండలాల్లో సింగిల్ విండో అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేసి పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు రెండు మండలాల నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారీ ర్యాలీగా ఎమ్మెల్యే, తిప్పేస్వామి, నూతన సింగిల్ విండో అధ్యక్షులు సభావేదిక వద్దకు చేరుకున్నారు. గుడిబండ మండల కేంద్రంలో సింగిల్ విండో అధ్యక్షులుగా మద్దనకుంటప్ప, అమరాపురం మండల కేంద్రంలో



సింగిల్ విండో అధ్యక్షులుగా గణేష్ ప్రమాణ స్వీకారం చేశారు.

వైసీపీ, సాక్షి చేసే తప్పుడు వార్తలు, తప్పుడు కథనాలను ప్రజలు ఎవరూ నమ్మవద్దు అని కోరారు. గత ఐదేళ్లలో వైసీపీ పాలనలో వసూళ్లు చేశారు తప్ప, ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రానున్న కాలంలో టీడీపీ కార్యకర్తలంతా మీసం తిప్పి, కాలర్ ఎగరేసి మా పాలనలో మేం ఇది చేశాం అని చెప్పేవిధంగా అభివృద్ధి చేస్తామన్నారు. మేం నిజాయితీగా అభివృద్ధి చేస్తాం. అవినీతికి, నిజాయితీకి మధ్య ఉన్న తేడాను ఈ ఐదేళ్లలో మేం చూపిస్తాం, నిరూపిస్తామన్నారు. మడకశిర నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయాలో అన్ని అంశాలను తిప్పేస్వామి సహకారంతో అభివృద్ధి చేస్తానన్నారు. సోలార్ ప్రాజెక్టు ద్వారా రైతులు, కూలీల కుటుంబాల్లో చదువుకున్న వారికి ఉద్యోగాలు వస్తాయి. లో ఓల్టేజీ సమస్యలు తొలగిపోతాయి. భవిష్యత్తులో సోలార్ మీదనే ప్రపంచం ఆధారపడే పరిస్థితి వస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకవైపు రాష్ట్రాభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో పాటు వ్యవసాయ రంగాన్ని, రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తున్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు రైతులకు మద్దతు ధర అందించేందుకు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి, రైతులను ఆదుకుంటామని చెప్పి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. చంద్రబాబు రైతులు, కౌలురైతులకు అండగా నిలబడుతున్నారు. రైతు సహకార సంఘం ద్వారా రైతులకు రుణాలిచ్చి, వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఈ వ్యవస్థను బలోపేతం చేయాలని చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు.

# ముష్కరులను మట్టుపెట్టిన మహాదేవ్

## జమ్మూకశ్మీర్ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు పహల్గాం తీవ్రవాదులు హతం

జమ్మూకశ్మీర్లో సోమవారం జరిగిన 'ఆపరేషన్ మహాదేవ్‌లో పహల్గాం దాడితో సంబంధం ఉన్న ముగ్గురు ఉగ్రవాదులను సైనిక దళాలు మట్టుబెట్టినట్లు సమాచారం. ఈ విషయాన్ని సైన్యం ధ్రువీకరించినట్లు ఆలిండియా రేడియో తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. అయితే, దీనిపై అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. మరోవైపు హతమైన ముగ్గురు ఉగ్రవాదుల్లో ఒకడు గతేడాది సోనామార్గ్ టన్నెల్లో జరిగిన ఉగ్రదాడికి కారకుడు కాగా, మరొకడు పహల్గాం ఉగ్రదాడిలో అనుమానితుడిగా పీటీఐ కథనంలో పేర్కొంది.

హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాల సమాచారంతో నెల రోజులుగా సైన్యం, పోలీసు బలగాలు గాలింపు కొనసాగించాయి. ఈ ఆపరేషన్ కోసం గత కొన్ని రోజులుగా దళాలు పకడ్బందీగా ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. దాచిగామ్ అడవుల్లో రెండ్రోజుల క్రితం అనుమానాస్పద కమ్యునికేషన్లను భద్రతా దళాలు పసిగట్టాయి. దీనికి తోడు స్థానిక సంచార జాతుల వారు కూడా ఉగ్రవాదుల కదలికలపై భద్రతా దళాలకు సమాచారం అందించారు. సోమవారం చాలా బృందాలను సైన్యం ఆ ప్రదేశాలకు తరలించింది. ఉదయం 11.30 గంటల సమయంలో 24 రాష్ట్రీయ రైఫిల్స్, నాలుగు పారా కమాండోల బృందాలు గాలించి ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించింది. ముష్కర మూక షాక్ నుంచి కోలుకొనేలోపే శరవేగంగా ఆపరేషన్ చేపట్టినట్లు తెలుస్తోంది.

ఈ స్థావరంలో మొత్తం ఐదు నుంచి ఏడుగురు ఉగ్రవాదులున్నట్లు



సమాచారం. చిక్కటి అరణ్యంలో ఓ గొయ్యి తవ్వి దానిపై టెంట్ వేసుకొని వీరు నక్కారు. ఈ క్రమంలో గాలింపు చేపట్టిన భద్రతా దళాలకు లిద్వాస్ ప్రాంతంలో తొలిసారి ఉగ్రవాదులు భద్రతా దళాలకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ విషయాన్ని చినార్ కోర్ కూడా 'ఎక్స్'లో ధ్రువీకరించింది. ఇప్పటికే పహల్గాం ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చిన పర్వీజ్ అహ్మద్ జోథార్, బషీర్ అహ్మద్‌ను గత నెల అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

**ఆపరేషన్‌కు అదే పేరెందుకు..?**

దాచిగామ్ సమీంలోని మహాదేవ్ పర్వతం ఆధారంగా ఈ ఆపరేషన్‌కు ఆ పేరు పెట్టారు. ఎన్కౌంటర్ జరుగుతున్న ప్రదేశం జబర్వన్ – మహదేవ్ పర్వతాల మధ్య జరుగుతోంది. అందుకే ఈ పేరు పెట్టారు. ఈ ఆపరేషన్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు, భారత సైన్యం, సీఆర్పీఎఫ్ సంయుక్తంగా చేపట్టాయి. ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతోంది. మృతిచెందిన ముగ్గురూ విదేశీ ఉగ్రవాదులే.. వీరు లష్కరే తాయిబాకు చెందినవారు. ప్రస్తుతం ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతంలో కార్డన్ సెర్చ్ చేపట్టారు. సంఘటనా స్థలంలో ఏకే–47 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎన్కౌంటర్లో పాల్గొన్న భద్రతా దళాలను నార్తర్న్ కమాండ్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ప్రతీక్ శర్మ అభినందించారు. దళాలు వేగంగా స్పందించి చర్యలు తీసుకొన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్లోని పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కాశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడినుంచి పరారయ్యారు. అప్పటినుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తాయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. వీరిలో ఒక్కొక్కరి తలపై రూ.20 లక్షల వరకు రివార్డును ఇప్పటికే ప్రకటించారు. ఇటు పార్లమెటులో ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరుగుతుండటం, అటు ఉగ్రవాదులను మట్టుబెట్టడంతో దీని గురించి గూగుల్లో వార్తలు ట్రెండ్ అవుతున్నాయి.

## పాక్ పన్నాగాలను తిప్పికొట్టాలి

**- ఆపరేషన్ సిందూర్‌పై అనేక అనుమానాలు**

**- లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్**



పాక్ కుట్రలను ఎంతమాత్రం సాగనివ్వకూడదని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై అనేక సందేహాలు ఉన్నాయని అయితే ప్రభుత్వం వీటికి సమాధానం చెప్పాలని కోరారు. ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్ అనేక విషయాలు చెప్పారని, కానీ పహల్గాంకు ఉగ్రవాదులు ఎలా రాగలిగారో చెప్పలేదని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై లోకసభలో చర్చ సందర్భంగా గౌరవ్ గొగోయ్ మాట్లాడారు.

పహల్గాంకు ఉగ్రవాదులు వచ్చి ఎలా దాడి చేయగలిగారో రాజ్‌నాథ్ చెప్పలేదు. దేశ ప్రయోజనాలు కాపాడేందుకు మేం తప్పకుండా కొన్ని ప్రశ్నలు అడుగుతాం. ప్రభుత్వం వాటికి కచ్చితంగా సమాధానం చెప్పాలి. భారతీయులు ఏకతాటిపై ఉండి పాకిస్థాన్ దురుద్దేశాలను సాగనివ్వకూడదు. ఉగ్రవాదులు పారిపోయేలా మనం చేశామా? లేదా? అన్నది చెప్పాలని డిమాండ్ చేశారు.

ఉగ్రదాడిలో చనిపోయిన వ్యక్తి భార్య తన ఆవేదన వెళ్లగక్కారని గుర్తు చేశారు. తన భర్త మృతదేహంపై రాజకీయాలు కోరుకోవట్లేదని ఆమె చెప్పారు. మన సమాజం విభేదాలతో విచ్చిన్నం కావాలని పాక్ కోరుకుంటోంది. ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తామని రాహుల్ గాంధీ కూడా చెప్పారు. పాకిస్థాన్‌కు మాత్రం భారత్ తరపున గట్టిగా బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.

పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది చనిపోయి 100 రోజులు గడిచింది. ఇప్పటివరకు దాడికి కారకులను ప్రభుత్వం పట్టుకోలేకపోయింది. మారణకాండకు పాల్పడిన తర్వాత ఉగ్రవాదులు కొందరి సహకారంతో పరారయ్యారు. ఉగ్రవాదులకు మద్దతిచ్చిన వారి గురించి సర్కారు వద్ద జవాబు లేదు. శాటిలైట్ వ్యవస్థ, పోలీసు వ్యవస్థ ఇంత ఉన్నా ఉగ్రవాదులను పట్టుకోలేకపోయారు. ఆర్టికల్ 370 ఎత్తివేసిన తర్వాత జమ్ముకశ్మీర్ సురక్షితంగా మారిందన్నారు. ప్రభుత్వ హామీతో జమ్ము కశ్మీర్‌కు పర్యాటకుల తాకిడి మొదలైంది. అంతలోగా ఈ దారుణం చోటు చేసుకోవడం దురదృష్టకరమని గొగోయ్ అన్నారు.

## మెరుపువేగమే అసలైన బలం

***భారత సైన్యంలో చేరిన రుద్ర, భైరవ్ - శత్రువుపై విరుచుకుపడేందుకు సిద్ధం***

రుద్ర ఆల్‌ఆర్మ్స్ బ్రిగేడ్, భైరవ లైట్ కమాండో బెటాలియన్లు భారత సైన్యంలో భారీ మార్పులకు బలమైన సంకేతాలుగా నిలుస్తాయి. ఒకే రకమైన ఆయుధాలతో వేల మంది యుద్ధం చేయడం కంటే తక్కువ మంది సైనికులు విభిన్న ఆయుధాలు, టెక్నాలజీలతో ఏకకాలంలో సమష్టిగా శత్రువుపై విరుచుకుపడేలా వీటిని రూపొందించారు. చైనా, పాక్‌తో ఘర్షణల అనంతరం భారత సైన్యంలో శరవేగంగా చోటు చేసుకొంటున్న మార్పులకు ఇవి చిహ్నం.

***బిపిన్ రావత్ హయాంలోనే నాంది..***

దివంగత సీడీఎస్ బిపిన్ రావత్ హయాంలోనే సైనిక సంస్కరణలు మొదలయ్యాయి. అప్పుడే ఇంటిగ్రేటెడ్ బ్యాటిల్ గ్రూప్ (ఐబీజీ)లను ఏర్పాటు చేయాలనే ఆలోచన రూపొందింది. దీనిలో ఇన్ఫాంట్రీతోపాటు.. శతఘ్ని, రాకెట్, సాయుధ కవచ, ఎయిర్ డిఫెన్స్, సిగ్నల్స్ తదితర బలగాలు మొత్తం ఉంటాయి. ఇది బ్రిగేడ్ సైజ్ (3,000) కంటే పెద్దదిగా డివిజన్ (10,000) సైజు కంటే చిన్నదిగా ఉంచాలని నిర్దేశించారు. మేజర్ జనరల్ స్థాయి అధికారి వీటికి నాయకత్వం వహిస్తారు. నిర్ణయాలు కూడా వేగంగా తీసుకొంటారు. కేవలం 12 నుంచి 48 గంటల్లో అవసరమైన ప్రాంతాల్లో మోహరించేలా ప్రణాళిక రూపొందించారు. సైనిక చర్యలు చేపట్టాలంటే పదాతి దళాలతోపాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లోని శతఘ్ని, సాయుధ వాహనాలు, సిగ్నల్స్, ఎయిర్ డిఫెన్స్ ఇలా పలు యూనిట్లను సిద్ధం చేసుకోవడానికి.. వాటిని సరిహద్దులకు చేర్చడానికి రెండు మూడు వారాల నుంచి నెలల సమయం పడుతోంది. ఆపరేషన్ పరాక్రమ్ సమయంలో చాలా జాప్యం జరిగింది. శత్రువు తాపీగా మన కదలికలను తెలుసుకొందనే విమర్శలూ ఉన్నాయి. ఈ క్రమంలో బ్రిగేడ్ స్థాయిలో అన్ని రకాల వనరులతో సైన్యం సిద్ధంగా ఉండేందుకు వీలుగా వీటిని ప్రతిపాదించారు. ప్రస్తుతం ఉన్న రెండు ఇన్ఫాంట్రీ (పదాతి దళ) బ్రిగేడ్లను 'రుద్ర'గా మార్చాలని నిర్ణయించారు. వీటిల్లో మెకనైజ్డ్ ఇన్ఫాంట్రీ, ట్యాంకులు, శతఘ్నులు, ప్రత్యేక దళాలు, మానవ రహిత విమానాలు, ప్రత్యేకమైన లాజిస్టిక్స్ వ్యవస్థలు, కాంబాట్ సపోర్ట్‌తో వీటిని సిద్ధం చేస్తున్నారు. రుద్ర బ్రిగేడ్లు మోహరించే ప్రదేశాల భౌగోళిక పరిస్థితులు, ఆపరేషన్ల ఆధారంగా వీటిల్లో వచ్చే బలగాల సమ్మేళనం మారుతుంటుంది. సాధారణంగా వీటిల్లో శతఘ్నులు, డ్రోన్ల నిఘా



ఉండటంతో... ఇవి మన సేనలకు ఆధిపత్యాన్ని ఇస్తాయి. తీవ్ర స్థాయిలో జరిగే స్వల్పకాలిక ఘర్షణలు ఎదుర్కోవడంలో ఇటువంటి బ్రిగేడ్లు ప్రభావవంతంగా ఉంటాయి. ముఖ్యంగా పాక్‌తో సరిహద్దు పంచుకొనే పంజాబ్ గుజరాత్, రాజస్థాన్ వంటి ప్రాంతాల్లో వీటిని మోహరించవచ్చు. పాక్ దుందుడుకు చర్యలకు వెంటనే సమాధానం చెప్పొచ్చు.

***భైరవ లైట్ కమాండో బెటాలియన్లు ఏమిటీ..?***

చురుగ్గా సరిహద్దుల్లో మోహరించడానికి.. మెరుపు వేగంతో దాడులు చేయడానికి వీలుగా భైరవ కమాండో బెటాలియన్లు ఏర్పాటు చేసింది. తక్షణమే చేపట్టే టాక్టికల్ ఆపరేషన్స్‌పై భైరవ బెటాలియన్స్ దృష్టి పెడతాయి. సైనిక చర్యకు సర్వసన్నద్ధంగా ఉంటాయి.

***ఇప్పుడే ఎందుకు..?***

ఆపరేషన్ పరాక్రమ్ 2001–02 తర్వాత భారత్ వేగంగా బలగాలను మోహరించడం పై దృష్టి పెట్టింది. అప్పుడే కోల్డ్ స్టార్ట్ డాక్టిన్‌పై దృష్టిపెట్టింది. దీని కోసమే బబీజ్ జబీజీ ప్రతిపాదన తెరపైకి తెచ్చింది.

***భవిష్యత్తు యుద్ధాల కోసం..***

భవిష్యత్తు యుద్ధాల కోసం భారత్ ఇప్పటికే డ్రోన్ ప్లాటూన్లను, లాయిటరింగ్ (గాల్లో తిరుగుతూ శత్రు లక్ష్యంపై దాడి చేసేవి) కమ్యూనిషన్లను, శతఘ్ని రెజిమెంట్లు ఏర్పాటు చేస్తోంది. దీనికి 'దివ్యాస్త్ర ప్రోగ్రామ్'గా పేరు పెట్టింది. ఇక ప్రతిపాదిత ఐబీజీలు, ప్రారంభించిన రుద్ర, భైరవ యూనిట్లను భవిష్యత్తులో మెరుపు వేగంతో శత్రువుపై విరుచుకుపడేలా రూపొందిస్తున్నారు.

## టీసీఎస్ ఉద్యోగాల కోతపై కేంద్రం కలవరం

**కారణాంతరాల అన్వేషణకు అధ్యయనం**

దేశంలో ప్రఖ్యాత ఐటీ సేవల సంస్థ టీసీఎస్ భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమవుతున్నట్లు ఆ సంస్థ సీఈవో కృతివాసన్ ప్రకటించిన విషయం తెలిసిందే. దాదాపు 12 వేలకు పైగా ఉద్యోగాల కోత నిర్ణయంపై కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. మొత్తం పరిస్థితిని కేంద్రం నిశితంగా గమనిస్తోందని, టెక్ కంపెనీతో టచ్‌లో ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఉపాధిలో వృద్ధి కేంద్ర ప్రభుత్వ కీలక ప్రాధాన్యంగా ఉందని, ఉపాధి ఆధారిత ప్రోత్సాహకం వంటి కార్యక్రమాలతో ఉద్యోగావకాశాలను ఎలా పెంచవచ్చనే అంశంపైనా దృష్టి సారించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అదే సమయంలో, నైపుణ్య శిక్షణ, పునఃనైపుణ్య శిక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితులను ఐటీ మంత్రిత్వశాఖ గమనిస్తోందని, టెక్ సంస్థ టీసీఎస్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలను గుర్తించేందుకు లోతుగా అధ్యయనం చేయనున్నట్లు సమాచారం..

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26)లో 12, 261 మంది ఉద్యోగులను అంతర్జాతీయంగా తొలగించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు టీసీఎస్ సీఈఓ కె కృతివాసన్ వెల్లడించారు. అంతర్జాతీయ అనిశ్చితులు, కృత్రిమ మేధ (ఏఐ) టెక్నాలజీ మార్పుల కారణంగానే ఈ తొలగింపులు చేయాల్సి




వస్తున్నట్లు తెలిపారు. 'భవిష్యత్తు కోసం సిద్ధమయ్యే ప్రయాణంలో సంస్థ ఉంది. ఇందుకోసం సిబ్బందికి నూతన సాంకేతికతల్లో శిక్షణ ఇస్తున్నాం. ప్రత్యామ్నాయం కల్పించలేని పరిస్థితుల్లోనే కొంత మందిని తొలగించాలని నిర్ణయించాం. 6,13,069 మంది ఉద్యోగుల్లో వీరు 2 శాతానికి సమానం. మధ్య, సీనియర్ స్థాయి మేనేజర్లపై ఈ ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని ఒక అధికార ప్రకటనలో టీసీఎస్ పేర్కొంది.

# కాల్పుల విరమణకు ఓకే

## థాయ్-కంబోడియా మధ్య ఒప్పందం - ఇదీ తన ఘనతేనంటున్న డొనాల్డ్ ట్రంప్




కొద్దిరోజులుగా ఘర్షణలతో రగిలిపోయిన థాయ్‌లాండ్ -కంబోడియాలు చల్లారాయి. దీంతో ఆగ్నేయాసియాలో యుద్ధమేఘాలు తొలగిపోయాయి. కొన్ని రోజులుగా సరిహద్దు ఘర్షణలో మునిగిన థాయ్‌లాండ్- కంబోడియా తక్షణమే షరతుల్లేని కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ విషయాన్ని సోమవారం మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ప్రకటించారు. కొన్నిరోజులుగా సరిహద్దులో కాల్పులతో చెలరేగిపోతున్న థాయ్‌లాండ్-కంబోడియాలు ఎట్టకేలకు కాల్పుల విరమణ చర్చలకు అంగీకరించినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం ప్రకటించిన సంగతి తెలిసిందే. చర్చల కోసం సోమవారం మలేసియాలో భేటీ కావాలని ఇరుదేశాలు నిర్ణయించుకున్నాయి. ఈ క్రమంలోనే సానుకూల ఫలితం వెలువడింది. సరిహద్దు వెంబడి మందుపాతర పేలిన కారణంగా ఐదుగురు థాయ్ సైనికులు గాయపడటంతో ఘర్షణ మొదలైంది. ఇరుదేశాల సైన్యాలు పరస్పరం తేలికపాటి ఆయుధాలు, శతఘ్నులు, రాకెట్లతో దాడులకు దిగాయి.

దీంతో కంబోడియాలోని తమ రాయబారిని ఉపసంహరించుకోవడంతోపాటు, ఆ దేశ రాయబారిని థాయ్‌లాండ్ బహిష్కరించిన సంగతి తెలిసిందే. తర్వాత అవి తీవ్రరూపం దాల్చాయి. ఈ ఘర్షణలో 30మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. సుమారు రెండులక్షలమంది నిర్వాసితులయ్యారు.

ఇక, నోబెల్‌శాంతి బహుమతి అందుకోవాలని ఆశపడుతోన్న ట్రంప్ ఈ రెండుదేశాల మధ్యలోకి వచ్చారు. ఇప్పటికే పలు యుద్ధాలను తాను ఆపినట్టు ప్రకటించుకొన్నారు. తాజాగా ఇప్పుడు ఆ జాబితాలోకి థాయ్‌లాండ్- కంబోడియా ఘర్షణ కూడా చేరింది.

# గాజాలో పాక్షిక కాల్పుల విరమణ

## - రోజుకు 10 గంటలపాటు అమలు చేస్తోన్న ఇజ్రాయెల్



గాజాలో ఆకలి మరణాలపై ప్రపంచ దేశాల నుంచి వస్తోన్న వత్తిడి నేపథ్యంలో ఇజ్రాయెల్ కొంత దిగివచ్చింది. జనాభా అధికంగావున్న 3 ప్రాంతాల్లో రోజుకు 10 గంటలపాటు కాల్పుల విరమణను అమలు చేయాలని నిర్ణయించింది. దీనిని ఆదివారం నుంచే అమల్లోకి తెచ్చింది. గాజా సిటీ, డెయిర్ అల్-బలా, మువాసీ ప్రాంతాల్లో కాల్పుల విరమణను స్థానిక కాలమానం ప్రకారం.. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ అమలు చేస్తున్నామని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. దీనివల్ల ఆహారం అందడానికి మార్గం సుగమం అవుతుందని పేర్కొంది. ఇజ్రాయెల్ పాక్షిక కాల్పుల విరమణను ఐక్యరాజ్య సమితి ఆహార సంస్థ స్వాగతించింది. కానీ అవసరమైన వారందరికీ ఆహారం అందాలంటే విస్తృత కాల్పుల విరమణ అవసరమని అభిప్రాయపడింది. హమాస్‌కు వ్యతిరేకంగా గాజాలోని మిగిలిన ప్రాంతాల్లో దాడులు కొనసాగుతున్నాయని ఇజ్రాయెల్ వెల్లడించింది.

# ట్రంప్.. మెలానియా.. మధ్యలో ఎప్‌స్టీన్?

## మైఖెల్ వోల్ఫ్ ప్రకటనతో మళ్లీ కొత్త విషయం



అమెరికాలో హైప్రొఫైల్ సెక్స్ కుంభకోణంలో రోజులు గడిచేకొద్దీ కొత్తకొత్త విషయాలు తెరపైకి వస్తున్నాయి. తాజాగా మరో షాకింగ్ విషయాన్ని ట్రంప్ జీవిత విశేషాలు రాస్తున్న మైఖెల్ వోల్ఫ్ ప్రకటించి సంచలనం రేపారు. మోడల్‌గావున్న మెలానియాను డొనాల్డ్ ట్రంప్‌నకు పరిచయం చేయడంలో జెఫ్రీ ఎప్‌స్టీన్ కీలక పాత్ర పోషించాడని పేర్కొన్నారు. డెయిలీ బెస్ట్ అనే పాడ్‌కాస్ట్‌లో వోల్ఫ్ మాట్లాడుతూ 1998లో ట్రంప్‌నకు పరిచయమయ్యే నాటికి మెలానియా ఎప్‌స్టీన్ సోషల్ సర్కిల్లో ఉందని వెల్లడించారు. ఐడీ మోడల్స్ వ్యవస్థాపకుడు పౌలో జాంపొల్లి ద్వారానే ట్రంప్‌తో ఆమెకు పరిచయం ఏర్పడిందన్నారు. ఆమె అమెరికా రావడానికి కూడా పౌలోనే సాయం చేసినట్టు చెప్పారు. ఈ కుంభకోణం సూత్రధారి ఎప్‌స్టీన్‌తో డొనాల్డ్ ట్రంప్ తిరిగిన వ్యవహారాలు మెల్లగా బయటకు వస్తున్న వేళ.. వోల్ఫ్ వ్యాఖ్యలు మరింత వేడి రాజేశాయి. మెలానియాను ట్రంప్‌నకు ఓ మోడల్ ఏజెంట్‌గా ఎప్‌స్టీన్ పరిచయం చేసినట్టు వెల్లడించారు. అప్పట్లో అస్థిరంగా ఉండే మోడల్స్ కల్చర్‌గా దానిని వోల్ఫ్ అభివర్ణించారు.

మరోవైపు మెలానియా మాత్రం తాను ఎప్‌స్టీన్‌ద్వారా ట్రంప్‌నకు పరిచయమైనట్టు వస్తోన్న ప్రచారాన్ని తిరస్కరించారు. తాము (ట్రంప్-మెలానియా) మొదట న్యూయార్క్‌లోని కిట్‌కాట్ క్లబ్‌లో కలుసుకొన్నట్లు పేర్కొన్నారు. అక్కడికి తాను ఓ ఫ్రెండ్‌తో వెళ్లినట్లు పేర్కొన్నారు. ఇక తాను రాసిన ఓ పుస్తకంలో ట్రంప్ తొలి డేట్ ఆహ్లాదకరంగా సాగినట్టు వెల్లడించారు. ట్రంప్, మెలానియాకు ఎప్‌స్టీన్‌తో సంబంధాలపై ఎంతగా తిరస్కరిస్తున్నా.. 2000లో మార్ ఎ లాగో ఎస్టేట్‌లో ట్రంప్, ఎప్‌స్టీన్-మ్యాకెవెల్‌తో కలిసివున్న ఫొటోకు ప్రచారం మాత్రం ఆగడం లేదు. ఎప్‌స్టీన్ ఓ దశలో తానే ట్రంప్- మెలానియాను కలిపినట్టు పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో వాల్ట్ పత్రిక ఓ కథనంలో ట్రంప్ పేరు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉందని పేర్కొంది. ఈ విషయాన్ని అటార్నీ జనరల్ పామ్‌బాండీ మే నెలలోనే అధ్యక్షుడికి వెల్లడించిందని అందుకే.. ఆయన ఈ ఫైల్స్ విడుదలను ఇష్టపడటం లేదని పేర్కొంది.

# బ్యాంకాంక్‌లో కాల్పుల కలకలం

## ఐదుగురి దుర్మరణం.. ఆత్మహత్యకు పాల్పడిన దుండగుడు




థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఆగంతకుడు కాల్పులకు తెగపడ్డాడు. ఐదుగురిని కాల్చి చంపి.. అనంతరం తనను తాను కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు. స్థానిక మీడియా సంస్థలు వెల్లడించిన వివరాల ప్రకారం.. బ్యాంకాక్‌లోని ఓర్ టు కో మార్కెట్లోకి చొరబడిన సాయుధుడు జరిపిన కాల్పుల్లో నలుగురు సెక్యూరిటీ గార్డులు, మహిళ మృతి చెందారు. ప్రసిద్ధ పర్యాటక ప్రదేశమైన చతుచక్ మార్కెట్ సమీపంలో ఘటన చోటుచేసుకోవడంతో.. స్థానిక ప్రజలు, పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాల్పులకు థాయ్‌లాండ్-కంబోడియా సరిహద్దుల వద్ద జరుగుతున్న ఘర్షణలతో ఏమైనా సంబంధం ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా బ్యాంకాక్‌లో దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని.. ఇటీవల మే నెలలో కూడా థాంగ్ జిల్లాలోని ఓ పాఠశాల సమీపంలో దుండగుడు జరిపిన కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్టు తెలిపారు.

# చర్చిలో కాల్పులు


## - కాంగోలో 34మంది దుర్మరణం



తూర్పు కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతున్న తిరుగుబాటుదారులు రెచ్చిపోయారు. ఓ క్యాథలిక్ చర్చిపై దాడి చేసి 34మందిని హతమార్చారు. ఈ సంఖ్య 40కు దాటొచ్చని స్థానిక మీడియా సంస్థలు పేర్కొంటున్నాయి. అలైడ్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఏడీఎఫ్)కు చెందిన సభ్యులు మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో చర్చి ప్రాంగణంలోకి ప్రవేశించి కాల్పులకు తెగబడ్డారు. అనేక గృహాలు, దుకాణాలకు కూడా నిప్పంటించారు. ఇస్లామిక్ స్టేట్‌తో ముడిపడివున్న ఏడీఎఫ్.. ఉగాండా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. పౌరులే లక్ష్యంగా అనేక సంవత్సరాలుగా దాడులకు పాల్పడుతోంది. 2013 నుంచి ఇప్పటివరకు దాదాపు 6,000 మందిని బలిగొన్నట్లు నివేదికలు ఉన్నాయి. ఏడీఎఫ్‌పై అమెరికా, ఐరాస భద్రతామండలి ఆంక్షలు విధించాయి.

# బౌద్ధసన్యాసి రాసలీలలు!

## - వెలుగులోకి వస్తోన్న పీఠాధిపతి అక్రమాలు
## - చైనాలో సంచలనం సృష్టిస్తోన్న కథనం



ప్రపంచ ప్రసిద్ధి గాంచిన చైనాలోని ఓ బౌద్ధారామం తాజాగా వార్తల్లో నిలిచింది. మార్షల్ ఆర్ట్సుకు ప్రసిద్ధి చెందిన ఈ ఆలయ అధిపతిపై నేరారోపణలు వచ్చాయి. నిధుల దుర్వినియోగానికి పాల్పడటంతోపాటు అనేకమంది మహిళలతో ఆయన అక్రమ సంబంధాలు పెట్టుకున్నట్టు తెలిసింది. ఆయన బౌద్ధ నియమాలను ఉల్లంఘించారని, ఈ వ్యవహారంపై దర్యాప్తు మొదలు పెట్టినట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. హెనాన్ ప్రావిన్సులో షావోలిన్ ఆలయం ఉంది. కుంగ్ ఫూ శిక్షణకు చాలా ప్రసిద్ధి. షి యోంగ్సిన్ అనే వ్యక్తి దీనికి అధిపతి. అయితే, ఆయనపై ఆలయ నిధుల దుర్వినియోగం, అనేకమంది మహిళలతో లైంగిక సంబంధాలు కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు చుట్టుముట్టాయి. అక్రమంగా ఓ చిన్నారికి తండ్రి అయినట్టు కూడా గుర్తించారు. ఇవి బౌద్ధ సూత్రాలను ఉల్లంఘించడమేనని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. పలు విభాగాల అధికారులు ఆయనను విచారిస్తున్నారని, సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు వెల్లడిస్తామని తెలిపాయి.

సాంగ్ పర్వతం దిగువున ఉన్న ఈ క్షేత్రాన్ని క్రీ.శ 495లో స్థాపించారు. 1500 ఏళ్లనాటి ఈ ఆలయానికి చారిత్రక, మతపరమైన ప్రాముఖ్యంతోపాటు మార్షల్ ఆర్ట్స్‌కూ ప్రసిద్ధిగాంచింది. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది విద్యార్థులు ఇక్కడకు వచ్చి శిక్షణ తీసుకుంటారు. పర్యాటకంగానూ ఎంతో ప్రాచుర్యం పొందింది.

చైనాలో ప్రసిద్ధ సన్యాసుల్లో ఒకరైన షి యోంగ్సిన్‌పై గతంలోనూ ఆరోపణలు వచ్చాయి. ఎంబీఏ చదివిన ఆయన 1999 షావోలిన్ ఆలయానికి అధిపతిగా నియమితులయ్యారు. వాణిజ్యపరంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో 'సీఈవో మాంక్'గాను ప్రసిద్ధి చెందారు. స్థానిక ప్రభుత్వం నుంచి ఓ లగ్జరీ కారును బహుమానంగా పొందారంటూ 2006లో విమర్శలు ఎదుర్కొన్నారు. ఆస్ట్రేలియాలో కోట్ల రూపాయలతో ఆలయం, ఓ హోటల్, కుంగ్ ఫూ అకాడమీతోపాటు గోల్ఫ్ కోర్స్ నిర్మించాలని 2015లో ఓ ప్రణాళిక రూపొందించడం వివాదాస్పదమైంది.

## ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌షిప్

# విజేత దివ్య దేశ్‌ముఖ్



**- కోనేరు హంపిపై 1.5-0.5 తేడాతో విజయం**

**- భారత 88వ గ్రాండ్ మాస్టర్‌గా అవతరణ**

ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా దివ్య దేశ్‌ముఖ్ (19) నిలిచింది. ఆమె తన ప్రత్యర్థి కోనేరు హంపిపై విజయం సాధించింది. ఫైనల్స్‌లో వీరిద్దరి మధ్య జరిగిన తొలి ర్యాపిడ్ టై బ్రేకర్ డ్రాగా ముగియగా.. రెండో గేమ్‌లో మొత్తం 75 ఎత్తుల్లో దివ్య విజయం సాధించారు.

చివరి టైబ్రేకర్‌లో దివ్య తెల్లపావులతో బరిలోకి దిగింది. 2025 ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్స్‌కు చేరిన తొలి క్రీడాకారిణిగా ఆమె నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే టోర్నీలో విజేతగా ఆవిర్భవించింది. ఫైనల్స్‌లో దివ్య 1.5 పాయింట్లు.. కోనేరు హంపి 0.5 సాధించారు. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో కోనేరు హంపి తీవ్రమైన పోటీ ఇచ్చారు. దీంతో ఫలితం టై బ్రేకర్‌కు చేరింది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో కూడా దివ్య దూకుడుగానే ఆడింది. ఓ దశలో హంపిని ఒత్తిడికి గురి చేసింది. తాజా విజయంతో 19 ఏళ్ల దివ్య భారతదేశానికి చెందిన ఎనభై ఎనిమిదో గ్రాండ్ మాస్టర్‌గా అవతరించింది.

**నవతరం మొదలు..**

దివ్య దేశముఖ్.. హంపీతో పోలిస్తే పెద్దగా అనుభవం లేని క్రీడాకారిణి. నాగపూర్‌కు చెందిన 19 ఏళ్ల దివ్య. సీనియర్ విభాగంలో ఆడిన టోర్నీలు కూడా తక్కువే ఈ టోర్నీ ఫైనల్స్ ముందు వరకు గ్రాండ్ మాస్టర్ హోదా కూడా అందుకోలేదు. 2021లో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను పొందిన ఆమె 2023 లో ఆసియా ఛాంపియన్ షిప్ విజేతగా నిలిచింది. ఒలింపియాడ్‌లో మూడు పసిడి పతకాలు కూడా ఆమె ఖాతాలో ఉన్నాయి. గతేడాది తొలిసారి 2500 ఎలో రేటింగ్‌ను అందుకుంది. దూకుడైన ఆటతో గ్రాండ్ మాస్టర్లను కంగుతినిపిస్తోంది. తాజాగా ప్రపంచకప్‌లో తనకన్నా మెరుగైన రేటింగ్ ఉన్న ద్రోణవల్లి హారిక (క్వార్టర్ ఫైనల్), జు జినర్ (ప్రిక్వార్టర్స్)పై నెగ్గడమే ఇందుకు ఉదాహరణ. సెమీస్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ జాగాపై గెలవడం ఆమెను మరో మెట్టు ఎక్కించింది.

**విశ్వనాథన్ ఆనంద్ అభినందనలు**

మహిళల ప్రపంచ చాంపియన్ గా నిలిచిన దివ్యను మాజీ ప్రపంచ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ అభినందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "ప్రపంచ ఛాంపియన్ గా నిలిచినందుకు అభినందనలు దివ్య. ఉత్కంఠ భరితమైన పోరు కోనేరు హంపీ కూడా మంచి ఆటతీరు.. పోరాటస్ఫూర్తిని కనబర్చారు. భారత చదరంగానికి సంబరాలను తెచ్చిన విజయం ఇది.

## దేశం కోసం ఐదో టెస్ట్ గెలవండి



ఇంగ్లాండ్‌తో జరిగే చివరి, ఐదో టెస్ట్‌లో విజయం సాధించి దేశానికి కానుకగా ఇద్దామని భారత జట్టుకు వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ పిలుపు ఇచ్చాడు. మాంచెస్టర్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టు మ్యాచ్‌ను భారత్ డ్రా చేసుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ గాయంతోనే క్రీజ్‌లోకి వచ్చి హాఫ్ సెంచరీ సాధించాడు. రెండో ఇన్నింగ్స్ లోనూ అవసరమైతే పంత్ బ్యాటింగ్ కు వస్తాడని బీసీసీఐ ముందే చెప్పింది. కానీ, ఆ అవసరం రాకుండానే భారత బ్యాటర్లు అద్భుతంగా పోరాడారు. గాయం కారణంగా రిషబ్ పంత్ ఐదో టెస్టుకు దూరమైన క్రమంలో భారతజట్టుకు తన సందేశం ఇచ్చాడు. చివరి టెస్టులో గెలిచి దేశం కోసం అందిద్దామని పిలుపునిచ్చాడు. నా జట్టుకు ఒకేఒక్క మెసేజ్ ఇస్తున్నా. మనం గెలుద్దాం. దేశం కోసం చేద్దాం. వ్యక్తిగత లక్ష్యం గురించి ఆలోచించకుండా జట్టును గెలిపించేందుకు లేదా ముందుకు తీసుకెళ్లేందుకు ఏం చేయాలనేది ఆలోచించండి. సహచరులంతా ఇలాంటి సమయంలో నాకు అండగా నిలవడం బాగుంది. దేశం కోసం ఆడేటప్పుడు జట్టు ఒత్తిడిలో ఉన్నా సరే ప్రతిఒక్కరూ మద్దతు ఇస్తారు. అలాంటి భావోద్వేగాలను వివరించడం చాలా కష్టం. నా దేశం తరపున ఆడడాన్ని ఎప్పుడూ గర్వంగానే భావిస్తుంటానని పంత్ వెల్లడించాడు.

## సూపర్ కమ్ బ్యాక్: సచిన్



నాలుగో టెస్టును భారత్ డ్రా చేసుకున్న తీరుపై క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ప్రశంసలు కురిపించాడు. ఓల్డ్ ట్రాఫోర్డ్ టెస్టు అత్యంత కీలకమని భారత్‌కు తెలుసు. ఒక దశలో వెనకబడినప్పటికీ పుంజుకున్న తీరు అద్భుతం. కంగ్రాట్స్ టీమ్ ఇండియా. కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఆడినవి సూపర్ ఇన్నింగ్సులు. పోరాడేతత్వం ప్రదర్శించిన జట్టుకు అభినందనలు. చివరి టెస్టులోనూ విజయం సాధించాలని కోరుకుంటూ ఆల్‌ది బెస్ట్ అని సచిన్ పోస్టు చేశాడు.

# ఐదో టెస్ట్‌కు పూర్తి ఫిట్‌గా బుమ్రా



ఇంగ్లాండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్ట్‌లో భారత ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఆడటం ఖాయంగానే కనిపిస్తోంది. ఇంగ్లాండ్‌లోని ఓవల్ మైదానంలో ఈ నెల 31 నుంచి జరగనున్న తుదిటెస్టుకు ప్రధాన పేస్ బౌలర్ బుమ్రా పూర్తి ఫిట్‌గా ఉన్నాడని జట్టు ప్రధాన కోచ్ గౌతం గంభీర్ ప్రకటించాడు. అంతేకాదు.. స్టార్ బౌలింగ్ దళం మొత్తం తుదిపోరుకు సిద్ధంగా ఉందని వెల్లడించాడు. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ తాజా సైకిల్‌లో తొలి సిరీసు డ్రా చేయాలంటే మాత్రం ఈ మ్యాచ్ చాలా కీలకం. ఓవల్ మ్యాచ్‌లో బుమ్రా పాత్ర కీలకమని భారత్ బలంగా విశ్వసిస్తోంది. ఇప్పటికే ఆడిన నాలుగు మ్యాచ్‌లో ఒక్క దానికి మాత్రమే అతడు విశ్రాంతి తీసుకొన్నాడు.

ఇక మూడో టెస్ట్ తర్వాత గాయపడిన ఆకాశ్ దీప్, అర్షదీప్ సింగ్ కూడా అందుబాటులో ఉంటారని గంభీర్ చెప్పాడు. సీమర్లలో అందరూ ఫిట్‌గా ఉన్నట్లు వెల్లడించాడు. గాయాలబాధ లేదన్నాడు. ఇక కాంబినేషన్లపై ఇప్పుడే ఎటువంటి చర్చలు జరపడం లేదని చెప్పారు. తుది జట్టులో ఎవరైతే ఉంటారో.. వారు దేశం కోసం తమ పూర్తి శక్తిసామర్థ్యాలతో ఆడాలన్నాడు.

**భారత్ నిర్ణయం సరైనదే**

నాలుగో టెస్ట్ ఐదో రోజు డ్రా కోసం ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ చేసిన ప్రతిపాదనను భారత ఆటగాళ్లు తిరస్కరించడంపై గంభీర్ స్పందించాడు. టీమ్ ఇండియా నిర్ణయాన్ని పూర్తిగా సమర్థించాడు. ఎవరైనా 90 లేదా 85 పరుగుల వద్ద ఆడుతుంటే.. వారు శతకాలకు పూర్తిగా అర్హులు. ఈ మైలు రాళ్ల వద్ద వాళ్ల ఆటగాళ్లు ఉంటే ఇంగ్లాండ్ ఆటను ఆపి.. డ్రా చేసుకొని మైదానాన్ని వీడేదా..లేదు. మా ఆటగాళ్లు అద్భుతంగా ఆడి ఆ మైలురాళ్లను సాధించారు. ఎవరి దయతోనూ కాదని స్పష్టం చేశాడు.


మ్యాచ్ మధ్యలో ఆటగాడు తీవ్రంగా గాయపడిన వేళ రీప్లేస్‌మెంట్లు ఉండకూడదు. అదో హాస్యాస్పద విషయం అంటూ మ్యాచ్ అనంతరం బెన్ స్టోక్స్ చేసిన వ్యాఖ్యలను గంభీర్ వ్యతిరేకించాడు. ఒకవేళ మ్యాచ్ అంపైర్లు, రెఫరీ పరిశీలించి పెద్ద గాయంగా భావిస్తే.. సబ్‌స్టిట్యూట్‌ను తీసుకోనేలా నిబంధన ఉండటం చాలా కీలకం. దీనిలో తప్పు ఏమీ లేదు. ముఖ్యంగా ఇలాంటి ఉత్కంఠ సిరీసుల్లో ఇది చాలా కీలకం అన్నాడు. నాలుగో టెస్ట్ మధ్యలో కీపర్ పంత్ తీవ్రంగా గాయపడి మైదానానికి దూరమైన విషయం తెలిసిందే.

ఇక మ్యాచ్ చివరిరోజు ఇంకా 15 ఓవర్లు ఉండగానే ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కరచాలనం ఇస్తూ.. మ్యాచ్‌ను డ్రాగా ముగించాలని ప్రతిపాదించాడు. అప్పటికి రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ క్రీజులో ఉన్నారు. వీరు శతకాలకు చాలా చేరువలో ఉన్నారు. దీంతో తిరస్కరించి.. మ్యాచ్ కొనసాగించి శతకాలు పూర్తి చేశారు. దీనిపై స్టోక్స్ అసంతృప్తి వ్యక్తంచేశాడు.

**పునాది పంత్‌దే: గంభీర్**

మాంచెస్టర్ టెస్టులో రిషబ్ పంత్ హాఫ్ సెంచరీతో వేసిన ఫౌండేషనే కీలకం అని భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు. నేనెప్పుడూ వ్యక్తిగత ప్రదర్శనల గురించి మాట్లాడను. నాకు అది ఇష్టం ఉండదు. కానీ, ఈ సందర్భంగా పంత్‌కు అభినందనలు. అతడు కేవలం డ్రెస్సింగ్ రూమ్‌లోనే స్ఫూర్తి నింపలేదు. భావితరాలకూ ఇన్సిపిరేషన్‌గా నిలిచాడు. దేశం నీపట్ల ఎప్పుడూ గర్వంగానే చెప్పుకుంటుందని గంభీర్ వ్యాఖ్యానించాడు.

# గిల్ కొంచెం కటువుగా ఉండాలి



భారత జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అవసరమైన సందర్భాల్లో కొంచెం కటువుగా ఉండాలని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ సూచించాడు. మాంచెస్టర్ టెస్టు చివరి రోజున ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ వ్యవహరించిన తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. టెస్టు క్రికెట్ చరిత్రలో ఈ మ్యాచ్ నిలిచిపోతుంది.. టీమ్ ఇండియా పోరాటం అద్భుతమని కొనియాడాడు. ముందస్తు 'డ్రా' ఎత్తులు వేసిన బెన్‌స్టోక్స్‌కు భారత కెప్టెన్ గిల్ కొన్ని ప్రశ్నలు సంధించి ఉంటే బాగుండేదన్నాడు. ఇది నాకు చాలా సంతృప్తి ఇచ్చిన మ్యాచ్. భారత జట్టు ఆడిన తీరుపై గర్వపడుతున్నా. కేవలం నాలుగు వికెట్లను మాత్రమే ప్రత్యర్థికి ఇచ్చారు. మంచి పిచ్, ఫ్లాట్ పిచ్ ఏదైనా సరే తీవ్ర ఒత్తిడిలో ప్లేయర్ల ఆట ఆకట్టుకుంది. ఇక్కడ నేను చాలా ప్రశ్నలు అడగాలని అనుకుంటున్నా. అదీ ఇంగ్లాండ్ జట్టును. బర్మింగ్ హామ్‌లో భారత జట్టు ఇంగ్లాండ్‌కు 600 పై చిలుకు టార్గెట్‌ను నిర్దేశించింది. అప్పుడు టీమ్ ఇండియా భయపడిందని ఇంగ్లాండ్ నుంచి వ్యాఖ్యలు వినిపించాయి. అంతకుముందు లీడ్స్‌లో 370 పైచిలుకు లక్ష్యాన్ని కొట్టిన ఊపులో ఎంతైనా కొడతామని ప్రగల్భాలు పలికిన ఇంగ్లాండ్.. రెండో టెస్టులో మాత్రం 336 పరుగుల తేడాతో ఓడింది. మరి ఆ ధైర్యం ఏమయిందని గవాస్కర్ ప్రశ్నించాడు.

**స్టోక్స్‌కు కొన్నిప్రశ్నలు**

శుభ్‌మన్ గిల్ ప్రత్యర్థికి గట్టిగా బదులు ఇవ్వాలి. ఈ విషయంలో కాస్త కఠినంగా వ్యవహరించాలి. మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రెస్ కాన్ఫరెన్స్‌కు వచ్చుంటే బాగుండేది. అప్పుడు స్టోక్స్‌ను కొన్ని ప్రశ్నలు అడగాలని గిల్‌కు చెప్పేవాడిని. నువ్వు ఎందుకు 311 పరుగుల వరకూ ఆధిక్యం తీసుకెళ్లావు? 240 పరుగుల లీడ్‌తో సరిపెట్టుకోవచ్చుగా? కనీసం నీ సెంచరీ (బెన్ స్టోక్స్) తర్వాతనైనా డిక్లేర్ చేయొచ్చుగా? అప్పుడు మీ బౌలర్లకు అదనంగా మరో గంట సమయం ఇవ్వొచ్చుగా అని అడిగించేవాడిని. అయితే, గిల్ అలా అడుగుతాడని అనుకోను. అతడు మరీ సున్నితంగా ఉండే వ్యక్తి. కానీ, నేను మాత్రం కచ్చితంగా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ప్రశ్నించేవాడినే. ఇప్పుడైనా ఇవే ప్రశ్నలు అడుగుతున్నా అని గవాస్కర్ వ్యాఖ్యానించాడు.


# టీజర్‌లో కాంత!

దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకుడు. దుల్కర్‌తో కలిసి హీరో రానా తదితరులు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా టీజర్‌ను సోమవారం విడుదల చేశారు. శాంత అనే సినిమా విషయంలో దర్శకుడు, హీరోకి మధ్య ఘర్షణ ఇతివృత్తంగా ఈ సినిమాని రూపొందిస్తున్నట్టు టీజర్ చూస్తే అర్థమవుతోంది. సెప్టెంబరు 12న సినిమా విడుదల కానుంది.



# ఇదిగో.. షోలే టికెట్






ముంబయిలోని తన నివాసం వెలుపల ప్రతి ఆదివారం అభిమానులను కలవడం అమితాబ్ బచ్చన్‌కు అలవాటు. జులై 27న కూడా ఆయన తన ఫ్యాన్సును పలకరించారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆయన తన బ్లాగ్‌లో పంచుకున్నారు. అలాగే 1975లో విడుదలైన క్లాసిక్ మూవీ 'షోలే' టికెట్‌నూ ఆయన షేర్ చేశారు. అమితాబ్ బచ్చన్ తన బ్లాగ్‌లో పంచుకున్న 'షోలే' సినిమా టికెట్ ధర రూ.20గా ఉంది. సినిమా విడుదలై దాదాపు అయిదు దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ బిగ్ బీ ఇప్పటికీ టికెట్టును దాచడం గొప్ప విషయమే. 'షోలే టికెట్‌ను జాగ్రత్తగా భద్రపరిచాను. దాని ధర అప్పట్లో రూ.20. నాకు తెలిసి ఇప్పుడు ఆ డబ్బుతో థియేటర్‌లో సాఫ్ట్ డ్రింక్ కూడా రాదేమో అంటూ అమితాబ్ చమత్కరించారు.

అమితాబ్ బచ్చన్.. ఇటీవల విడుదలైన 'కల్కి 2898 ఏడీ' అనే పాన్ ఇండియా చిత్రంలో అశ్వత్థామగా కనిపించారు. ఈ సినిమాలో ప్రభాస్, దీపికా పదుకొణె, కమల్ హాసన్ తదితరులు నటించారు. సినిమా సీక్వెల్లోనూ బిగ్ బీ నటించనున్నారు. అలాగే థ్రిల్లర్ 'సెక్షన్ 84'లోనూ అమితాబ్ కనిపించనున్నారు.

# రూ.72 కోట్లు.. వాళ్లకే ఇచ్చేసా!



తనకు గతంలో ఓ అభిమాని ఇచ్చిన రూ.72 కోట్ల ఆస్తిని తాను తిరిగి వారి కుటుంబానికే ఇచ్చేశానని బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. 2018లో వార్తల్లో నిలిచిన ఈ విషయం గురించి ఆయన గుర్తు చేసుకున్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోన్న నిషా పాటిల్ అనే అభిమాని అప్పట్లో తన ఎస్టేట్ మొత్తాన్ని సంజయ్ దత్ పేరిట రాశారు. ఆమె తన తదనంతరం సంపదనంతా సంజయ్‌కి బదిలీ చేయాలని బ్యాంకుకు కూడా సూచించినట్టు సమాచారం. అయితే సంజయ్‌దత్ ఈ విషయం మీద క్లారిటీ ఇచ్చారు. 'నేను ఆ ఆస్తిని ఆమె కుటుంబ సభ్యులకే ఇచ్చేశా' అని తేల్చి చెప్పారు. ఈ ఏడాది ప్రారంభంలో విడుదలైన 'భూత్నీ' , 'హౌస్ఫుల్ 5' బాలీవుడ్ చిత్రాల్లో సంజయ్‌దత్ నటించారు. బాలకృష్ణ హీరోగా నటిస్తున్న 'అఖండ 2'లోనూ ఆయన కనిపించనున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 25న విడుదల కానుంది.

# ఇండియన్-3.. అప్పుడొస్తుందట





యూనివర్సల్ హీరో కమల్‌హాసన్ హీరోగా చేసిన ఎన్నో ఎపిక్ చిత్రాల్లో మావెరిక్ డైరెక్టర్ శంకర్‌తో చేసిన భారీ చిత్రం ఇండియన్ ఒకటి. తెలుగులో 'భారతీయుడు'గా వచ్చి పెద్ద హిట్టయిన సినిమాకి మేకర్స్ సీక్వెల్‌ని గత ఏడాది తీసుకొచ్చారు. అయితే ఈ సినిమా అనుకున్న రేంజ్ సక్సెస్ అందుకోలేదు. పైగా గట్టి నెగిటివిటీ వచ్చింది. కానీ ఇప్పటికీ భారతీయుడు-3 కోసం ఎదురు చూస్తున్న వారు లేకపోలేదు. పార్ట్-2 వచ్చినప్పుడు కూడా చాలామంది చివరిలో పార్ట్-3 ట్రైలర్ చూసి చాలా ఎగ్జైట్ అయ్యారు. దీంతో నేరుగా ఈ సినిమానే తీసుకొస్తే బాగుణ్ణు అనుకున్నారు. అయితే మధ్యలో నడిచిన చాలాతతంగం తర్వాత శంకర్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లో థియేటర్స్ లోనే తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు. అయితే ఈ సినిమా రిలీజ్‌పై లేటెస్ట్ బజ్ వినిపిస్తుంది. దీని ప్రకారం భారతీయుడు-3 ఈ ఏడాది ఆఖరున వచ్చే ఛాన్స్ ఉందట. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉందనేది వేచి చూడాలి..

# ఓటీటీలోకి సత్య సిరీస్

సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సిరీస్ 'అరేబియా కడలి'. సూర్యకుమార్ దర్శకత్వంలో రూపొందింది. స్టార్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి రైటర్‌గా పని చేయడంతోపాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గానూ వ్యవహరించారు. దీంతో సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. తాజాగా దీని స్ట్రీమింగ్ వివరాలను అమెజాన్ పంచుకుంది. ఆగస్టు 8నుంచి అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది. తెలుగు,తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానున్నట్టు అమెజాన్ ప్రైమ్ తెలిపింది. 'కాలానికి అందరూ సమానమే. అందరూ ఒడుదొడుకులను ఎదుర్కోవాల్సిందే' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. రెండు గ్రామాలకు చెందిన కొందరు మత్స్యకారులు అనుకోకుండా బార్డర్ క్రాస్ చేస్తారు. దీంతో వాళ్లను విదేశీ జైల్లో బంధిస్తారు. అక్కడినుంచి వాళ్లు ఎలా బయటకు వచ్చారనే కథాంశంతో సిరీస్‌ను తెరకెక్కించారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. 2024లోనే దీని చిత్రీకరణ ప్రారంభిం చారు. అయితే ఇటీవల ఇదే కథాంశంతో కొన్ని చిత్రాలు రూపొందినప్పటికీ.. ఈ కథ ఒరిజినల్ అని సంస్థ పేర్కొంది. ఇందులో సత్యదేవ్ సరసన ఆనంది నటించారు.





# చిరు మదిలో బాబీనే..

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే సోషియో ఫాంటసీ చిత్రంగా రానున్న 'విశ్వంభర' షూటింగ్ చివరి షెడ్యూల్ జరుపుకుంటుంటే.. డైరెక్టర్ అనిల్ రావిపూడితో మెగా157లో చిరు బిజీగా ఉన్నారు. అయితే, ఈ సినిమాల తర్వాత కూడా తన స్ట్రాంగ్ లైనప్‌ను కంటిన్యూ చేయాలని చిరు ప్లాన్ చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆయనకు 'వాల్తేరు వీరయ్య'వంటి బ్లాక్‌బస్టర్ హిట్ అందించిన దర్శకుడు బాబీతో తరువాతి చిత్రాన్ని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నారట. ఈ కాంబో రిపీట్ కావడంపై అధికారికంగా ప్రకటన రాకపోయినా, సినీ సర్కిల్స్ టాక్ ప్రకారం చిరు నెక్స్ట్ చేయబోయే సినిమా బాబీతోనే అని తెలుస్తోంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్‌ను సెప్టెంబర్ 2025లో ప్రారంభించేందుకు బాబీ రెడీ అవుతున్నాడట. ఈ సినిమా కోసం కార్తిక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీ బాధ్యతలు తీసుకుంటున్నాడట. ఇక ఈసారి చిరు కోసం బాబీ ఎలాంటి కథను పట్టుకొస్తాడా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.

# తను చెప్పింది చచ్చినా జరగదు..

బాలీవుడ్‌లో చూడచక్కని జంట పరిణీతి చోప్రా -రాఘవ్ చద్దాలు తాజాగా కపిల్ శర్మ షోలో సందడి చేశారు. చెప్పులు లేకుండా షోలో పాల్గొన్న రాఘవ్.. తన చెప్పులు ఎవరో దొంగలించారని అందుకే ఇలా వచ్చానంటూ జోక్ పేల్చారు. ఇక రాఘవ్‌ను మొదటిసారి లండన్‌లో కలిసినట్టు పరిణీతి చెప్పారు. ఆ మీటింగ్ తర్వాత ఇంటికెళ్లి రాఘవ్ హైట్ ఎంత అని గూగుల్లో చూశానన్నారు. పరిణీతి ఏంచెబితే దానికి వ్యతిరేకంగా జరుగుతుందంటూ రాఘవ్ సరదాగా వ్యాఖ్యానించారు. 'ఆమె గతంలో ఎన్నో ఇంటర్వ్యూల్లో రాజకీయ నాయకుడిని పెళ్లి చేసుకోనని చెప్పింది. కానీ, ఎంపీనే పెళ్లి చేసుకుంది. అందుకే రోజూ ఆమెతో ఒక మాట అనిపించుకుంటాను. 'రాఘవ్ ఎప్పటికీ ప్రధాని కాలేరు' అని చెప్పమంటాను. దానికి రివర్స్‌లో జరగాలని అలా అనిపించుకుంటా' అని చెప్పడంతో స్టేజ్ అంతా నవ్వులు పూశాయి.

ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా -పరిణీతి 2023 సెప్టెంబర్‌లో వివాహంబంధంతో ఒక్కటయ్యారు. ప్రియాంక చోప్రా బంధువుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు నటి పరిణీతి చోప్రా. 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్ల్'లో కీలక పాత్ర పోషించారు. 'కిల్ దిల్, 'డిష్యూం', 'గోల్మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా ప్రేక్షకులను అలరించారు. చివరిగా 'అమర్ సింగ్ చంకీల'తో హిట్‌ను సొంతం చేసుకున్నారు.

